22-7Pg1exHMNWJQE.qxd:22-7Pg1exHMNWJQE.qxd 01/01/01 7:59 AM Page 1


ఆదివారం గత వారంలోజులపై విహంగవీక్షణం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 174 పేజీలు: 12 వెల: 6.50


**అమెరికా అధ్యక్ష ఎన్నిక బరిలో కమలా హ్యారిస్**

**బీహార్‌కు ప్రత్యేక హోదా లేదన్న కేంద్రం**

9లో

# సమ్మిళిత అభివృద్ధికి కృషి

## అసెంబ్లీ ఉభయసభల ప్రసంగంలో గవర్నర్ నజీర్

## రాష్ట్రానికి భారీ ఆర్థిక భారం మిగిల్చిన గత ప్రభుత్వం

## శ్వేతపత్రాల ద్వారా వాస్తవాలు వివరిస్తాం

## గవర్నర్ ప్రసంగిస్తుండగా వాకౌట్ చేసిన వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు



సోమవారం గవర్నర్ ప్రసంగాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఆశించిన మార్పుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను సమ్మిళితంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు. ఎపి అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం10గంటలకు ప్రారంభమయ్యాయి. నేటి నుంచి ఈ నెల 26 వరకు అయిదురోజుల పాటు జరిగే ఈ సమావేశాలు తొలిరోజున ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ విభజన వల్ల ఎపి అభి వృద్ధి, రాజధాని నిర్మాణానికి ఆయన తీవ్రంగా కృషి చేసారు. 2014-19 మధ్య రాష్ట్రంలో పెట్టుబడులవరద కొనసాగిందన్నారు.2019లో వైఎస్సార్సీ అధికారం లోకి వచ్చాక అన్ని రంగాలను నష్టాలను చవిచూసాయి. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు.దాదాపు రాష్ట్రంలో ప్రజలంతా మార్పు కావాలని ఆకాంక్షించారు.వారి నమ్మకాన్ని బలపరిచే రీతిలో తమ ప్రభుత్వ పాలన ఉంటుందని స్పష్టం చేసారన్నారు.

రాష్ట్రం అత్యున్నత అభివృద్ధి పథంలో పయనించడానికి సిద్ధమైన సమయంలో గత ప్రభుత్వ విధానాలు రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగించాయన్నారు. ప్రజలను బెదిరించి, అధికారులను నిరుత్సాహరచిన అసమర్ధపాలన రూపంలో రాష్ట్రం అభివృద్ధిపరంగా మరో పెద్ద పరాజయాన్ని చవిచూడటం దురదృష్టకరమన్నారు. వాస్తవానికి జూన్ 2014లో జరిగిన రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణతో పోలిస్తే 2019-24 కాలంలో జరిగినహాని, నష్టాలు చాలా తీవ్రంగా ఉన్నాయన్నారు. 2019 జూన్‌లో బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసకర విధానంతో



సోమవారం ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రారంభించిందన్నారు. 2014-19మధ్య భారీగా పెట్టుబడులను ఆకర్షించగలిగిందన్నారు. పోలవరాన్ని 75శాతానికిపైగా పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వ హయంలో పెట్టుబడులు ఆగిపోయాయి. సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోయాయన్నారు.అమరావతి కలను చెదరగొట్టడానికి డీసెంట్రలైజేషన్ పేరుతో మూడు రాజధానులన్నారు. గత అయిదేళ్ల ఎపిలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు.శ్వేత పత్రా లతో ఎపికి జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. 2018

>>2



# పార్లమెంటులో రాజకీయాలొద్దు

## బడ్జెట్ సమావేశాల ముందు విపక్షాలతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 22:** రాజకీయాలు చేసేందుకు పార్లమెంటు వేదిక కాదని దేశం కోసం ఉందని ప్రధానిమోడీ ప్రతిపక్షాలకు హితబోధచేసారు. పార్లమెంటు సమావేశాలకు ముందు ఆయన మాట్లాడుతూ మనం 2029 ఎన్నికల్లో మరోసారిపోటీపడదామని అప్పటివరకూ పార్లమెంటును మహిళలు, రైతులు,యువ జీవితాలను బాగుచేసేందుకు వినియోగించుకుందాం అని పేర్కొన్నారు. సభలో నిరంతరం గందరగోళం వల్లకొందరు సభ్యులు తమ పాయింట్లను చెప్పలేకపోతున్నారని అన్నారు. ప్రజలు తీర్పు ఇచ్చేసారి చెప్పినమోడీ ఇక ఆ రాజకీయాలనుంచి పార్టీలు బయటకు వచ్చి దేశం కోసం పనిచేయాలనిపిలుపునిచ్చారు. కొన్ని పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పార్లమెంటు సమ

>>2

**కేంద్ర బడ్జెట్ నేడే** 2లో

# మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో హఠాత్తుగా మంటలు

## కాలి బూడిదైన 25 రకాల కీలక ఫైళ్లు

## ఘటనపై ముఖ్యమంత్రి సీరియస్

## హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలానికి డిజిపి

## పది బృందాలతో ప్రమాదఘటనపై దర్యాప్తు



సోమవారం మదనపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న డిజిపి ద్వారకా తిరుమలరావు




అగ్నిప్రమాదంలో కాలి బూడిదైన ఫైల్స్

**మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకొంది. ఈ అగ్నిప్రమాదంలో 25రకాలకు సంబంధించి రెవెన్యూ రికార్డులు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాద ఘటనపై స్వయాన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పందించి రెవెన్యూశాఖపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రమాద ఘటనపై వివరాలు క్షున్నంగా పరిశీలించేందుకు రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు, సిఐడి ఛీఫ్ రవిశంకర్‌లు హ్యాలిక్యాప్టర్ ద్వారా సోమవారం మదనపల్లెకు చేరుకున్నారు. సబ్‌కలెక్టరేట్‌లో చోటు చేసుకొన్న అగ్నిప్రమాద సంఘటనకు సంబంధించి సుమారు 3గంటల సేపు క్షున్నంగా పరిశీలించారు. సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో చుక్కల భూములు, నిషేదిత భూములు రికార్డులు ఉండే 22-ఏ సెక్షన్ కార్యాలయంలో ప్రమాదం జరిగినట్లు పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు జరిగాయన్న ఆరోపణలు వచ్చాయి. ఈప్రమాదంలో కీలకమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్లు దగ్ధం కావడంపట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రమాద ఘటనను తెలుసుకొన్న వెంటనే జిల్లా కలెక్టర్ చామకూరి

>>2

# మదనపల్లె ఘటనపై సిఎం సీరియస్

**విజయవాడ, జులై22,ప్రభాతవవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సిఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై అత్యవసర విచారణకు ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి హెలికాప్టర్‌లో వెళ్లాలని డిజిపి ద్వారకా తిరుమలరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం అర్ధరాత్రి మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇందులో విలువైన రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్లు, సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. కార్యాలయం సిబ్బంది విషయం తెలుసుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక కేంద్రం పక్కనే ఉండటంతో హుటాహుటిన అక్కడకి చేరుకుని మంటలను అదుపుచేశారు. అయితే ఈ మంటల్లో విలువైన రెవెన్యూ రికార్డులు దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఇదే కార్యాలయంలో పనిచేసే గౌతమ్ అనే ఉద్యోగి కార్యాలయంలో రాత్రి 12 గంటల వరకు ఉన్నట్లు సమాచారం. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అన్నమయ్య జిల్లాకలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పీ రాజ్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో సమీక్ష నిర్వహించారు. తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. సమీక్షకు సీఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్హా, సీఎంవో అధికారులు హాజర

>>11



# 6.5-7% మధ్య భారత్ జిడిపి

## జిఎస్‌టి అమలు, ఐబిసి కోడ్‌తో అభివృద్ధికి బాటలు

## ఆర్థిక సర్వేలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 22:** భారత్ స్థూల దేశీయోత్పత్తి అంటే జిడిపి 2025 ఆర్థిక సంవత్సరంలో 6.5 నుంచి 7శాతానికి నమోదవుతుందని ఆర్థికసర్వే ప్రస్తావించింది. అంతేకాకుండా మార్కెట్‌నిపుణులు కూడా అంచనాలను మరింతగా ఎక్కువగా చూస్తున్నట్లు వెల్లడించింది. రిజర్వుబ్యాంకు 7.2శాతం ఆర్థికవృద్ధి నమోదవుతుందని అంచనా వేసింది. అందుకు అనుగుణంగానే ఏడుశాతం అంచనాలు ఉన్నాయని సర్వేలోప్రస్తా వించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ఆసపియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆర్థికవృద్ధి 7శాతంగా ఉంటుందని అంచనావేసాయని సర్వేలోప్రసా వించారు. జిఎస్టీ అమలు, ఐబిసి కోడ్ వంటివి నిర్మాణాత్మక సంస్కరణలతోనే ఆర్థికవృద్ధికి బాటలు వేసిందని సర్వేలో ప్రస్తావించారు. గడచిన మూడేళ్లలో ప్రైవేటు మూలధన రూపకల్పన మరింతగా పెరిగిందని, అయితే విదేశాలనుంచి అతిగా కారుచౌకగా వస్తున్న దిగుమతులు భవిష్యత్తులో కొంతప్రభావం చూపిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వాస్తవ జిడిపి వృద్ధి 6.5నుంచి ఏడుశాతంగా ఉంటుందని తేలింది. అయితే మార్కెట్‌నిపుణుల అంచనాలు మాత్రం మరింత ఎక్కువ ఉంటున్నాయని సర్వే ప్రస్తావించింది. ప్రస్తుత జిడిపి అంచనాలు గత కరోనాకు ముందున్న స్థాయిలో ఉన్నాయని, కరోనా తర్వాత రికవరీ స్థాయికి కూడా చేరినట్లు తేలిందన్నారు. అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లు గత ఏడాదిగా గరిష్టస్థాయిలకు వెళ్లాయని, ఇన్వెస్టర్లు కూడా ప్రపంచ ఆర్థిక విస్తరణపై బెట్టింగ్‌లతో ఉన్నట్లు సర్వేలో ఉటంకించారు. కుటుంబ ఆర్థిక స్థితులు, కార్పొరేట్ విలువలు వంటివి కొంతమేర వృద్ధికి ప్రతిబంధకాలు కావచ్చని చెపుతు న్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో నియా

>>11

# 'ఎటిఎల్‌వి' ప్రయోగం విజయవంతం



## అంతరిక్ష శోధనలో మరో ముందడుగు

## తక్కువ బరువుతో రాకెట్ల ప్రయోగానికి ఊతం

**శ్రీహరికోట (తడ), జులై 22 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో ముందడుగు వేశారు. తక్కువ బరువుతో ఖర్చు తక్కువగా రాకెట్లను ప్రయోగించడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజి లాంచ్ వెహికల్‌ను విజయవంతంగా ప్రయోగించారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి సోమవారం ఉదయం 7 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించారు. ఇందులో ఎటువంటి ఉపగ్రహాలు లేవు. కేవలం భవిష్యత్ ప్రయోగాలకు ఊతమిచ్చే ఒక పరిశోధన మాత్రమేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. సాధారణంగా రాకెట్లలో హైడ్రోజన్, ఆక్సిజన్‌ను ఇంధనంగా వినియోగించి ప్రయోగాలు చేపడతారు. అయితే ఈ ఎటివి తరహా రాకెట్‌లో ఆక్సిజన్ సిలిండర్‌ను ఉపయోగించలేదు. వాతావరణం నుంచే అది ఆక్సిజన్‌ను స్వీకరించేలా పరికరాలు అమర్చారు. ఇది విజయవంతంగా అమలు జరగ డంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షించిన ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, వివిఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తదితరులు ఒకరి నొకరు అభినందించుకున్నారు. షార్‌లోని సౌండింగ్ రాకెట్ ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ నింగికి ఎగిరింది. ఇటీవల భారీ రాకెట్ల ప్రయోగాలు మాత్రమే కాకుండా పరిశోధనల కోసం ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లు, హెలికాప్టర్ పుష్పక్ ప్రయోగాలు, రీయూజబుల్ రాకెట్లు వంటివి విజయవంతంగా జరిపిన శాస్త్రవేత్తలు ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజి ప్రయోగాన్ని కూడా అదే తరహాలో విజయవంతం చేశారు. రాకెట్ బరువు తక్కువగా ఉండటం కాకుండా ప్రయోగాల ఖర్చు మరింత తగ్గుతుండటంతో ఈ టెక్నాలజిని పెద్ద తరహా రాకెట్లలోనూ అమలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇస్రో ఎందుచేతనో గాని ఇటువంటి కీలక



ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

>>2

# మనకు ప్రజలున్నారు..

## కక్ష సాధింపులు ప్రజాస్వామ్యంలో మంచి సంప్రదాయం కాదు: ఎన్డీఎ శాసనసభాపక్ష సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ. జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రత్యర్దులపై కక్షసాధించాలంటే తాను ముందుండాలని,ప్రజాస్వామ్యంలో అదిమంచి సంప్రదాయం కాదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.మనకు తెలుసు రాష్ట్రంలో విపక్షనాయకులు ఎటువంటి సంప్రదాయాలను అనుసరించారో అనేది.మౌనంగా ఉన్నాం,మన తరఫున ప్రజలు నిలబడ్డారు,వాళ్ళను గద్దెదించారు.అక్రమకేసులు ఎదుర్కొని 53 రోజులు జైల్లో ఉన్నానని చంద్రబాబునాయుడు అన్నారు.అనారోగ్యంతో ఉన్నానని కుడా చూడకుండా తప్పుడు ఆరోపణలతో గత ప్రభుత్వం చర్యలు వలన జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉండాల్సివచ్చిందన్నారు.శాసనసభలో నా కుటుంబ సభ్యులను అవమాన పరిచారు.మానసికంగా తీరని క్షోభకు గురి చేసారు.వారిపై నేను ప్రతీకార చర్యలకు,కక్షసాధింపు పాల్పడవచ్చునన్నారు.అది ప్రజాస్వామ్యయుతమైన విధానం కాదన్నారు.

ప్రజలు మనల్ని అందుకోసం గెలిపించలేదన్నారు. శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదన్నారు.తప్పు చేసిన వారిని చట్టప్రకారమే కఠినంగా శిక్షిద్దామన్నారు.వివేకా హత్య కేసులో ఆడిన నాటకాన్నే జగన్ మళ్ళీ మొదలు పెట్టారు. వినుకొండ వ్యవహారంలో అదే కుట్ర చేస్తున్నారు.ప్రభుత్వం వచ్చి నెల రోజులు కాలేదు.అప్పుడే విమర్శలా? గవర్నర్ ప్రసంగాన్ని తొలిరోజే అడ్డుకోవడం సరైన పద్ధతేనా, తప్పులు చేయడం,పక్కవారిపై నెట్టేయడం జగన్‌కు మొదటి నుంచి అలవాటు అన్నారు.వివేకా హత్య విషయంలో ఇతరులపైకి నెపం నెట్టేసే ప్రయత్నం చేసారు.చివరికి నిజం తెలిసి జనం తగిన బుద్ధి చెప్పారన్నారు.ఇసుక జోలికి వెళ్లొద్దని ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తన మన అనే విషయాన్ని కూడా చూడను. మళ్లీమళ్లీ చెబుతున్నా,నన్నే జైలుకు పంపారు. కక్ష సాధింపు చేయాలనకుంటే నేనూ చేయగలను. కానీ కక్ష సాధింపు వ్యవహారాన్ని నేను పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యేలూ కక్ష పూరితంగా వ్యవహరించొద్దు. రాజకీయ ప్రతీకారాలకు పోవద్దు. శాంతి భద్రతల విషయంలో నిష్కర్షగా ఉంటా. గతంలో ప్రభుత్వ వ్యవస్థలు పని చేయడం మానేశాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనం. అర్థరాత్రి ప్రమాదం జరిగితే మర్నాడు వరకు జిల్లా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సరిగా స్పందించలేదు. డబ్బుల్లేవని

>>11

## కేంద్ర జలశక్తి మంత్రి విఆర్ పాటిల్‌తో కేంద్ర మంత్రి కింజరాపు భేటీ!

2లో



వైఎస్సార్సీ ఎంఎల్ఎలను అడ్డుకున్న పోలీసులతో మాజీ సిఎం జగన్ వాగ్వాదం

# నల్లకండువాలతో అసెంబ్లీకి జగన్, ఎమ్మెల్యేలు

## అడ్డుకున్న పోలీసులపై మండిపాటు

**విజయవాడ,జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ ఇవాళ ప్రారంభమైంది. తొలి రోజే అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత కొనసాగింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించడంపై అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలిపేందుకు నల్ల కండువాలు, బ్యాడ్జీలతో అసెంబ్లీకి "సేవ్ డెమోక్రసీ" నినాదాలు చేస్తూ ముందుకు కొనసాగారు. అయితే వైఎస్సార్సీ సభ్యుల్ని అసెంబ్లీ గేటుదగ్గరే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జగన్ పోలీసుల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం ముఖ్యం అని పేర్కొన్నారు. పోలీసులు వైఖరి అత్యంత దారుణంగా మారిపోయిందన్నారు. పోస్టర్లు గుంజుకుని చింపివేసే హక్కు ఎవరిచ్చారు? అని నిలదీశారు. ఈ క్రమంలో అసెంబ్లీ గేటు దగ్గర కాసేపు పోలీసులకు వైఎస్సార్సీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం జరిగింది. ఈలోపు అసెంబ్లీ ప్రారంభం అవుతుండడంతో నల్ల కండువాలతోనే వైఎస్సార్సీ ఎమ్మెల్యేలను పోలీసులు లోపలికి అనుమతిని ఇచ్చారు.అసెంబ్లీలోను జగన్‌తో సహా శాంతిభద్రలు కాపాడాలని, తమ కార్యకర్తలకు రక్షణ కల్పించాలని,రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కొద్ది సేపు నినాదాలో గవర్నర్ జస్టిస్అబ్దుల్ నజీర్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు.



సోమవారం పార్లమెంటుకు సైకిల్‌పై వస్తున్న టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

# నేడు పార్లమెంటుకు కేంద్ర బడ్జెట్

## లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ,జులై 22:** ఎన్డీయే ప్రభుత్వం మూడో సారి కొలువుదీరిన తర్వాత మొట్టమొదటిసారి 2024 ఆర్థికసంవత్సర కొత్తబడ్జెట్‌ను ప్రవేశ పెడుతోంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను మంగళవారం సభలోప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో కొత్త బడ్జెట్‌పై ఆశలు పెరిగిపోయాయి. అటు సామాన్య మధ్యతరగతితోపాటు, వేతన జీవులు, కార్పొరేట్ రంగం ఎన్నో ఆశలతో నిర్మలమ్మ పద్దుకోసం ఎదురుచూస్తోంది. ఈసారి బడ్జెట్‌లో ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తారని, ఎటూ రక్షణరంగానికి కేటాయింపులు ఎక్కువగానే ఉంటాయని తెలుస్తోంది. ఇంధనరంగానికిగాను పెట్టుబడులు 2030 వరకూ 35 బిలియన్ డాలర్లు వ్యయం చేసేందుకు కేటాయింపులుచేస్తారనిఅంచనా. బీమారంగం ప్రీమియంలపై జిఎస్టీని తగ్గించా లన్న ప్రతిపాదన కూడా ఉంది. 18శాతం ఉన్న ఈజీఎస్టీ మరింతగా తగ్గించాలని అంచనా. అలాగే భార్యా భర్తలు, పిల్లలు వంటి వారికి బీమా పై 50 వేలు, సీనియర్ సిటిజన్లకు లక్ష రూపాయలు పన్ను మినహాయింపు పరిమితిని నిర్ణయించాలనికోరుతున్నారు. ప్రస్తుతం ఐటి చట్టం 80సి కింద 1.5 లక్షలవరకూ పన్నుమినహాయింపు వస్తోంది. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్నుపరిమితిని వ్యక్తిగత పన్నులకు ఐదు లక్షలవరకూ పరిమితిని పెంచాలన్న డిమాండ్‌కూడా పెరుగుతోంది. కార్పొరేట్‌రంగం, ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహ కాలు సుంకాల మినహాయింపు వంటి వాటిపై ఈరంగం ఎక్కువ ఆశతో ఉంది. మంగళవారం ఉదయం పార్లమెంటు సమావేశాలు ప్రారంభం లోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌నుప్రవేశపెడతారు. ఈసారి బడ్జెట్‌లో రక్షణరంగంతోపాటు విద్యా రంగం, మౌలికవరుల రంగానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, పెట్టుబడులు ఆకర్షించేందుకు అనువైన ప్రోత్సాహకాలు కూడా పెంచుతారన్న ఆశలతో ఈ రంగాలున్నాయి.

# సమ్మిళిత అభివృద్ధికి కృషి

>> నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఎపి మారింది. 2019-24 మధ్య ఎపి ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది. ఇసుక,ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. నాణ్యతలేని మద్యం,గుర్తింపు లేని బ్రాండ్లు తీసుకొచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి భారీగా నష్టం తీసుకొచ్చారన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలును ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉన్నామ న్నారు. 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. ల్యాండ్‌టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసామన్నారు. సామాజిక భద్రత పెన్షన్లను రూ.4వేలు పెంచామన్నారు.రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న కారణంగా బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నందున, చాలా మంది విద్యార్థులు, కాంట్రాక్టర్లు ఉపశమనం కోసం హైకోర్టును ఆశ్రయించి, ప్రభుత్వంపై కేసులను దాఖలు చేసారన్నారు. మునుపెన్నడు జరగని విధంగా బిల్లు చెల్లింపుల కోసం దాదాపు 25000 కేసులు దాఖలయ్యాయన్నారు. మూలధన వ్యయాన్ని తగ్గించి గత ప్రభుత్వ హయాంలో జలవనరులు, రవాణా, రోడ్లు,భవనాలు వంటి శాఖల నిధుల కోత కారణంగా ఎంతో పనులు చేపట్టలేక పోయారన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మిళిత వృద్ధి రేటు 8.1శాతానికి పడిపోయిందన్నారు. రెవెన్యూ వ్యయం 7.8శాతం నుండి 10.5 శాతానికి పెరిగిందన్నారు.మూల ధనం వ్యయం వృద్ధి దారుణంగా 26.4శాతం నుండి 3.4శాతా నికి క్షీణించింది.ప్రజాస్వామ్యాన్ని పునః స్థాపించడానికి,అపూర్వమైన తీర్పుతో ప్రజాహిత ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి రాష్ట్రంలో 5 కోట్ల మంది ప్రజలు చూపిన సంకల్పానికి అభినందించాల్సి ఉందన్నారు.ఈ సంక్షోభసమయంలో రాష్ట్రం తన పూర్వవైభవాన్ని తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుందన్నారు. సిఎం చంద్రబాబు దార్శనికత కలిగిన నాయకుడన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమైన మాటలతో ఆయన ప్రసంగాన్ని ముగించారు. "మనమేమిటో,మనకు ఘనంగా ఎలా ఉండాలనుకుంటున్నామో,దానికి మనమే బాధ్యత వహిస్తామన్నారు.దానిని మనమే చేయగలశక్తి మనకు ఉందన్నారు. మనమెప్పుడు ఎలా ఉన్నామో, అది మన స్వీయగత చర్యల ఫలితమై ఉన్నట్లయితే,భవిష్యత్తులో మనం ఎలా ఉండాలనుకుంటున్నామో దానిని ప్రస్తుత చర్యల ద్వారా చేయవచ్చునని తప్పక చెబుతుందన్నారు. కాబట్టి మనం ఎలా వ్యవహరించాలో తెలుసుకో వాలనే ఈ స్వామి వివేకనంద మాటలు ప్రేరణగా తీసుకోవాలన్నారు. ఎపి అసెంబ్లీలో తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడానికి వచ్చిన గవర్నర్ సిఎం చంద్రబాబు సాదరంగా స్వాగతం పలికారు. శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు,శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజులు స్వాగతం పలికి,అసెంబ్లీకి తీసుకుని వెళ్లారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం ముగిసిన తరువాత ఆయనను వంపించేందుకు సీఎం చంద్రబాబు,శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి ఛైర్మన్ మోషేన్‌రాజులు వెంటవెళ్లారు. గవర్నర్ ప్రసంగం తరువాత అసెంబ్లీని రేపటికి వాయిదా వేసినట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. గవర్నర్ ప్రసంగం జరుగుతుండగా అప్పటికే సభలో నల్లకండువాలు ధరించి సభలోకి వచ్చిన వైకాంగ్రెస్ ఎంఎల్‌ఎలు,మాజీ ముఖ్య మంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరే కంగా నినాదాలు బిగ్గరగా చేసారు.స్పీకరు వారించినా వారు స్పందించలేదు.వారు కొద్దిసేపు నినాదాలు కొనసాగించి సభనుంచి వాకౌట్ చేసారు.



సోమవారం కేంద్ర జలశక్తి మంత్రి విఆర్ పాటిల్‌తో భేటీ అయిన కేంద్రమంత్రి కింజరాపు, ఎపి మంత్రి నిమ్మల

# కేంద్ర జలశక్తి మంత్రి విఆర్ పాటిల్‌తో కేంద్ర మంత్రి కింజరాపు భేటీ!

**శ్రీకాకుళం, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎపి నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడితో కలిసి కేంద్ర జలశక్తి మంత్రి వీఆర్ పాటిల్‌తో సోమవారం భేటీ అయ్యారు. ఇరువురు మంత్రులు పోలవరం ప్రాజెక్టు గురించి ఈ భేటీలో కేంద్ర మంత్రి విఆర్ పాటిల్‌తో చరి ్చంచారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు సహక రించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడి సంయుక్త నాయ కత్వంలోనే ప్రాజెక్టు విజయవంతంగా పూర్తవుతుందన్న విశ్వాసాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ సమావేశంలో విఆర్ పాటిల్ వద్ద వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్య తతో పాటు ఎపి అభివృద్ధి గురించి రామ్మోహన్ ఈ సందర్భంగా విఆర్ పాటిల్‌కు ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే కాకుండా పోలవరం ఎపికి గర్వకారణంగా నిలుస్తుందని విఆర్ పాటిల్‌తో చెప్పారు. ప్రాజె క్టుకు అవసరమైన ఆర్థికపరమైన సహాయమే కాకుండా సాంకేతికపరమైన సహకారం కూడా అందించాలని రామ్మోహన్ నాయుడు, నిమ్మల ఈ సందర్భంగా విఆర్ పాటిల్‌ను కోరారు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని వివరించడంతో పాటు 2019-24 మధ్య ప్రాజెక్టు ఏ విధమైన వివక్షకు, నిర్లక్ష్యానికీ గురైందో కూడా రామ్మోహన్ ఈ సమావేశంలో కేంద్ర మంత్రి వీఆర్ పాటిల్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో ఎపి సర్కార్ ఇప్పుడు పోలవరం ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తిస్తూ పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందని రామ్మోహన్ స్పష్టం చేశారు. ఈ భేటీ అనంతరం రామ్మోహన్, నిమ్మల పాత్రికేయులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రంతో ముందడుగు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# రాజకీయాలొద్దు

>> యాన్ని ఉపయోగించుకున్నాయని, ప్రతికూల రాజకీయాలు చేస్తున్నాయని ఆగ్రహంవ్యక్తంచేసారు. గతసెషన్‌లో తనను మాట్లాడనీయకుండాచేయాలని విపక్షాలు యత్నించాయని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఎత్తుగడకు తావులేదన్నారు. ఈ సారి ప్రవేశపెట్టబోయే బడ్జెట్ అత్యంత కీలకమైనదని ప్రధాని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లకు తమకు కార్యనిర్దేశంచేసేదిగా ఈ బడ్జెట్ ఉంటుందన్నారు. అంతేకాకుండా వికసిత్‌భారత్‌కు ఇది పునాదులు వేస్తుందన్నారు. దాదాపు 60 ఏళ్ల తర్వాతమూడో సారి ఒకే ప్రభుత్వం అదికారంలోకి వచ్చిందన్నారు. మూఇడోసారి ప్రభుత్వంఏర్పాటుచేయడం గర్వంగా ఉన్నదన్నమోడీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. 2047 నాటికి వికసిత్‌భారత్ లక్ష్యాన్ని పూర్తిచేస్తామన్నారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత తొలిసారి బడ్జెట్ సమర్పించేందుకు పార్లమెంటు సోమవారంనుంచి ప్రారంభం అయింది. ఈ సమా వేశాలు ఆగస్టు12వరకూ కొనసాగుతాయి. మంగళ వారం పూర్తిస్థాయి బడ్జెట్‌నుప్రవేశపెట్టను న్నారు. ప్రభుత్వం ఆరు బిల్లులను సభామోదం కోసం తీసుకురానుంది.

కాగా నీట్‌ప్రశ్నాపత్రం లీకేజి, రైల్వేల భద్రత, కావడియాత్రమార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలనేనిబంధన వంటి అంశాల్లో కేంద్రాన్ని సమిష్టిగా నిలిదీయాలని విపక్షం భావిస్తోంది. మరోవైపు బడ్జెట్ సమావేశాలు కార్యా చరణపై చర్చించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అద్యక్షతన ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 575607
2nd Prize Rs.7000/- 01735
3rd Prize Rs.3500/-
02121 04636 16552 22248 25742
30510 38371 74913 78171 91648
4th Prize Rs.200/-
0471 0498 1675 2198 3719
3915 5494 7325 7890 9004
5th Prize Rs.100/-
0543 1934 2865 3138 3912
5339 6387 6767 7508 8569
6th Prize Rs.50/-
0100 1840 3369 5144 7064 8731
0347 2017 3500 5261 7113 8797
0358 2217 3585 5274 7188 8929
0378 2245 3612 5455 7262 9033
0444 2262 3673 5519 7286 9064
0618 2274 3931 5714 7502 9459
0822 2440 3968 5729 7576 9494
0968 2475 4032 5803 7759 9561
0997 2812 4144 5840 7854 9567
1088 2824 4176 6182 7968 9568
1178 3008 4318 6288 8023 9654
1298 3066 4400 6351 8331 9716
1440 3078 4467 6418 8423 9762
1530 3086 4484 6719 8527 9881
1532 3095 4629 6773 8593 9903
1547 3096 4916 6872 8612
1791 3213 5130 6933 8620

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 062719
2nd Prize Rs.7000/- 62014
3rd Prize Rs.3500/-
16331 19069 31403 36423 47167
49676 49966 66049 79128 87927
4th Prize Rs.200/-
2614 2706 3306 4446 5607
7327 7521 9119 9425 9453
5th Prize Rs.100/-
0987 2763 5093 6412 6419
7602 7829 8595 9355 9715
6th Prize Rs.50/-
0064 1925 3009 4800 6993 8932
0373 1981 3226 4911 7042 8991
0493 1998 3260 5114 7160 9104
0995 2301 3408 5409 7220 9108
1019 2317 3527 5428 7453 9124
1053 2350 3582 5454 7547 9163
1189 2416 4031 5610 7748 9174
1340 2508 4048 5618 7932 9306
1550 2510 4068 5645 8138 9395
1581 2525 4174 5665 8145 9494
1634 2735 4188 5696 8315 9720
1676 2745 4200 6095 8336 9725
1761 2779 4216 6116 8383 9758
1786 2808 4218 6388 8436 9803
1880 2816 4300 6536 8727 9937
1894 2929 4520 6609 8782
1911 2952 4646 6916 8825

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 454391
2nd Prize Rs.7000/- 75482
3rd Prize Rs.3500/-
09323 13919 14733 26270 34757
36280 57281 58236 67739 97400
4th Prize Rs.200/-
0434 1069 1088 1476 2391
5091 6165 7724 7925 8676
5th Prize Rs.100/-
0387 1436 3055 4550 5510
5515 6987 7001 7772 8278
6th Prize Rs.50/-
0113 1428 3509 4717 6770 7797
0149 1432 3563 4750 6787 7964
0269 1930 3571 4784 6807 8348
0276 1944 3591 4798 6818 8444
0313 2050 3749 5278 6828 8504
0481 2125 3896 5324 7020 8580
0492 2373 3966 5430 7026 8589
0535 2388 4028 5554 7083 8679
0575 2554 4071 5577 7092 8769
0625 2606 4165 5698 7133 8846
0664 2612 4316 5746 7148 8872
0955 2680 4390 5863 7387 8976
1018 2688 4469 6163 7415 9340
1028 2861 4533 6218 7504 9501
1137 2907 4640 6364 7746 9733
1214 3045 4655 6694 7778
1356 3124 4667 6710 7779

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 763443
2nd Prize Rs.7000/- 15360
3rd Prize Rs.3500/-
07980 07989 21638 23479 35159
72216 75949 89687 93373 99216
4th Prize Rs.200/-
1093 2047 2179 2354 5641
6119 8097 9438 9443 9756
5th Prize Rs.100/-
0437 1787 3349 3996 4318
5435 5655 6787 7755 8205
6th Prize Rs.50/-
0192 1730 3121 5449 7537 9094
0337 1755 3215 5451 7550 9097
0585 1764 3290 5502 7590 9182
0632 2092 3394 5589 7794 9287
0646 2106 3396 5857 7893 9291
0762 2381 3655 5894 7912 9303
0852 2439 3777 6019 7991 9318
0870 2497 3847 6158 8007 9335
0909 2546 3865 6397 8034 9489
0926 2554 3872 6851 8042 9549
1107 2688 4226 6905 8158 9629
1137 2848 4441 6943 8193 9696
1252 2867 4739 6964 8323 9710
1254 2888 4873 7050 8553 9754
1295 2926 5053 7205 8636 9774
1393 3046 5102 7243 9053
1419 3089 5291 7268 9056

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 119316
2nd Prize Rs.7000/- 98536
3rd Prize Rs.3500/-
05925 13682 44669 52582 54878
57960 59465 65700 95057 99453
4th Prize Rs.200/-
1105 1901 2310 4380 5923
6513 7424 9141 9639 9644
5th Prize Rs.100/-
3632 3661 3688 5947 5980
7007 7210 8655 9470 9797
6th Prize Rs.50/-
0127 1836 2999 4560 7118 8571
0149 1898 3231 4618 7183 8606
0152 1917 3353 4902 7195 8618
0351 1960 3367 5024 7306 8828
0405 2002 3405 5203 7320 8967
0420 2055 3643 5327 7331 8969
0442 2077 3654 5396 7338 8971
0520 2160 3706 5400 7358 9222
0673 2182 3801 5419 7362 9238
0965 2189 3808 5649 7451 9527
1046 2212 4035 5813 7460 9543
1078 2222 4074 5865 7556 9552
1083 2226 4190 6055 7908 9715
1430 2359 4226 6190 8112 9811
1459 2371 4339 6241 8426 9888
1521 2588 4388 6755 8512
1809 2731 4548 7019 8537

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 452927
2nd Prize Rs.7000/- 38324
3rd Prize Rs.3500/-
14033 17761 18110 21826 31129
41344 59724 70513 85818 89234
4th Prize Rs.200/-
1688 2452 2805 4843 7004
7109 7602 8140 8257 9016
5th Prize Rs.100/-
0326 1279 2836 3669 5707
6044 6641 7003 8317 8429
6th Prize Rs.50/-
0207 1564 4232 5836 7395 8824
0310 1567 4268 5873 7507 9304
0447 1610 4329 5877 7649 9318
0716 1620 4478 5938 7679 9367
0744 1918 4511 6086 7970 9450
0801 2012 4548 6252 8008 9561
0836 2058 4698 6270 8026 9566
1178 2071 4805 6436 8036 9587
1206 2212 4837 6748 8160 9756
1259 2493 5061 6877 8256 9774
1283 2950 5322 6903 8274 9817
1313 2969 5420 7024 8340 9837
1361 3385 5459 7045 8368 9880
1428 3522 5644 7187 8391 9905
1442 3675 5693 7204 8597 9966
1501 4066 5696 7231 8664
1532 4167 5755 7265 8817

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 275828
2nd Prize Rs.7000/- 66261
3rd Prize Rs.3500/-
04437 19730 32615 55841 55861
64413 71686 72310 86393 91233
4th Prize Rs.200/-
0062 0397 1309 3454 3697
5473 5986 6783 8639 9515
5th Prize Rs.100/-
0836 1552 1836 2936 7432
7463 8025 8098 8208 9482
6th Prize Rs.50/-
0112 1449 2869 4482 6187 8456
0134 1509 2977 4663 6374 8653
0136 1532 3049 4698 6505 8684
0177 1567 3228 4751 7002 8857
0179 1586 3229 4861 7068 9004
0404 1682 3415 5016 7097 9014
0417 1707 3421 5060 7335 9020
0421 1708 3476 5062 7351 9241
0558 1861 3552 5137 7431 9288
0583 2024 3661 5193 7577 9365
0801 2087 3694 5353 7658 9420
0850 2105 3729 5713 7808 9443
0905 2106 3895 5779 7834 9703
1034 2209 4083 5859 8078 9801
1139 2405 4231 5862 8092 9871
1210 2706 4241 6065 8107
1304 2713 4443 6156 8232

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 882814
2nd Prize Rs.7000/- 72734
3rd Prize Rs.3500/-
14256 15119 16131 17515 26633
44439 48858 91742 93315 99590
4th Prize Rs.200/-
0750 2166 2721 4513 5141
6174 6776 7282 8755 9250
5th Prize Rs.100/-
1287 1464 3948 4457 4481
4612 5505 6692 6729 7850
6th Prize Rs.50/-
0136 1632 2718 4955 6481 8707
0416 1683 2757 5085 6522 8749
0571 1713 2849 5155 7000 8902
0783 1741 2974 5226 7081 8960
0786 1956 3072 5249 7413 9063
0839 2039 3142 5352 7497 9066
0869 2099 3517 5420 7628 9277
1048 2112 3550 5747 7644 9355
1066 2164 3911 5943 7730 9367
1117 2194 3913 5992 7973 9411
1195 2280 3915 6132 8058 9416
1262 2332 3924 6133 8060 9479
1313 2498 4271 6139 8178 9524
1353 2588 4509 6239 8349 9614
1503 2611 4576 6333 8464 9722
1528 2685 4778 6357 8687
1605 2692 4798 6475 8704

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 574591
2nd Prize Rs.7000/- 39896
3rd Prize Rs.3500/-
17923 28542 41582 52584 63131
63492 63942 85693 96301 96946
4th Prize Rs.200/-
0036 0044 0182 1367 2276
4219 5630 6682 8730 9198
5th Prize Rs.100/-
0519 0882 4050 6152 6622
7619 8228 8452 9182 9702
6th Prize Rs.50/-
0179 2235 3794 5113 6929 9070
0230 2318 3813 5150 7197 9112
0285 2321 3877 5152 7508 9148
0471 2365 3884 5661 7527 9150
0547 2458 3892 5721 7534 9304
0566 2649 3939 5828 7615 9332
0699 2676 3948 5925 7623 9448
0731 2747 4083 6017 7676 9482
0811 2830 4273 6252 7711 9523
0873 3371 4288 6340 7912 9550
1114 3385 4589 6361 8386 9555
1324 3419 4601 6404 8558 9637
1366 3424 4660 6494 8619 9653
1524 3655 4722 6519 8655 9838
1683 3686 4823 6673 8885 9942
1889 3732 5000 6695 8988
2138 3737 5089 6887 9048

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 527753
2nd Prize Rs.7000/- 84177
3rd Prize Rs.3500/-
16552 27483 38897 49700 51816
62742 73117 73432 84863 95284
4th Prize Rs.200/-
0323 2439 2612 3562 5784
6851 7154 8149 8213 8672
5th Prize Rs.100/-
0616 0757 0898 1061 1267
3948 4265 7286 7766 9696
6th Prize Rs.50/-
0086 1480 3046 4657 5971 7613
0089 1511 3155 4704 6071 7772
0305 1580 3231 4747 6132 8102
0307 1638 3322 4799 6388 8164
0478 1672 3342 4842 6534 8390
0520 1756 3367 4873 6763 8401
0707 1766 3559 4876 6774 8690
0709 1809 3652 5074 6807 8815
0713 2056 3951 5154 7000 9014
0725 2067 4058 5240 7003 9076
0847 2135 4183 5322 7032 9328
0873 2567 4237 5362 7110 9335
0900 2577 4303 5461 7288 9646
0917 2581 4373 5767 7348 9663
1140 2764 4435 5790 7372 9711
1265 2768 4551 5839 7426
1465 2865 4591 5892 7493

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:22/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 998560
2nd Prize Rs.1000000/- 324542
3rd Prize Rs.7000/- 96230
4th Prize Rs.3500/-
08835 18413 20189 33629 43297
46353 47368 59123 78998 81724
5th Prize Rs.200/-
0002 0320 0441 0718 2003
3761 3847 4123 7266 8479
6th Prize Rs.100/-
0134 2373 3340 4476 6238
7848 8030 9144 9167 9614
7th Prize Rs.50/-
017 153 246 367 481
583 624 708 854 967
8st Prize Rs.100000/- 998560
9st Prize Rs. 50000/- 98560
10st Prize Rs. 30000/- 8560
11st Prize Rs. 1000/- 560
12st Prize Rs. 100/- 60
13st Prize Rs. 10/- 0

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 668257
2nd Prize Rs.1000000/- 923745
3rd Prize Rs.7000/- 45520
4th Prize Rs.3500/-
16073 22338 24729 46635 58490
88126 88376 90703 92446 97981
5th Prize Rs.200/-
0181 2980 3570 7799 7987
8832 8873 9316 9431 9907
6th Prize Rs.100/-
3557 4196 4851 6577 7028
7773 7901 8395 9275 9416
7th Prize Rs.50/-
035 160 276 314 434
563 664 725 850 918
8st Prize Rs.100000/- 668257
9st Prize Rs. 50000/- 68257
10st Prize Rs. 30000/- 8257
11st Prize Rs. 1000/- 257
12st Prize Rs. 100/- 57
13st Prize Rs. 10/- 7


### అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం

# జగన్‌ను 'పలుకరించిన' రఘురామ కృష్ణరాజు



**విజయవాడ, జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమ య్యాయి. సమావేశాలు ప్రారంభమైన వెంటనే ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిం చారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ రేపటికి వాయిదా పడింది. ఇదిలా ఉంటే ఎపి అసెంబ్లీకి ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మాజీ సిఎం జగన్ వద్దకు వెళ్లి పలకరించారు. హాయ్ జగన్ అంటూ జగన్ కూర్చున్న సీటు వద్దకు వెళ్లి పలకరించారు. ఈ సమావేశాలు జరిగినన్ని రోజు అసెంబ్లీకి రావాలని జగన్‌ను కోరారు. ఈ క్రమంలోనే హాజరవుతానని జగన్ బదులిచ్చారు. కొన్ని నిమిషాల పాటు ఆసక్తికర చర్చ జరిగింది. అనంతరం జగన్‌తో జరిగిన సంభాషణ వివరాలను ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మీడియాతో పంచుకున్నారు.

అసెంబ్లీ హాల్‌లో జగన్ తన భుజంపై 2 సార్లు చేయి వేసి మాట్లాడారని చెప్పారు. కనిపించిన వెంటనే హాయ్ అని జగన్ పలకరించారని పేర్కొన్నారు. రోజూ అసెంబ్లీకి రావాలని తాను జగన్‌ను కోరానని రెగ్యులర్‌గా వస్తాను మీరే చూస్తారుగా అని జగన్ చెప్పారని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. తనకు జగన్ ప్రక్కనే సీట్ వేయించాలని పయ్యావుల కేశవ్‌ను కోరినట్లు రఘురామ కృష్ణ రాజు తెలిపారు. తప్పని సరిగా అంటూ లాబీల్లో నవ్వుకుంటూ శాసనసభ వ్యవహారాల మంత్రి కేశవ్ వెళ్లారు.



### జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా

# నాదెండ్ల మనోహర్

**అమరావతి, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసనసభలో జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు శాసన సభాపతికి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమాచారం అందించారు. పార్టీ చీఫ్‌విప్‌గా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, కోశాధికారిగా భీమవరం ఎమ్మెల్యే పులవర్తి రామాంజనేయులు, కార్య దర్శులుగా విశాఖ సౌత్ ఎమ్మెల్యే చెన్ను బోయిన వంశీకృష్ణయాదవ్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నియమితు లయ్యారు.

# 'ఎటిఎల్‌వి' ప్రయోగం విజయవంతం

>> ప్రయోగం గురించి ఎటువంటి ప్రచారం చేయలేదు. కనీసం ఫొటోలు కూడా విడుదల చేయలేదు. రాకెట్ ప్రయోగాన్ని పర్యవేక్షించడానికి షార్‌కు వచ్చి మూడురోజులైన ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆగస్టు 23న నేషనల్ సైన్స్‌డే గురించి ఒక వీడియో విడుదల చేశారు. శాస్త్రవేత్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన గత ఏడాది ఆగస్టు 23ను ప్రధాని మోడీ జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించారని ఈ సందర్భంగా సోమవారం నుంచి వివిధ రాష్ట్రాలలో ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు.

# హఠాత్తుగా మంటలు

>> శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడులు ఉదయాన్నే సబ్‌కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని జరిగిన ప్రమాద సంఘటనను ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఆదివారం సెలువురోజు అయినప్పటికి సబ్‌కలెక్టరేట్‌లో గౌతంతేజ్ అనే ఉద్యోగి రాత్రి 11గంటల వరకు కార్యాలయంలో ఉండడం వల్ల ప్రమాదం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని అధికారులు తెలిపారు. రాత్రి 11.30గంటలకు అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో సోమవారం తెల్లవారు జామున 2.30గంటలవరకు అగ్నిమాపక యంత్రా లతో సిబ్బంది ఆర్పారు. ఈ ప్రమాదంలో తంబళ్ల పల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు నియోజక వర్గాలకు చెందిన కీలకమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్లు కాలి బూడిద అయ్యాయి. ఇక్కడ ఎన్నికల అధికారిగా పనిచేసిన ఆర్డీఓ హరిప్రసాద్ బదిలీ కావడం, మదనపల్లెకు నూతన సబ్‌కలెక్టర్‌గా మేఘ స్వరూప్ నియామకంఅయ్యారు. ఈనేపథ్యం లోనే ఈ అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. గతంలో జరిగిన రెవెన్యూ అవకతవకలకు సంబంధించి ఎక్కడ బయట పడుతాయోనని కిందిస్థాయి ఉద్యోగులే అగ్ని ప్రమాదానికి కారకులై, విద్యుత్ సర్క్యూట్ పేరుతో ప్రచారం నిర్వహించారని ఆరోపణలు వినపడుతున్నాయి. పరిశీలన కార్యక్రమంలో జిల్లాఏఎస్‌పి రాజ్‌కమల్, డిఆర్‌ఓ సత్యనారాయణ రావు, ఆర్డీఓలు హరిప్రసాద్, రంగస్వామి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**అగ్నిప్రమాదంపై అనుమనాలు ఉన్నాయి : డిజిపి**

మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు ఉన్నాయని డిజిపి ద్వారక తిరుమలరావు తెలిపారు. సోమ వారం ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ ప్రమాదం విద్యుత్ సర్క్యూట్‌తో జరిగినది కాదని మరో ప్రమాదంతో ఈ ఘటన చోటు చేసుకొందన్నారు. ఈ ప్రమాదంపై ట్రాన్స్‌కో సిఎండి సంతోషరావు, సిఐడి ఛీఫ్ రవిశంకర్‌లతో కలసి సుమారు 3గంటల సేపు దర్యాప్తు చేశామన్నారు. ప్రమాదం ఘటనా స్థలంలో అగ్నిపుల్లలు, వివిధ రకాల వస్తువులు పడిఉండడం గుర్తించామన్నారు. సబ్‌కలెక్టరేట్‌లో 22-ఏకు సంబంధించి కీలకమైన రికార్డులు, డాక్యుమెంట్లు ఉన్న ప్రాంతంలోనే ప్రమాదం చోటు చేసుకొందన్నారు. ఈ అగ్నిప్రమా దంతో 25రకాల ఫైల్స్ దగ్ధమయ్యాయన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఆర్డీఓ కలెక్టర్‌కు, ఎస్‌పిలకు సమాచారం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రమాదం పట్ల పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ ప్రమాదం సంబవించి కీలకమైన సమాచారం కోసం ఏఎస్‌పి ఆధ్వర్యంలో పది బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలోనే ఈ అగ్నిప్రమాద నింధితులను పట్టుకొని నిగ్గు తేల్చుతామన్నారు. డాగ్ స్కాడ్ ద్వారాకూడా పరిశీలించడం జరిగిందన్నారు. డిజిపి వెంట కలెక్టర్ శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

**అగ్నిప్రమాదం వెనుక వైఎస్సార్సీ హస్తం : టిడిపి నాయకులు**

సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హస్తం ఉందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, టిడిపి తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, తంబళ్ళపల్లె జయచంద్రారెడ్డిలు ఆరోపించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద వారు మీడియాతో మాట్లాడుతూ కీలకమైన రెవెన్యూ రికార్డులు దగ్ధం కావడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వైఎస్సార్సీ నాయకుల భూ దందాలు బయటకు వస్తాయనే ఈ ఘటనకు పాల్పడ్డారన్నారు. ముఖ్యమంత్రి స్పందించడంతో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు డిజిపి వెల్లడిస్తారని తెలిపారు. ప్రమాదానికి కారకులైన ఉద్యోగులపైన, వైఎస్సార్సీ నాయకులపైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిజిపికి వారు వినతిపత్రం అందజేశారు.

## వారం - వర్జ్యం

తేది : 23-07-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.10.24
ధనిష్ఠ రా.8.17
వర్జ్యం రా.2.52-4.20
దు.ఉ.8.28-9.20, 2) రా.12.04-12.56
శుభసమయం : ఉ.6.30-7.15
సా.5.15-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో స్థానమార్పులు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటు పోటులను అధిగమిస్తారు.

**వృషభం :** సంఘంలో గౌరవం పొందుతారు. సంతానంనాకు నూతన ప్రయత్నాలు అనుకులం.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**కన్య :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన కార్యక్రమా లలో ఏర్పడిన అవరోధాలు తొలుగుతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. మిత్రుల నుండి కీలక సమాచారం అందు కొంటారు.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభి స్తాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు.

**మీనం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## జనసేన నేతలకు, వీరమహిళలకు,జనసైనికులకు వందనాలు: నాగబాబు

**అమరావతి, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** కార్యకర్తలకు భద్రత, భరోసా కల్పించే క్రియాశీలక సభ్యత్వం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మనసులోంచి పుట్టిన గొప్ప ఆలోచన అని పార్టీప్రధాన కార్యదర్శి కె.నాగబాబు పేర్కొన్నారు. ఇటీవల వేర్వేరు ప్రమాదాల్లో మృతిచెందిన 81 మంది క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.4.05 కోట్ల బీమా చెక్కులను పార్టీ కేంద్ర కార్యాలయంలో పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ఎందరో కుమారులను కోల్పోయిన తల్లిదండ్రులు, భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను తన చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇస్తూ వారిని ఓదార్చినపుడు నా కళ్లు చమర్చాయని అన్నారు. బాధిత కుటుంబాలకు వారు కోల్పోయిన మనిషిని వెనక్కి తీసుకురాలేం కానీ, వారి బాధలను ఒక కుటుంబ సభ్యునిగా నేను ఉన్నాను అని ధైర్యాన్ని ఇచ్చేది ఈ జనసేన క్రియాశీలక సభ్యత్వం అని అన్నారు. ఒక కుటుంబాన్ని జనసేన పార్టీతో మమేకం చేసే ఈ కార్యక్రమాన్ని నాయకులు, వీరమహిళలు, జనసైనికులు అందరూ పవిత్ర కార్యక్రమంగా భావించి నిర్ణయించిన గడువు వరకు నిబద్ధతతో సభ్యత్వాలన చేయించాలని కోరుతున్నానని విజ్ఞప్తి చేశారు. బాధల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకునే ప్రక్రియలో అందరూ పార్టీ అధ్యక్షుడు పవన్‌తో తోడు నడవాలని ఆశిస్తున్నానని నాగబాబు పేర్కొన్నారు.

# ఆడికృత్తిక మహోత్సవాల్ని ఘనంగా నిర్వహించాలి!

## 24 నుంచి శ్రీకారం, ఏర్పాట్లలో అధికారులు

**శ్రీకాళహస్తి,జూలై 22 ప్రభాతవార్త** ఈ నెల 18 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెప ధ్యంలో ఈ నెల 24 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తల మునకలై ఉన్నారు. ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు కుమార స్వామితిప్పపై భక్తుల బాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి.



కుమారస్వామి కొండ ఫోటో ఇన్‌సెట్ ఇఓ మూర్తి

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు,సంస్కృతికి నిదర్శనాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్ఎన్ మూర్తి అన్నారు. సోమవారం బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ నెల నెలా ఓ ఉత్సవంతో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళ కళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు.ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనం తప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు, సిబ్బంది అదే స్పూర్తితో బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని ఇఓ తన సిబ్బందికి ఆదేశించారు.

**ఉత్సవాలతో సందడి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి, జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞాన గిరిపై వెలసిన, చెంగల్వరాయ స్వామి, కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని సోమవారం ఇఓ ఎన్‌వియస్ఎన్ మూర్తి ఇంజనీరింగ్ అధికారులు, తన సిబ్బందికి సూచించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సోదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్ళే వారని సిబ్బంది తెలిపారన్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నట్లు వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు ఎలాంటి విమర్శలు,ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించారు.ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్,అగ్నిమాపక, విద్యుత్ అధికారులు సిబ్బందిని అభినందించారు. ఈ నెల 24 నుంచి ఆలయంలోనూ, 28 నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు.

తాను శివయ్య ఆశీర్వాదంతో ఇక్కడ బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన మొదటి ఉత్సవాలు ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్ని ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటంతో మంచి పేరు వచ్చిందన్నారు.

అలాగే ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.

ఈ నెల 28న భరణి, 29న ఆడికృత్తిక, 30న రథోత్సవం, 31న కళ్యాణోత్సవం, ఆగస్టు 1న పార్వేట ఉత్సవం, 2న ధ్వజ అవరోహణం, 3న పల్లకీసేవ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వివరించారు.

# తిరుమల సమాచారం

## మొదలైన జీయర్ల చాతుర్మాస్య దీక్ష సంకల్పం



**తిరుమల, జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ సంప్రదాయకర్త రామానుజాచార్యుల పారం పర్యంలో చాతుర్మాసదీక్ష విశేషమైందని టిటిడి పెద్దజీయంగారు తెలిపారు. ఆషాడ శుద్ద ఏకాదశిన శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్ళి తిరిగి కార్తీక శుద్ద ఏకాదశిన మేల్కొంటారు. ఈ నాలుగునెలల కాలాన్ని చాతుర్మాస్యం అంటారన్నారు. చాతుర్మాస్య దీక్షలో భాగంగా తిరుమలలోని పెద్దజీయర్ స్వామి మఠంలో కలశస్థాపన, కలశపూజ, విశ్వక్సేనారాదన, మేధినపూజ, మృత్సం గ్రహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత పుట్టమన్ను సేకరించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. అక్కడ నుండి పెద్దజీయర్‌స్వామి మఠం వద్దనుండి చిన్న జీయంగారు, శిష్య బృందంతో కలసి మంగళ వాయిద్యాల నడుమ బయలుదేరి తొలుత వరాహస్వామిని, అక్కడ నుండి దేవదేవుని ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహా ద్వారం వద్ద టిటిడి ఇఒ జె.శ్యామలరావు, .జెఇఒ వీరబ్రహ్మం అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనానంతరం పెద్దజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రాన్ని, చిన్న జీయర్‌కు నూలువస్త్రాన్ని బహుకరించారు. అలాగే టిటిడి ఇఒ,జెఇఒలను జీయంగార్లు శాలువతో సన్మానించారు. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ ,కార్తీక పవిత్ర మాసాలలో ఆచార్య పురుషులు స్నాన,జప,హోమ, వ్రత దానాదులను నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, జీయంగార్లుపాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో సుజయానిధితీర్థస్వామి



**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** చాతుర్మాసదీక్షలో భాగంగా సోమవారం ఉదయం ఆలయం వద్దకు ములబాగల్ శ్రీపాద రాజమఠం పీఠాధిపతి సుజయానిధితీర్థస్వామి శిష్యులతో కలసి చేరుకున్నారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు,జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ మంచి జరగాలని వేడుకున్నా

### - హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్ల

**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవవ్ం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని వేడున్నానని హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్ల తెలిపారు. స్వామివారి దయతో మా రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. సోమవారం ఉదయం ఆ రాష్ట్ర గవర్నర్ శుక్ల కుటుంబంతో కలసి తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.



# కేంద్ర బడ్జెట్‌పై వేతన జీవుల ఆశలు

**- కొవిడ్‌లో స్తంభింపచేసిన కరవు భత్యం బకాయిలను చెల్లించలేదు.. - నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలి - 8వ వేతన సంఘం ఏర్పాటుపై ప్రకటన చేస్తారనే ఆశలతో ఎదురుచూపు**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (ఫైల్‌ఫోటో)

**గుంతకల్లు రైల్వే, జులై 22 ప్రభాతవార్త** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేడు ప్రవేశ పెట్టనున్న 2024-25 ఆర్థిక సంవత్సరపు పూర్తి స్థాయి బడ్జెట్‌పై వేతన జీవులు, ప్రజలు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి, పెన్‌షనర్లకు కోవిడ్-19 మహమ్మారిలో 2020 జనవరి నుంచి 2021 జూన్ వరకు స్తంభింపచేసిన మూడు విడుతల కరువు భత్యం బకాయిలను కేంద్రం ఇంత వరకు చెల్లించలేదు. ప్రస్తుతం మిత్ర పక్షాల సహకారంతో అధికారంలో ఏర్పాటు చేసిన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, పె న్షనర్లకు స్తంభింపచేసిన ఏడాదిన్నర కరువు భత్యం బకాయిలను చెల్లించే విషయమై ప్రకటన కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. నూతన పెన్‌సన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించే విషయంలో ఎనిమిదవ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయడంతోపాటు, ఆదాయపు పన్ను పరిమితిని సీలింగ్ సైతం ఐదు లక్షల రూపాయలకు పెంచుతారనే ఆశలతో ఎదురు చూస్తున్నారు. అలాగే కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో రద్దు చేసిన విజయవాడ-బెంగుళూరు కంటోన్‌మెంట్-విజయవాడ, రాయచూరు-కాకినాడ-రాయచూరు, కాచిగూడ-గుంతకల్లు-కాచిగూడ, గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు రైలు సర్వీసులను, పునరుద్దరించాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే ఇప్పిటికే రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపింది. విజయవాడ-హుబ్బీ-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ వరకు పొడిగించినందున, రాష్ట్ర రాజధాని అమరావతికి తమతమ అవసరాలకై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గుంతకల్లు-నర్సాపూర్‌ల మధ్య అదనంగా జనరల్, స్లీపర్, 3-ఎసి బోగీలను జతచేసి నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. తద్వారా వినియోగదారులతోపాటు రైల్వే శాఖకు ఆధాయం సమకూరుతుందని జోనల్ అధికారులు తెలిపారు.

## 'జనసేన' ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు అభినందనల వెల్లువ

**-'శాసన మండలి' వరకు భారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికిన అభిమానులు**

**అమరావతి, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జనసేన అధ్యక్షుని రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ సోమవారం ఉదయం 'మండలి' సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం పూర్తయిన తర్వాత శాసన మండలి చైర్మన్ మోషెన్‌రాజు హరిప్రసాద్‌తో మండలి చైర్మన్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శాసన మండలి చైర్మన్‌తో పాటు కార్యక్రమంలో పాలొనగన్న జనసేన నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోతనసవంలో హరిప్రసాద్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, పార్టీ నాయకులు చిల్లపల్లి శ్రీనివాస్, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేస్, వై.శ్రీనివాస్, చోడిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా హరిప్రసాద్ ఇంటి వద్ద నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వరకు, అక్కడి నుంచి శాసన మండలి వరకు భారీ కార్ల ర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. దారిపొడవునా పార్టీ శ్రేణుల పూలవర్షం కురిపించారు. ఉదయం 8.30 గంటలకు ఇంటివద్ద నుంచి బయలుదేరిన హరిప్రసాద్ పార్టీ కార్యాలయం వద్ద ఆగి పార్టీ జెండాకు నమస్కరించారు. అనంతరం శాసన మండలికి బయలుదేరివెళ్లారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు హరిప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ నేతలు వేగుళ్ల లీలాకృష్ణ, బండి రామకృష్ణఫ, మేడిశెట్టి సూర్యకిరణ్, అతికారి క్రిష్ణ, దాసరి సత్య నారాయణ, తాడశెట్టి నరేష్, బర్మాఫణిబాబు, గరికిపాటి శివశంకర్, బొలియాశెట్టి శ్రీకాంత్, నల్లగోపుల చలపతి, చందు పవన్, రావడ నాగు తదితరులున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో షార్ట్ డిస్టెన్స్ రూట్లలో మెమో రైళ్ల నిర్వహణకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్

**గుంతకల్లు రైల్వే, జులై 22 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ అధికంగా ఉండే తక్కువ దూరపు మార్గాలలో ప్రత్యేక మోమో రైలు సర్వీసులను నిర్వహించేందుకు రైల్వే బో ర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో యాద్గిర్-గుంతకల్లు-యాద్గిర్‌ల మధ్య తిరుపతి-ధర్మవరం-తిరుపతి(పాకాల మీదుగా), తిరుపతి-గుంతకల్లు-తిరుపతి (కడప మీదుగా) మెమో రైలు సర్వీసులను నడపాలని ఈ మేరకు నిర్ణయించింది. అలాగే హైదరాబాద్ డివిజన్‌లో నాందేడ్-నిజామాబాద్-నాందేడ్‌ల మధ్య , సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో వరంగల్లు-సికింద్రాబాద్-వరంగల్లుల మధ్య, సికింద్రాబాద్-బీదర్-సికింద్రాబాద్‌ల మధ్య, గుంటూరు డివిజన్ పరిధిలో గుంటూరు- ద్రోణాచలం-గుంటూరు సికింద్రాబాద్-గుంటూరు- విశాఖపట్నం- సికింద్రాబాద్‌ల మధ్య విజయవాడ డివిజన్ పరిధిలో కాకినాడ- విశాఖపట్నం-కాకినాడ, రాజమండ్రి-విశాఖపట్నం-ం ాజమండ్రిల మధ్య, వీటితోపాటుగా నాందేడ్ డివిజన్‌లో నాందేడ్-నాగర సోల్-నాందేడ్, ముద్ఖేడ్-రోటెగాన్- ముద్ఖేడ్‌ల మధ్య కొత్తగా మెమో రైలు సర్వీసులను నడపాలని రైల్వే శాఖ ఈ మేరకు నిర్ణయంచినట్లు అధికార వర్గాల సమాచారం.

## మాదకద్రవ్యాలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ 1933

**విజయవాడ, జులై 22, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలు సరఫరాను నియంత్రించడంలో భాగంగా దీనిపై ఫిర్యాదుల స్వీకరణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మానస్ పేరిట టోల్‌ఫ్రీ నంబరు, ఈ మెయిల్, వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. మాదకద్రవ్యాల తయారీ, సరఫరా, కొనుగోలు, విక్రయాలు, నిల్వ, స్మగ్లింగ్ తదితర అంశాలపై వీటి ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయొచ్చు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల సాగుపై వివరాలు అందించవచ్చు. బాధితులు కౌన్సెలింగ్, రీహాబిలిటేషన్ కేంద్రాల సమాచారం పొందొచ్చు. ఈ కేంద్రం 24 గంటలూ పనిచేస్తుంది. ఫిర్యాదుదారులు, డ్రగ్స్ బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సాగయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు వీలుగా 'మ్యాప్‌డ్రగ్స్' పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్, యాప్‌ను కేంద్రం రూపొందించింది. ఫిర్యాదు చేసే మార్గాలు, టోల్‌ఫ్రీ నంబరు:1933 ఉమాంగ్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చు. తనిఖీల్లో మాదకద్రవ్యాలను గుర్తించేందుకు రాష్ట్ర పోలీసు విభాగాలకు నార్కోటిక్స్ ప్రైమరీ టెస్టింగ్ కిట్లను తక్కువ ధరకు అందించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. డ్రగ్స్ వాసన పసిగట్టేలా జాగిలాల బృందాలను రాష్ట్రాల ు ఏర్పాటు చేసుకునేందుకు తోడ్పాటు ఇవ్వనుంది. ఇటీవల జరిగిన ఎన్‌సీవోఆర్‌డీ 7వ శిఖరస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయించింది.

## కౌన్సిల్ చైర్మన్ కార్యాలయంలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



శాసన పరిషత్తు నియమ నిబంధనల పుస్తకాలను నూతన ఎమ్మెల్సీలకు అందచేస్తున్న చైర్మన్

**సచివాలయం,జూలై 22,ప్రభాతవార్త :** ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీలుగా ఇటీవల ఎన్నికైన ఇద్దరు అభ్యర్థులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.సి. రామచంద్రయ్య,పిడుగు హరిప్రసాద్ లతో శాసన పరిషత్తు చైర్మన్ కొయ్యే మోషేనురాజు తన కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి అభినందనలు తెలుపుతూ, శాసన పరిషత్తు నియమ నిబంధనల పుస్తకాలను నూతన ఎమ్మెల్సీలకు చైర్మన్‌అందజేశారు. సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర కార్యక్రమం నిర్వహించగా శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధా, జాయింట్ సెక్రటరీ ఎం.విజయరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఎం కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో వికృత రాతలు రాస్తున్న ఖాతాపై పోలీసులకు ఫిర్యాదు - కేసు నమోదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న తెలుగు మహిళ నేతలు దాసరి ఉదయశ్రీ యాదవ్, తదితరులు

**అమరావతి, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** 'ఎక్స్' వేదికగా కొన్ని రోజులుగా ఒక ఖాతా నడుపుతున్న వ్యక్తి, సిఎం చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులపై వికృతంగా రాస్తూ వారి ఫొటోలు ప్రచురించి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారంటూ మనస్థాపం చెంది విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ యాదవ్ తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఎఫ్ఐఆర్‌గా కేసు నమోదు చేశారు. నిందితుడి ఆచూకీ కోసం గాలిస్తున్నామని తెలిపారు. కాగా తన పార్టీ అధినేత చంనరదబాబు ఆజ్ఞతో ఓర్పు, సహనం పాటిస్తూ చట్టాన్ని గౌరవిస్తూ న్యాయపరంగా ఈ ఉన్మాదులపై పోరాడాలని నిర్ణయించుకుని పోలీసులకు ఫిర్యాదు చేయటం జరిగిందని ఉదయశ్రీ వివరించారు.

## భువనేశ్వర్‌లో ప్రారంభమైన జాతీయ సైన్స్ దినోత్సవం

**శ్రీహరికోట (తడ), జూలై 22 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కేంద్రప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న జాతీయ సైన్సు దినోత్సవం కార్యక్రమాలు సోమవారం ఘనంగా మొదలయ్యాయి. మొదటి రోజు ఒడిస్సాలోని భువనేశ్వర్‌లో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలో మొదలయ్యాయి. రెండురోజుల పాటు అక్కడ ఈ కార్యక్రమాలు జరుపుతున్నారు. ఇస్రో విజయాలకు సంబంధించిన ఎగ్జిబిషన్లు, మొబైల్ వాహనాల్లో రాకెట్ నమూనాలు, శాస్త్రవేత్తల ప్రసంగాలు, సెమినార్లు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌లు జాబిల్లిపై వాలిన రోజును గుర్తుంచుకొని ఈ జాతీయ సైన్స్ దినోత్సవం అదేరోజు ప్రతి ఏటా ఉంటుందని ప్రధాని ప్రకటించారు. ఆ మేరకు మొదటి సంవత్సరం విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించడానికి ఇస్రో ప్రణాళిక సిద్ధం చేసింది.

భువనేశ్వర్‌లో జరిగిన కార్యక్రమంలో షార్‌కు సంబంధించి ఎల్‌ఎస్ఎస్ఎఫ్ జిఎం జె.దామోదరన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

గుంటూరు, చెన్నై, తిరునల్వేలి, పాండిచ్చేరి, తిరుపతి, శ్రీహరికోటలలో కూడా ఈ కార్యక్రమాలు నిర్ణయించిన తేదీలలో జరుపుతారు. చివరి రోజు న్యూఢిల్లీలో భారీ ఎత్తున సంబరాలు నిర్వహించనున్నారు.

## ఎఎన్‌యు నూతన రెక్టార్‌గా ప్రొఫెసర్ రత్న షీలా మణి

**- రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ సింహాచలం - దూరవిద్య డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు - వర్సిటీలో పలు పాలనా పదవులు భర్తీచేసిన విసి ప్రొఫెసర్ గంగాధరరావు**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 22,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పాలనపరమైన పదవులను ఇన్‌చార్జ్ వైస్ చాన ్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు సోమవారం భర్తీచేశారు.ఈ పదవులకు ఇన్‌చార్జ్ హోదాలో తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆయా పదవుల్లో వీరు కొనసాగుతారని పేర్కొన్నారు. వీటిల్లో రెక్టార్‌గా ప్రొఫెసర్ కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ జి.సింహాచలం, దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు,ఐక్యూఎసి కో-ఆరి ్డనేటర్ గా డాక్టర్ కృష్ణసత్య,పీజీ పరీక్షల కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు, దూరవిద్య కేంద్రం పరీక్షలకు కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్‌గా డి.రామ చంద్రన్, రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ సుధాకర్,సిడిసి డీన్‌గా ప్రొఫెసర్ వి.రవికుమార్, బాబు జగ్జీవన్‌రామ్ చైర్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ రత్నాకర్,యుజిసి కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు, దూరవిద్య కేంద్రం స్టడీ సెంటర్ల కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ లింగరాజు లు నియమితులయ్యారు.పదవులు పొందిన అధికారులు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రొఫెసర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఐఎస్ నేతృత్వంలో నేషనల్ ఫ్లాగ్‌డే సెలబ్రేషన్స్

**విజయవాడ, జూలై 22, ప్రభాత'వార్త' :** నేషనల్ ఫ్లాగ్‌డే ను సోమవారం బిఐఎస్ నేతృత్వంలో దేశవ్యాప్తంగ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ తివారి మాట్లాడుతూ చారిత్రాత్మక జాతీయ జెండా నిర్దేశిత ప్రమాణాలను పాటించాలనా ్నరు. 1951లో జాతీయ జెండా ఆవిష్కరణ తరువాత ఐఎస్ 1-1968 కోసం ఐకానిక్ ఇండియన్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ దృష్టి సారించిందన్నారు. మన దేశ గౌరవనీయమైన జాతీయ చిహ్నం యొక్క సమగ్రత మరియు శ్రేష్ఠతనుకాపాడేందుకు బిఐఎస్ కట్టుబడి వుందన్నారు. ఢిల్లీ క్లాత్‌మిల్స్ చైర్మన్ భరత్‌రామ్ చైర్మన్‌గా, ప్రస్తుతం బిఐఎస్ గా వున్న భారతీయ ప్రమాణాల సంస్థ నేషనల్ ఫ్లాగ్ సెక్షనల్ కమిటీ ఈ ప్రమాణాన్ని చాలా సూక్ష్మంగా రూపొందించిందన్నారు. 15:1-1968 ఖచ్చితత్వం మరియు దృష్ట్యాంతాలతో వివిధ ఫ్లాగ్ భాగాల సాధారణ డిజైన్, నిర్మాణ వివరాలు, కొలతలు, మోటారు కార్లకోసం ఒకటి సహా తొమ్మిది పరిమాణాలను ప్రమాణీకరించిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.5.95 లక్షల విలువ గల ఒక పనికి నిట్ నెం. 18/EE/R&B/GNT/2024-25, తేది: 18.07.2024 ద్వారా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 05.08.2024 మ.3.30గం. వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, (ర.భ) డివిజను, గుంటూరు.
DIPR.No. 13738/CL/Advt/1/1/2022-23 తేది: 22.07.2024

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक! punjab national bank ...the name you can BANK upon!
ZO: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-04, టెలి: 040-24475118, ఇ-మెయిల్: zohydsec@pnb.co.in
దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన
తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ జోనల్ ఆఫీస్ వద్ద దాని శాఖలు/కార్యాలయాల వద్ద AMC ద్వారా CCTV సిస్టమ్ యొక్క నిర్వహణ మరియు సరఫరా, స్థాపన, టెస్టింగ్, కమిషనింగ్ (SITC) కొరకు SIs యొక్క జాబితా కొరకు టెండర్.
పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్ జోనల్ ఆఫీస్ క్రింద శాఖలు/కార్యాలయాలలో ప్రస్తుతం వున్న మరియు కొత్త CCTV సిస్టమ్‌లు నెలకొల్పడానికి CCTV సిస్టమ్ యొక్క నిర్వహణ మరియు SITC కు SIs యొక్క జాబితాకొరకు అర్హులైన SIs నుండి సీల్డు దరఖాస్తులు కోరబడుతున్నవి. OEMలు మరియు వాటి CCTV ఉపకరణాలు ఇప్పటికే బ్యాంక్‌చే జాబితా చేర్పు అయినది (అనుబంధం VIIగా జతపరచబడినది) పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంచే ఇప్పటికే అధీకృత విక్రేత (SI) ఒరిజినల్ ఉపకరణాల ఉత్పత్తిదారుని యొక్క ఛానల్ భాగస్వాములు (ఇకనుండి OEMలుగా పిలువబడతారు) M/s. సమృద్ధి ఆటోమేషన్ ప్రైవేటు లిమిటెడ్ (Sparsh) మరియు M/s. ఆదిత్య ఇన్ఫోటెక్ లిమిటెడ్ (CP ప్లస్) వంటి సిస్టమ్స్ ఇంటిగ్రేటర్‌లు (SIs) ఇప్పటికే జాబితాలో చేర్చబడినారు. అర్హతా ప్రమాణం (అనుబంధం-I) నియమాలు మరియు నిబంధనలు (అనుబంధం-III) జాబితాలో చేర్చబడిన CCTV ఉపకరణ ఏరియాలు, ఎంపానెల్‌మెంట్ డాక్యుమెంట్‌లో పేర్కొనబడినవి.
ఆసక్తిగల SIs వారి దరఖాస్తు నిర్దేశిత ఫారంపై, నిర్దేశించబడిన డాక్యుమెంట్‌లతో సహా డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్ హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500004 వారికి 05.08.2024న సా.16.00గం. లేదా ముందు అందేటట్లుగా దాఖలు చేయవచ్చును. మా వెబ్‌సైట్ https://www.pnbindia.in నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
తేది: 23.07.2024, ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

వార్త

నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం.

-ఠాగూర్

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయొద్దు

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలక పెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీణవ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానికసంస్థల ప్రతినిధులకుఅప్పగించేందుకు పాలక పెద్దలకు మనసురావడం లేదు. అంతేకాదు స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు నిబంధనలకు విరుద్ధంగా దారిమళ్లించేందుకు కూడా వెనుకాడడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు పదేపదే వల్లిస్తూనే ఉన్నారు.కానీక్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే గ్రామ సర్పంచులకు ఒకవ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూవస్తున్నారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాముఖ్యత నేడు కానరావడం లేదనేది కాదనలేని వాస్తవం. అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. అందుకు వీరూ వారూ అనేకంటే అధికారంలో ఎవరున్నా పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని చెప్పకతప్పదు. విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు,వనరక్షణ సమితులంటూ రకరకాల కమిటీలు పెట్టి సర్పంచులను పక్కకుపెట్టారు.వారి ప్రమేయం లేకుండానే, వారికి తెలియకుండానే ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక రకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు.ఆంధ్రప్రదేశ్‌లోఅయితే పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచుల పదవులను నామమాత్రం చేశారు. ఇలాంటి చర్యలతో గతంలోఉన్న ప్రాధాన్యత కూడా లేకుండాపోయింది. నేతల వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని నూతనోత్సాహంతో విద్యావంతులైన యువతీయువకులెందరో ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులుగా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలు త్రికరణశుద్ధిగా పూర్తి చేసేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో తాము ఏమి చేయలేమనే విషయం అర్థం కావడానికి వారికి చాలా కాలమే పట్టింది. అయితే గ్రామ ప్రజలకు తాము చేసిన వాగ్దానాలను పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి ఇటు తెలంగాణలోనూ,అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ కొన్ని పనులు పూర్తిచేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లులు రాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరిగితిరిగి, ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి, మరొకపక్క గ్రామ ప్రజలముందు తలవంచుకోలేక డజన్ మందికిపైగా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంతైనా మెరుగుపడుతుందని ఆశించారు.ఇటీవల తెలంగాణలో వారిపదవీకాలం ముగిసిపోయింది. వారంతా మాజీలైపోయారు. ప్రత్యేక అధికారులను నియమించారు.ఆదేశాలు ఇచ్చి హుటాహుటిన వారి వద్ద నుండి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. చేసిన అప్పులు మాత్రం అలానే ఉన్నాయి. బిల్లులు వస్తాయో రావో తెలియదు.వస్తే ఎప్పుడు వస్తాయో చెప్పేవారులేరు. అంతా అగమ్యగోచరంగా ఉంది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులంటే ఎంతో గౌరవమర్యాదలు ఉండేవి. వారికి తెలియకుండా గ్రామాభివృద్ధికార్యక్రమాలు, లబ్ధిదారుల ఎంపిక జరగకపోయేవి. గ్రామాభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్లోనూ వారిభాగస్వామ్యం ఉండేది. భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు గ్రామాలు, గ్రామ వ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి.అప్పుడు కూడా గ్రామ సభలు ఉండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకుఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీనకాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒకప్రతిపత్తి కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అనేది ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన నిధులు, విధులు,అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు.1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు చేశారు. ఎన్ని మార్పులు, చేర్పులు చేసినా స్థానికసంస్థల ప్రతినిధులకు అధికారాలు ఇవ్వాలనిస్పష్టంగా పేర్కొన్నా పాలకపెద్దలకు మాత్రం మనసు ఒప్పడం లేదు. రానురాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు ఏర్పరిచారు.పంచాయతీరాజ్ వ్యవస్థలో గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్నోమార్పులు,చేర్పులు చోటుచేసుకున్నా ఎన్నిప్రభుత్వాలు మారినా వికేంద్రీకరణలో మాత్రం ఆదినుంచి అధికారంలో ఉన్న పెద్దలు జాగ్రత్తపడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం.రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని, కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వకపోవడం అత్యంత బాధాకరం.ఇప్పటికైనా ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు పంచాయితీలను నిర్వీర్యం చేయడం ఏ కోణంలో చూసినా సమంజసంకాదు.

> ఎన్నో కష్ట నష్టాలు అనుభవించిన తరువాత కానీ మనిషికి వినయం, వివేకం రాదు.
>
> 
>
> ఫ్రాంక్లిన్

> పొగడ్త చాలా అద్భుతమైనది. ఇతరులలో ఉన్న గొప్ప నాకు కూడా అన్వయిస్తుందన్న భావనను కలిగిస్తుంది.
>
> 
>
> రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### శుభ్రత పాటించాలి

అన్నా క్యాంటీన్లలో భోజనాలకు, టిఫిన్లకు స్టీల్ ప్లేట్స్ వాడులవలన అనేక ఇబ్బందులు ఉన్నాయి. అనేక అంటు వ్యాధులు ప్రబలుతున్న సందర్భాలు ఉన్నాయి. అన్నా క్యాంటీన్లలో క్యాటరింగ్ ప్లేట్స్ అందుబాటులోనికి తీసుకురావాలి.ఒక ప్లేట్ ఇచ్చిన తరువాత చిల్లరసమస్య తీర్చేందుకు ప్లేట్స్ ఇచ్చేవారు అన్నా క్యాంటీన్లు ప్లాస్టిక్ టోకెన్ మరొక ప్లేట్‌కొరకు అందచేయాలి. ఈ టోకెన్‌లలో క్యాంటీన్ల వివరాలుముద్రించాలి. టోకెన్ ఏక్యాంటీన్‌లో అయినా ఇచ్చి ప్లేట్ వినియోగదారులు తీసుకోవచ్చు. ప్రతి క్యాంటీన్లలో డ్వాక్రామహిళలకుప్లేట్స్ విక్రయించే బాధ్యతలను అప్పగించి ప్రత్యేక ఉపాధి చూపించవచ్చు. దీనివల్ల స్టీల్‌ప్లేట్స్ క్లీనింగ్‌కు వాడే నీరు ఆదాఅవుతుంది.ఈ ప్రాజెక్టును పరిశీలించి అనుమతులు ఇవ్వాలి.

-అళహరి వెంకటేష్, నెల్లూరు

### అసత్య ఆరోపణలు తగదు!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చిన ముప్పై అయిదు రోజుల్లో ముప్పైఆరు రాజకీయ హత్యలు జరిగాయన్న పులివెందుల శాసనసభ్యులు జగన్మోహన్ రెడ్డి ఆరోపణల్లో నిజం లేదు. శాంతి భద్రతలు లేవంటూ గవర్నర్‌కు ఫిర్యాదుచేయడం,ఢిల్లీలో ధర్నాచేస్తాననడం హాస్యాస్పదంగాఉంది. హోంమంత్రి ఇచ్చిన సమాచారం మేరకు నాలుగు హత్యలుజరిగితే అందులో మూడు వైకాపా మద్దతుదారులు చేసినవే. ఆయనవాదనలో నిజాయితీ, బలం ఉంటే శాసనసభకు వచ్చి వాస్తవాలతో ప్రభుత్వాన్ని నిలదీయాలి. శాసనసభే సరైన వేదిక. ప్రజలు ఎన్నుకున్నది శాసనసభలో తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికే.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆటోల్లో జేబుదొంగలు

ఉభయ రాష్ట్రాల్లోని కొన్ని ప్రముఖ నగరాల్లో ఆటోలో కనీసం ఎనిమిది మంది ప్రయాణికులను తీసుకెళ్తున్నారు. దీనివల్ల వాటిల్లే ప్రమాదాలు అందరికీ విదితమే. ఇదికాక మధ్యలో కొందరు జేబుదొంగలు, మహిళలు కూడా చేరి పక్కవారి బ్యాగుల్లోని ధనాన్ని దొంగలించి సులువుగా మధ్యలో ఎక్కడో దిగిపోతున్నారు. ఆటో ఓనర్ పేరు, డ్రైవర్ పేరు, ఆటోనంబర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### దిగజారుతున్న భద్రతా ప్రమాణాలు

ఈ మధ్యకాలంలో అనేక పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టంకి తరలించడం,క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు పంపిచడం, మృతుల కుటుంబాలకు నష్టపరిహార ప్రకటించడంతో తమ బాధ్యత తీరిపోయిందని ప్రభుత్వాలు భావించినంతకాలం ఇటువంటి దురదృష్టకర ఘటనలు జరుగుతూనే ఉంటాయి. కార్మికులకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్‌చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యాలు ప్రమాదంజరిగాక, మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకోవడానికి కూడా ముందుకు రావడంలేదు. పరిశ్రమల్లో విధులకు వెళ్లిన కార్మికులు క్షేమంగా ఇల్లు చేరడం కష్టంగా మారింది. ముఖ్యంగా పలురసాయన పరిశ్రమల్లో కనీస రక్షణ చర్యలు లేకపోవడం. నైపుణ్యం గల కార్మికులు లేకపోవడం అధికప్రమాదాలకుకారణంగా చెప్పొచ్చు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బ్లూస్క్రీన్ కలకల

మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య ప్రపంచాన్ని కొన్ని గంటలపాటు చిగురుటాకులా వణికేలా చేసింది. అంతర్జాతీయవిమానయాన,బ్యాంకింగ్‌సేవలు,రైల్వేలు, ఆస్పత్రులపై ఈ ప్రభావంపడింది. ఏమి జరుగుతుందో తెలియక కంప్యూటర్,లాప్‌టాప్ వినియోగించేవారు ఆందోళనచెందారు. కంప్యూటర్ ఉపయోగిస్తున్నవారు ఒక్కసారిగా స్క్రీన్‌పై బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ సందేశం కనిపించడం, కంప్యూటర్ దానికదే రీస్టార్ట్ కావడం, షట్‌డౌన్ కావడం జరగడంతో భయాందోళన చెందారు. ఇదిహ్యాకర్స్ పనేమో అన్నట్లు పలువురు సాంకేతిక నిపుణులను సంప్రదించడం జరిగింది. విండోస్‌లో సాంకేతిక సమస్య కారణంగా ఇలా జరిగిందని మైక్రోసాఫ్ట్ ప్రకటించడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

### పార్కింగ్‌లతో సమస్యలు

హైదరాబాద్ సిటీలో పాదచారులు నడిచే రోడ్లు కనుమరుగైపోయాయి. ఎక్కడ చూసినా చిన్న చిన్న అంగుళ్ల పేవమెంట్స్‌ని కబ్జా చేస్తే పెద్దపెద్ద మాల్స్ షాపింగ్ కాంప్లెక్సులు చక్కగా రోడ్డుమీదే పార్కింగులు పెట్టేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ యూటర్న్ కల్చర్ ఎక్కువయ్యాక దూరం పోలేక వాహనదారులు రాంగ్‌వేలో వచ్చి పాదచారులకు మరింత సమస్య అవుతోంది. ఇక ట్రాఫిక్ పోలీసు వారు ఎప్పుడో కానీ కనపడరు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# బొగ్గుగనుల ప్రైవేటీకరణ దేశానికి ప్రమాదకరం

**కోలిండియా పరిధిలో 260 బొగ్గుబావులను అమ్మేటందుకు చూస్తున్న మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక,ప్రజావ్యతిరేక చర్యలపై దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులు ఉద్యమించాలి.గతంలో సింగరేణి కార్మికులు దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాలపైఅనేక ఉద్యమాలను నిర్వహించి దేశవ్యాప్త బొగ్గుగని కార్మికులకు ఆదర్శంగా నిలిచారు. ఇది సింగరేణికి ఒక్కదానికి సంబం ధించిన సమస్యగా కాకుండా దేశవ్యాప్త సమస్యగా చూసి అందరిని ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోల్ ఇండియాలో ఉన్న మొత్తం గని కార్మికులను ఉద్యమంలో భాగస్వాములను చేయడం వల్ల తగిన పరిష్కారం లభించే అవకాశం ఉంది.**

**జె.సీతారామయ్య**

చావుతప్పి కండ్లు లొట్టబోయినట్లు ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం బొగ్గ గనుల అమ్మకాలకు నవ్విపోదురుగాక నా కేమిటి సిగ్గు అన్నట్టుగా ఎలాంటి శషభిషలు లేకుండా కొనసాగిస్తున్నది. మంత్రివర్గ విస్తరణలో తెలంగాణ రాష్ట్రం నుండి బొగ్గ గనుల శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డి వెనువెంటనే బొగ్గుగనుల వేలానికి ముహూర్తం పెట్టి ప్రకటనలు చేశారు. మొట్టమొదటి ప్రకటనలోనే సింగరేణికి చెందిన గనులను వేలం వేస్తామని ప్రకటనను మంత్రి వెల్లడించారు. మోడీ ప్రభుత్వం గత రెండుసార్లు అధికారంలో ఉన్నప్పుడు దేశ సంపదను, వనరులు, పరిశ్రమలను, అడవులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టింది. ఈసారి ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ ఇవ్వకుండా ఓడించినా తగిన గుణపాఠం తీసుకోనకుండా పనిలోపనిగా మిగిలిన దేశ సంపదలను సంపూర్ణంగా కార్పొరేట్లకు అప్పగించడమే లక్ష్యం తీసుకున్నట్లు అర్థం అవుతున్నది. దేశవ్యాప్తంగా 260 బొగ్గు గనులను మోడీ ప్రభుత్వం అమ్మకానికి సిద్ధం చేసింది. ఇందుకోసం 1952 నాటి బొగ్గుగనుల చట్టానికి సవరణ చేశారు. కార్పొరేట్లకు అప్పగించే గనులలో సింగరేణికి సంబంధించిన జేవీఆర్ ఓసి కోయగూడెం ఓసి (టేకులపల్లి) శ్రావణపల్లి (శరీరాంపూర్) కళ్యాణఖని( మంచిర్యాల)లు ఉన్నాయి. కోయగూడెం ఓసిలో అరబిందో కంపెనీ ఇప్పటికే టెండర్లు వేయడం జరిగింది. సింగరేణికి చెందిన నాలుగు బొగ్గు బావులను మోడీ ప్రభుత్వం బలిపీఠంపై పెట్టిన దానికి వ్యతిరేకంగా సింగరేణి కార్మిక సంఘాలు ఆందోళనకు పూనుకున్నాయి. బొగ్గుగనుల అమ్మకానికి వ్యతిరేకంగా సింగరేణిగని కార్మిక సంఘాలకు మద్దతుగా కేంద్ర కార్మిక సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్‌ఎంఎస్‌టియు,టిఎన్‌టియుసి తదితర సంఘాలు నడుం బిగించాయి.సింగరేణి బావుల రక్షణ కోసం కార్మిక సంఘాల ఆందోళనకు సంఘీభావంగా రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, భూపాలపల్లి,పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ మొత్తం ఆరు జిల్లాలకు సింగరేణి విస్తరించి బొగ్గు తవ్వకాలు జరుపుతున్నారు. సింగరేణిలో సర్వే చేసిన ప్రకారం 11,395 మిలియన్ టన్నుల బొగ్గు ఉంది. 2023మార్చి నాటికి 1686.74 మిలియన్ టన్నుల బొగ్గును తీశారు. అంటే 135యేళ్లలో తీసిన బొగ్గు అతి స్వల్పం మాత్రమే. బొగ్గు సమృద్ధిగా ఉన్నందున మరో 804 ఏళ్ల ఇప్పటికే సర్వేచేసి ఉన్న బొగ్గును తీసుకోవచ్చు. గోదావరి నది పరీవాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు సంపదను కనుగొనడం తీసుకొనడానికి ఎన్ని శతాబ్దాలు పడుతుందో ఊహకు అందనిది. 134 యేళ్లలో సింగరేణిలో తీసిన బొగ్గు కేవలం 1686.74మిలియన్ టన్నులు మాత్రమే అంటే రానున్న ఎన్నో తరాలకు సరిపోయే బొగ్గు నిక్షేపాలు ఇప్పటికే సింగరేణి సంస్థచే సర్వేచేసి రెడీగా ఉంచబడింది. సింగరేణి బొగ్గును ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ, హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, గోవా, ఛత్తీస్‌గఢ్, తదితర రాష్ట్రాలకు పంపిస్తున్నది. తెలంగాణతోపాటు ఒడిశాలో బొగ్గు ఉత్పత్తిని సింగరేణి సంస్థ తీస్తున్నది. సింగరేణి కార్మికుల కష్టార్జితంతో వచ్చిన



లాభాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు చెల్లిస్తున్నది. 2014 నుండి 2023 వరకు 23,446.19 కోట్లు రాష్ట్రప్రభుత్వానికి 26,207.59 కోట్లు కేంద్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించారు. ఒడిశా ప్రభుత్వానికి మరో 12.54 కోట్లు మొత్తంగా 49,663.32 కోట్లు పన్నులు చెల్లించారు. ఒక ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న సింగరేణి సంస్థను ఆదుకొనకపోవడమే కాకుండా దాని నుండి ఇంత పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్‌సంస్థలకు అనేక రాయితీలు కల్పించి ఆదుకుంటున్నారు. తమ సంస్థలపై సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారు. ఇదే విధంగా దేశవ్యాప్తంగా కోల్ ఇండియా ఆధీనంలో ఉన్న బొగ్గుఉత్పత్తి సంస్థలన్నింటిలో అనేక వందల బిలియన్ టన్నుల బొగ్గును కనుగొని ఉన్నారు. 2021 జనవరి నాటికి కోల్ ఇండియా పరిధిలో 666మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి నిలువ ఉంచారు. దేశ అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తి చేయడంలో కోల్ ఇండియా లక్ష్యం సాధించి విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తున్నారు. అంతేకాకుండా మిగులు బొగ్గును ఉత్పత్తి చేసి దేశానికి కోల్ ఇండియా సమర్థవంతమైన పాత్రను పోషిస్తున్నది. మోడీ ప్రభుత్వం దేశంలో అత్యంత విలువైన ఖనిజసంపదగా ఉన్న బొగ్గురంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్ముకునేందుకు సిద్ధపడింది. కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టడం ద్వారా దేశ ప్రయోజనాలు ప్రజల ప్రయోజనాలు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. దేశానికి, ప్రజలకు నష్టంచేసే ఏ నిర్ణయం అయినా దేశద్రోహం, ప్రజాద్రోహం అవుతుంది. సింగరేణి వందల కోట్లరూపాయలు ఖర్చు చేసి బొగ్గును కనుగొన్న ప్రాంతంలో ఈ రోజున ఒక్కపైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు సిద్ధపడింది. గత 30 ఏళ్లుగా వరుసగా లాభాలను సాధించి అందులో నుండి కార్మికులకు బోనసును ఇస్తున్న సింగరేణికి కొత్తబావులు తీసుకునే అవకాశం లేకుండా చేయడమేకాకుండా ఈ ప్రాంతంలోని నాలుగు బొగ్గు బావులను అమ్మకానికి పెట్టడం టెండర్లలో సింగరేణికూడా పాల్గొనాలని నిర్ణయించడం అత్యంత దుర్మార్గమైనది. సింగరేణి ప్రాంతంలో సింగరేణి డబ్బులతో సర్వే చేసి అభివృద్ధి చేసిన బొగ్గుగనులు తవ్వకానికి అనుమతి లేకుండా ప్రైవేట్ వాళ్లతో సమానంగా టెండర్లలో పాల్గొనడం అన్యాయమైనది. గతంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉండగా తాడిచర్ల, పునుకుడచేలక, పెనుగడప తదితర ఏడు బొగ్గుబ్లాక్‌లను క్యాప్టివ్ మైన్స్ పేరుతో ప్రైవేటీకరణ చేయడానికి నిర్ణయం తీసుకున్నప్పుడు సింగరేణి గనికార్మికులు పెద్దఎత్తున ఆందోళన చేసి వెనక్కినెట్టారు. 2001లో కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 17 రోజుల పాటు కార్మిక సంఘాలు రాజకీయపార్టీలు ఐక్యంగా సమ్మె పోరాటం చేశారు. నేడు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి మరింత దూకుడుగా ప్రైవేట్ శక్తులకు దాసోహం చేస్తున్నది.మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా సింగరేణికి చెందిన నాలుగు బొగ్గుబ్లాక్‌లతోపాటు దేశంలో 260బొగ్గు బావులను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకున్నది.కోలిండియా పరిధిలో 260 బొగ్గుబావులను అమ్మేటందుకు చూస్తున్న మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక,ప్రజావ్యతిరేక చర్యలపై దేశవ్యాప్తంగా బొగ్గ గని కార్మికులు ఉద్యమించాలి.గతంలో సింగరేణి కార్మికులు దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాలపైఅనేక ఉద్యమాలను నిర్వహించి దేశవ్యాప్త బొగ్గుగని కార్మికులకు ఆదర్శంగా నిలిచారు. ఇది సింగరేణికి ఒక్కదానికి సంబంధించిన సమస్యగా కాకుండా దేశవ్యాప్త సమస్యగా చూసి అందరిని ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోల్ ఇండియాలో ఉన్న మొత్తం గని కార్మికులను ఉద్యమంలో భాగస్వాములను చేయడం వల్ల తగిన పరిష్కారం లభించే అవకాశం ఉంది. ●

# ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ పనుల భారం తగ్గించాలి


**వాసిలి సురేష్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బోధనేతర పనులకే అధిక సమయాన్ని కేటాయించవలసి వస్తోంది.అదికూడా అధికంగా ఆన్ లైన్ పనులూ,యాప్స్‌లో సమాచారం అందించడానికి, ఫేషి యల్ అటెండెన్స్, మిడ్ డే మీల్ ఫొటోస్, టాయిలెట్స్ ఫొటోస్, స్టూడెంట్స్ ఆన్‌లైన్ అటెండెన్స్, స్టూడెంట్ కిట్స్, యుడైస్‌లో సమాచారం అందించడానికి, ఎగ్జామ్స్ రిజల్ట్స్ ఆన్‌లైన్‌లో ఉంచడం, ఆయాల అటెండెన్స్, వాచ్ మెన్ అటెండెన్స్, చిక్కీల ఇండెంట్, ఎగ్స్ ఇండెంట్, రాగి పిండి, బెల్లం పౌడర్ ఇండెంట్,వాటి రిసిప్ట్ ఆన్‌లైన్‌లో పొందుపర చడం, ఇలా చాలా పనులు ఇంటర్నెట్‌తో ముడిపెట్టి ఆన్‌లైన్ పనులు స్కూలుకువెళ్లినప్పటి నుంచి స్కూలు పూర్త య్యేవరకు ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. నిజా నికి విద్యార్థులకు పాఠ్యాంశాలబోధనే ఉపాధ్యాయుల ప్రధా నమైన పని. ఉపాధ్యాయులు విద్యార్థులను బాగా చదివేలా చేయడం, వారిచే క్లాస్ వర్క్, హోమ్‌వర్క్ పూర్తి చేశారా లేదా అనిగమనిస్తూ సరైన మార్గనిర్దేశనం చేస్తూ విద్యార్థుల ప్రగతి కొరకు కృషి చేయాలి. అదేవిధంగా పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలాచర్యలు తీసుకోవడం, విద్యార్థుల విద్యాపరమైన అంశాలను పరిశీలించడం ఉపాధ్యాయుల ప్రధాన మైన బాధ్యతలు. ఇటీవలి కాలంలో గతమూడు నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులపై నిరంతరం మానిటరింగ్ పేరుతో క్రమేపీ ఆన్‌లైన్ పనులూ ప్రభుత్వం పెంచేసింది. ఇలా ఒక దాని తర్వాత మరొకటి అంటూ గత ప్రభుత్వం ఉపాధ్యాయుల మీద అనేక బోధనేతర పనుల భారం పెట్టింది. విద్యాహక్కు చట్టం ప్రకారం బోధనేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగించకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ దాన్ని కూడా పట్టించుకోలేదు. ఉదయం నుంచి విద్యా ర్థుల ఆన్‌లైన్ హాజరు, మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల వివరాలు, మరుగుదొడ్ల ఫొటోలు, భోజనం చిత్రాలు కోడి గుడ్లు, చిక్కీల నిల్వల నిర్వహణ,స్టూడెంట్ కిట్ లబ్ధిదారుల వివరాల నమోదు 'నాడు-నేడు' పనులు లాంటి అనేక పనులను ఉపాధ్యాయులకు కేటాయించింది. వీటిని తొలగించమని ఉపాధ్యాయులు బోధనపై దృష్టిపెట్టేలా అవకాశం కల్పించాలని గతంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వమైనా బోధనేతర పనులను తగ్గించాలని, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే వినియోగించాలని కోరుతున్నారు. రోజూవారీ ఆన్‌లైన్ పనులు పెరుగుతున్నాయి. పాఠశాలల్లో చేపట్టిన నాడు- నేడు పర్యవేక్షణ పనులను ప్రధానోపాధ్యాయులకు అప్ప గించారు. మెటీరియల్ కొనుగోలు చేయడం, బిల్లులు అప్లోడ్‌తోపాటు నిర్మాణ పనులను దగ్గరుండి చేయిస్తున్నారు. వీటిని తొలగించాలని ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు. పాఠశాలల్లో నిర్వహించే పార్మెటివ్, సమ్మెటివ్ పరీక్షల మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, యూడైస్ ప్లస్లో విద్యార్థుల వివరాల నమోదు ఉపాధ్యాయులే చేస్తున్నారు. విద్యాకానుక కిట్, షూస్,యూనిఫాం, పాఠ్యపుస్తకాలు మండల కేంద్రం నుంచి స్కూల్ వరకూ తీసుకొచ్చే పనులు కూడా ఉపాధ్యాయుల మీద పడింది. విద్యాకానుక కిట్లు పంపిణీ చేసిన తర్వాతలబ్ధిదారుల వేలిముద్రలు తీసుకునే పనినీ ఉపాధ్యాయులే చేస్తున్నారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఈ పనులకే ఎక్కువ సమయంపోతుంది.పాఠాలు చెప్పడం తగ్గిపోతోంది. చాలా చోట్ల సిగ్నల్ సరిగా లేకపోవడం, ఇంటర్నెట్ పనిచేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందిపడుతున్నారు.దీంతోఅధిక సమయం వృధా అవుతుంది. ప్రభుత్వం డివైసెస్ సరఫరా చేయకుండానే ఉపాధ్యాయులచే ఆన్‌లైన్ పనులు చేయిస్తున్నారు. స్కూల్‌లో అధికసమయం ఆన్‌లైన్ పనుల కొరకే సరిపోతున్నది.ఉపాధ్యాయులు బోధనపై సమయాన్ని సద్వినియోగం చేయాలంటే ఈఆన్‌లైన్‌పనులూ తగ్గించాలి.స్కూళ్లలో ఆన్‌లైన్ పనులుచేయడానికి బోధనేతర సిబ్బందిని కేటాయించాలి.ప్రభుత్వం ఉపాధ్యాయులమీద పనిఒత్తిడి తగ్గించడానికి ప్రత్యామ్నాయ మార్గాలనుఅన్వేషించాలి.గ్రామ,వార్డు సచివాలయం ఉద్యోగులను ఉపయోగించుకోవాలి. ●

# రుణమాఫీతో రైతన్న ఇంట సంబురాలు


**బోరెడ్డి అయోధ్యరెడ్డి**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాన్ని ప్రకటించింది. ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని ప్రకటించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఇటీవల పార్లమెంట్ ఎన్నికలలో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ అంశాన్ని ప్రచారం చేశారు. ఆగస్టు 15వ తేదీలోపు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఘంటాపథంగా ప్రకటించారు. దీనిని ఓర్చుకోలేక కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ చేస్తే తన పదవికి రాజీనామాచేస్తానని హరీష్‌రావు సవాల్ విసిరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ చేస్తామని రాజీనామాతో రెడీగా ఉండాలని ముఖ్యమంత్రి ప్రతిసవాల్ విసరడంతో రాష్ట్రంలో ఈ అంశం రాజకీయ సవాళ్ల ప్రతిసవాళ్లకు వేదికైంది. కాంగ్రెస్‌పార్టీ అలవిగాని, అమలు చేయలేని మితిమీరిన వాగ్దానాలు చేశారని బిజెపి, బిఆర్‌ఎస్‌లు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశాయి. ఈ 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయడం అసాధ్యమని ప్రకటించాయి. రుణమాఫీకి డబ్బులెక్కడి నుంచి తెస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో అన్నింటికన్నా పెద్దది రుణమాఫీ అంశమే. ఇదే ప్రజలను ప్రముఖంగా ఆకర్షించింది. ఎన్ని కష్టాలెదురైనా, ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఇచ్చిన మాటపై నిలబడి రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి ముందడుగు వేశారు. అన్నం పెట్టేరైతన్నను ఆదుకోకపోతే తాను పదవిలో ఉండటం అనవసరమని ముఖ్యమంత్రి తలపోశారు. ప్రభుత్వానికి ఉన్న వనరులను, మార్గాలను సమీకరించి అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే రైతులకు రూ.31వేల కోట్లు రుణమాఫీ చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశంగా ప్రజలంతా భావిస్తున్నారు. 2008 సంవత్సరంలో మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో మూడు కోట్ల మంది చిన్న రైతులకు రూ.65వేల కోట్లు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2019లో మహారాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిభా ఫూలే శేట్‌కార్ ఖర్జ్ యోజనపేరుతో రూ.2 లక్షలవరకు రైతు రుణమాఫీ చేసింది. ఇందుకోసమై రూ.20వేల కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. 2014లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు రూ.51వేల వరకు రుణమాఫీ చేసింది. మహారాష్ట్రతో పోలిస్తే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ చాలా తక్కువ. అయినప్పటికీ మహారాష్ట్ర కన్నా 11వేల కోట్లు ఎక్కువగా మన రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలిచింది. రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకున్నది. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఆగస్టు 15 కన్నా నెల ముందుగానే రైతు ఖాతాల్లో జులై 18వ తేదీన మొదటి విడతగా 11.5 లక్షల మంది రైతు బ్యాంకుఖాతాల్లో రూ. 6800 కోట్లు జమ చేస్తున్నది. ఇది లక్ష రూపాయల వరకు రుణం ఉన్న రైతులకు వర్తిస్తుంది. ఆతర్వాత రెండు విడతలుగా మిగతా వారికి సైతం



రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అధికారంలో ఉన్నవారు ప్రజాధనానికి కాపలాగా ఉండాలి. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడాలి. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైనవారు, నిజమైన రైతులు, అల్పాదాయ వర్గాల వారికి రుణమాఫీ చేయాలని భావించింది. అదే గత ప్రభుత్వం ధనవంతులు, రాజకీయ నాయకులు, వందల ఎకరాలు ఉన్నవారికి విచ్చలవిడిగా పప్పుబెల్లాలు మాదిరిగా విలువైన ప్రజాధనాన్ని పంచిపెట్టి దుర్వినియోగం చేసింది. దీనితో వేలకోట్ల డబ్బు అనర్హుల చేతుల్లోకి వెళ్లింది.అందుకే ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపైసాను అర్హులైన పేదలకే పంచి సద్వినియోగం చేయాలని నిర్ణయించింది.అందుకేమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, మేయర్లు, జిల్లాపరిషత్ ఛైర్మన్లు, సివిల్ సర్వీసెస్‌లో ఉన్న వారికి రుణమాఫీ వర్తింపచేయవద్దని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారు. భూమి పాసుబుక్‌పై రుణం ఉన్న ప్రతికుటుంబానికి రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ వర్తిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేస్తామని కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లుగా ఆయన స్పష్టంచేశారు. రేషన్ కార్డు నిబంధనపై ప్రతిపక్షాలు రైతులలో అనవసర భయాందోళన రేకెత్తించాలని చూశాయి. రేషన్‌కార్డు లేని రైతులకు రుణమాఫీ వర్తించదంటూ ప్రచారం చేశాయి. ముఖ్యమంత్రి ప్రకటనతో ఈ అనుమానానికి తెరపడింది. రేషన్‌కార్డులు లేని 6.30 లక్షల మందికి రుణాలున్నాయని, వారికి రుణమాఫీ వర్తిస్తుందని రేషన్‌కార్డు లేనంతమాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వమని ముఖ్యమంత్రి రైతులకు భరోసా ఇచ్చారు. కెసిఆర్ నాలుగున్నరేళ్ల రుణమాఫీ ఆలస్యం చేయడంతో రూ.లక్షకు 60వేలరూపాయలు రైతునెత్తిపై మిత్తి పడింది. రైతు రూ.60 వేలు రుణం తీసుకుంటే యేటా రెన్యువల్ చేసుకొని రైతులకు మిత్తితోకలిపి రూ.లక్షన్నర భారం పడింది. పంట రుణాలను యేడాదిలోపు చెల్లిస్తే నాలుగుశాతం వడ్డీ పడుతుంది. చెల్లించకపోతే ఈ వడ్డీ 14 శాతానికి పెరిగిపోతుంది. ప్రతి ఆరునెలలకు వడ్డీని లెక్కించడంతో, రైతులకు రుణం తలకు మించినభారంగా మారిపోయింది.ఒకవేళ కెసిఆర్ రూ. లక్ష మాఫీ చేశారంటే దానిలో రూ.60 వేలు బ్యాంకులకు వడ్డీ కింద పోతుండగా రైతు చేతికి వచ్చింది కేవలం రూ.40వేలు మాత్రమే. పేరుకు రూ.లక్ష రుణమాఫీ చెప్పినప్పటికీ రైతుకు దక్కింది రూ.40వేలు మాత్రమే. ఈ రుణమాఫీ కారణంగా బ్యాంకులకు అధికంగా లబ్ధి చేకూరింది తప్ప రైతులకు దక్కింది ఎంత? దీనిని కెసిఆర్ సమాధానం చెప్పాలి. 2023 జూన్ నాటికి తెలంగాణ రైతులఅప్పు రూ.1,12,492 కోట్లుగా ఉన్నదని కేంద్ర ఆర్థికశాఖసహాయ మంత్రి రాజ్యసభలో చెప్పారు. తెలంగాణ రైతులపై తలసరి అప్పు రూ.1,52,665గా ఉన్నట్లు ఆయన తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులపై వడ్డీభారం పడకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నది. గతంలో 2018లో అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ యేడాదికి రూ.25వేల చొప్పున నాలుగేళ్లపాటు రుణమాఫీ చేయడంతో రైతులు బ్యాంకులవద్ద డిఫాల్టర్లుగా మారారు.దీనితో రైతులకు కొత్తగా అప్పు పుట్టక నానాఅవస్థలు పడ్డారు.ఈ బాధలు తప్పించడానికి రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయడానికి ఎంత కష్టమైన ఆర్థిక వనరులను సమకూర్చుకుని ప్రభుత్వం ఒకేవిడత రుణమాఫీచేసింది. తాము నమ్మిఓట్లువేసిన ప్రభుత్వం తమఆశలను నెరవేర్చిందని,ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని రేవంతన్న రైతు బాంధవుడిగామారాడని రైతులుపండుగ చేసుకుంటున్నారు. ●

గుంటూరు వార్త



# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పాలన



సోమవారం అసెంబ్లీ కమిటీ హాలులో ఎన్డీయే సభ్యుల సమావేశంలో సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**-గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలన్నీ నాశనం**
**-సవాళ్లున్నా..పరిష్కరించుకుంటూ సంక్షేమం, అభివృద్ధి వైపు పయనం**
**-ఎన్డీయే పక్షాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో సిఎం చంద్రబాబు**

అమరావతి, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి: అసెంబ్లీలో చర్చించే అంశాలు, ప్రజా సమస్యలు, 'కూటమి' ప్రభుత్వ నిర్ణయాలు, ఫలితాలు, ఎమ్మెల్యేల బాధ్యత, పనితీరు వంటి అంశాలపై





'కూటమి' ప్రజా ప్రతినిధులకు సిఎం చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారు. సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే పక్షాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ప్రజలు మనపై ఎంతో నమ్మకం పెట్టుకుని అధికారం మన చేతిలో పెట్టారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని మనం నిలబెట్టేలా పాలన అందించాలని, ఆవిధంగా నడుచుకోవాలన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తిగా నాశనం చేసిందని, ఆర్థికశాఖ పరిస్థితి అత్యంత దారుణంగా ఉందన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి ఉండి ఉండదన్నారు. కనీసం అత్యవసర పనులకు కూడా నిధులు ఖర్చుచేయలేని పరిస్థితికి ఖజానాను తీసుకెళ్లారన్నారు. గత ప్రభుత్వ అసమర్థ, విధ్వంస నాయకత్వం కింద అధికారులు గాడి తప్పారని, వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని అన్నారు. మన ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు, సమస్యలున్నాయని, అవన్నీ పరిష్కరించుకుంటూ సంక్షేమం, అభివృద్ధి అందించాలని అన్నారు. నాడు ప్రజాస్వామ్యం అనేది లేకుండా పాలన చేశారని, పవన్‌కళ్యాణ్ విశాఖ వెళితే అక్కడ అడ్డుకున్నారని అన్నారు. అక్రమంగా నన్ను జైల్లోపెట్టిన సందర్భంలో పరామర్శకు వస్తుంటే కూడా అడ్డుకున్నారని సిఎం చంద్రబాబు గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతగా నాడు ఎక్కడికి వెళితే అక్కడ ఆటంకాలు సృష్టించారని అన్నారు. తాను ఎక్కడికి వెళితే అక్కడ ఆపారని, 5 ఏళ్లు జగన్ ప్రభుత్వం చేయని అరాచకం అంటూ లేదన్నారు. అయినా నాడు జగన్ చేసినట్టు మనం చేయకూడదని, వాళ్లు రాష్ట్రాన్ని దోచుకోవటానికి వచ్చారని, దోచుకున్నారని, వెళ్లిపోయారన్నారు. మనం రాష్ట్రాన్ని నిలబెట్టటానికి ప్రజలకు మంచి చేయటానికి వచ్చామని అన్నారు.

మరిన్ని వివరాలు మెయిన్‌లో ...

## జిఎంసి నూతన కమీషనర్‌గా దినేష్‌కుమార్

గుంటూరు నగరపాలక సంస్థ,జూలై 22,ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ నూతన కమీషనర్‌గా 2017ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కొత్తమాసు దినేష్‌కుమార్ నియమితులయ్యారు.



రాష్ట్రవ్యాప్తంగా 60కి పైగా ఐఏఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేసింది.ఈ నేపథ్యంలో దినేష్‌కుమార్ గుంటూరు కమీషనర్‌గా నియమితులైయ్యారు.ఒకటి రెండు రోజుల్లో ఆయన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.2017సివిల్ పరీక్షా ఫలితాల్లో దేశవ్యాప్తంగా ఐఏఎస్ అభ్యర్థుల్లో కొత్తమాసు దినేష్‌కుమార్ 6వ ర్యాంకు సాధించి అతు్యత్తమ ప్రతిభా పాటవాలను సొంతం చేసుకున్నారు.ఎన్ఐటి వరంగల్‌లో మెకానికల్ ఇంజనీర్ కోర్సును పూర్తిచేశారు.ఇలాంటి ప్రతిభావంతులు గుంటూరు నగరానికి కమీషనర్‌గా రావడం నిజంగా నగర ప్రజానీకానికి ఎంతో అదృష్టం,తెనాలి సబ్ కలెక్టర్‌గా,రాజమండ్రి మున్సిపల్ కమీషనర్‌గా దినేష్‌కుమార్ పనిచేశారు.మున్సిపల్ పరిపాలనలో ఆయనకు మంచి అనుభవం ఉండడంతో నగరాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడం ఆయనకు పెద్ద పని కాదని పలువురు విశ్వసిస్తున్నారు.

## గుంటూరు అభివృద్ధిలో ఘన 'కీర్తి' చేకూరి బదిలీ

గుంటూరు నగరపాలక సంస్థ,జూలై 22,ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ కమీషనర్‌గా దాదాపురెండు సంవత్సరాల 10రోజులపాటు పనిచేసిన కీర్తి చేకూరి భారీ సంఖ్యలో ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా బదిలీ అయ్యారు.ఈ రెండు సంవత్సరాల కాలంలో తనదైన శైలిలో పరిపాలన పటిమతో గుంటూరు నగరాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారు.ఎలాంటి పక్షపాత ధోరణికి వెళ్ళకుండా రాజకీయాలకు అతీతంగా అందర్ని సమన్వయ పరచుకుంటూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్ళారు.



అధ్వాన్న పారిశుద్ధ్యం పై కొద్ది రోజుల క్రితం ముఖ్య మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేశారు.గుంటూరు నగరంలో నెలరోజులపాటు పారిశుద్ధ్యాన్ని పూర్తిస్థాయిలో యుద్ధప్రాతిపదికపై దారిలో పెట్టడానికి పిన్‌పాయింట్ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి అమల్లోకి తెచ్చారు.కార్పొరేటర్ల సమస్యలను తెలుసుకోవడానికి వారంలో ఒకరోజును కార్పొరేటర్ల గ్రీవెన్స్ డే ను నిర్వహించి రాష్ట్ర మున్సిపల్ చరిత్రలోనే నగర కమీషనర్‌గా కీర్తి చేకూరి చెరగని ముద్రవేశారు.సుదీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలు పరిష్కారం కొరకు కృషిచేశారు.12ఏళ్ళుగా పట్టించుకోని నంది వెలుగురోడ్డు,పెద్దపలకలూరు రోడ్డులను జిఎంసీ తరుపున పూర్తిస్థాయి చర్యలు చేపట్టారు.అతి తక్కువ సమయంలోనే ఏటి అగ్రహారం రోడ్డు విస్తరణపూర్తి,రోడ్డు మాత్రమే పెండింగ్,అందుకు నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది.అతి తక్కువకాలంలోనే 20పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు ఆరోగ్య కేంద్రాలను మరింత దగ్గర చేశారు.మూసేసి ఉన్న గాంధీపార్కు పునరుద్దరణ,కాలనీల్లో పార్కుల అభివృద్ధికి పెద్దపీట వేశారు.

## వారంలోగా పంట కాల్వలు, మురుగు కాల్వల ప్రక్షాళన

### -తెనాలి సబ్‌కలెక్టర్ ప్రకర్‌జైన్

తెనాలి, జులై 22, (ప్రభాతవార్త): అల్పపీడనం కారణంగా గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తెనాలి డివిజన్‌లోని పంట పొలాలు నీట మునిగిన క్రమంలో పంట కాల్వలను, మురుగు కాల్వలను



త్వరిత గతిన ప్రక్షాళన చేసే కార్యచరణ రూపు దిద్దుకున్న క్రమంలో సోమవారం సబ్ కలెక్టర్ ప్రకర్‌జైన్ పూడికతీత పనులను పరిశీలించి వారంలోగా మురుగు కాల్వలను, పంట కాల్వలను ప్రక్షాళన చేస్తామన్నారు. మండలంలోని చినరావూరు మురుగు కాల్వల, పెదరావూరు, పెరవలి కాలువ, జంపని కాలువ, బుర్రిపాలెం పోయకాలువలను సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈక్రమంలో ఆ ప్రాంతంలోని పలువురు రైతులు మురుగు కాల్వల్లో పూడిక తీత పనులు సకాలంలో చేయకపోవడం వల్ల తూటికాడ, గుర్రపుడెక్క పేరుకుపోయిందని, తద్వారా పొలాల్లో నీరు బయటకు వెళ్ళని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్ ప్రకర్‌జైన్ మాట్లాడుతూ తెనాలి డివిజన్‌లోని ఎనిమిది మండలాల్లోను పంట కాల్వలు, మురుగు కాల్వల పూడిక తీత పనులను ఇరిగేషన్, మురుగు నీటిశాఖ సమన్వయంతో పూర్తి చేస్తారని తెలిపారు. అర్బన్ ప్రాంతంలో పురపాలక సంఘం ద్వారా పాటికాల్వ, పొలిమేర కాలువలను ప్రక్షాళన చేయడం జరుగుతుందన్నారు. సబ్ కలెక్టర్ వెంట మండల తహాశీల్దార్ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయాధికారి ప్రేమ్‌సాగర్, డ్రైనేజీ విభాగం మండల అధికారి రాంబాబు, ఇరిగేషన్‌శాఖ సిబ్బంది నీలవేణి, కోకిల, గోపినాథ్ తదితరులున్నారు.

## చిలకలూరిపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దటమే లక్ష్యం : ప్రత్తిపాటి

### ఓయాసిస్ 'నారీగళం' సభలో మహిళలకు చీరలు పంపిణీ

చిలకలూరిపేట,జులై22,ప్రభాతవార్త: రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా చిలకలూరిపేటను తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మాజీమంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా అదే స్ఫూర్తితో పనిచేయడం వల్లనే ఈ రోజు చిలకలూరిపేటలో అభివృద్ధి ఈ స్థాయిలో నిలబెట్టగలిగామన్నారు. ఆ కృషికి గుర్తింపుగా, వైకాపా హయంలో జరిగిన వైఫల్యాలకు చెంపపెట్టుగానే చిలకలూరిపేట నియోజకవర్గ చరిత్రలో గుర్తుండిపోయేలా ప్రజలు తీర్పునిచ్చారని ప్రత్తిపాటి అన్నారు.మరీ ముఖ్యంగా మహిళలు తెలుగుదేశం పార్టీ కూటమికి అఖండ విజయం అందించారని అన్నారు. ఆదివారం రాత్రి చిలకలూరిపేట పండరీపురంలోని కెజె ఆసుపత్రిలో ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నారీగళం పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో నిరుపేదలకు ఆర్థిక సహాయం, మహిళలకు చీరల పంపిణీ చేశారు. అదే విధంగా పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మరో కార్యక్రమానికి కూడా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మహిళలకు చీరలు, వృద్ధులకు, వికలాంగులకు ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ అభివృద్ధి అంటే చంద్రబాబు అని అందుకు తమ నియోజకవర్గమే ఉదాహరణ అని అన్నారు. గతంలో రాజకీయాలకు అతీతంగా అనేక కార్యక్రమాలు చేశామని, లేకుంటే చిలకలూరిపేట కుప్పం స్థాయిలో అభివృద్ధి చెందేది కాదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో తీసుకువచ్చిన అనేక ప్రాజెక్టులు, కార్యక్రమాలు వైసిపి ప్రభుత్వ



హయంలో ఆగిపోయాయని, ఇప్పుడు వాటిని పూర్తిచేసి ఎలాంటి లోటు లేకుండా చూస్తామని తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు బాగు చేసుకుంటే అన్ని వచ్చినట్లేనని అన్నారు. తమ ప్రభుత్వం ఎప్పుడున్నా ఎస్సీ, ఎస్టీ,బీసి,మైనారిటిలకు చెందిన వెయ్యిమంది పిల్లలకు చదువుకునేలా వసతిగృహాలు తెచ్చామన్నారు. అన్ని కులాలకు ఉపయోగపడేలా అన్నింటిని తీసుకొచ్చామని వెల్లడించారు.దాతలు ముందుకొస్తే కందిమళ్ల జయమ్మ పేదలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. ఆమె ఎమ్మెల్యేగా ఉన్నప్పుడుకూడా ప్రజలకోసం అనేక పనులు చేశారని తెలిపారు. అనేక వైద్యశిబిరాలు నిర్వహించడంతో పాటు ఎంతో మందికి వైద్యసేవలు అందించారని అన్నారు. ఇప్పుడు తిరిగి ఒయాసిస్ సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. 11మంది సభ్యులున్న ఒయాసిస్ సంస్థను 175మందికి తెచ్చారని అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాలలో ముందున్న ఆ సంస్థకు రాష్ట్ర,జాతీయ స్థాయి అవార్డు కూడా అందుకున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా ఇలా సామాజిక సేవ చేసే సంస్థలు అంటే చాలా ఇష్టమని, ప్రజా భాగస్వామ్యం ఉన్న కార్యక్రమాలను ఆయన ఎప్పుడూ ప్రోత్సహిస్తారన్నారు. ఒయాసిస్ సంస్థ ఇంకా బాగా ముందుకు నడవాలని జయమ్మ ఏ విధంగా అయితే ఢిల్లీలో ఆవార్డు పొందారో అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఆ సంస్థ నుంచి పేరొందిన సంస్థగా రూపొందాలని ఆకాంక్షించారు. ఒయాసిస్ కార్యదర్శి కరణం విజయలక్ష్మి, డైరక్టర్లు కోలా విజయలక్ష్మి, శైలజ, శివకుమారి,సుబ్బాయమ్మ, రాజేశ్వరి, కందిమళ్ల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సోమవారం రాత్రి సిఎం చంద్రబాబును ఉండవల్లిలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)



సోమవారం టిడిపి కేంద్రకార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి

## కోర్టు ఆర్డర్లతో విధుల్లోకి ఉద్యోగులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 22,ప్రభాతవార్త : వర్సిటీలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన పలువురు ఉద్యోగులు 62ఏళ్ళ వయస్సు పెంపు జీవోను తమకు కూడా వర్తింపచేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయించుకొని అన్ని శాఖల్లో ఉద్యోగుల మాదిరిగానే తమకు కూడా ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలని కోరారు.కోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వులు ప్రభుత్వం నుంచి వచ్చిన అనుమతి పరిగణనలోనికి తీసుకొని యూనివర్సిటీ ఇన్‌చార్జ్ విసి ప్రొఫెసర్ కె.గంగాధర్‌రావు కోర్టు ఆర్డర్‌ను ఇంప్లిమెంట్ చేశారు.తద్వారా 18మంది విశ్రాంత ఉద్యోగులు సోమవారం తిరిగి విధుల్లోకి చేరారు.ఉద్యోగ విరమణ వయస్సు అంశాల్లో వీరు కోర్టుకు వెళ్ళిన సంగతి తెలిసిందే.వీరిపట్ల ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి కోర్టు ఆర్డర్లో ఎవరైతే ఉన్నారో వారిని కొనసాగించాలని ఆదేశించడంతో ఇన్‌చార్జి విసి ప్రొఫెసర్ గంగాధర్‌రావు ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా ఉద్యోగుల రాష్ట్ర ప్రభుత్వానికి,విసి గంగాధర్‌రావుకు ధన్యవాదాలు తెలియజేసి సోమవారం విధుల్లో చేరారు.

## అసెంబ్లీకి రాకుండా ఉండాలనే జగన్ ధర్నా

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

గుంటూరు క్రైమ్,జూలై 22,ప్రభాతవార్త : జగన్‌రెడ్డి ఐదేళ్ళ విధ్వంసకర,భయానక పరిపాలన చూసిన జనం మొన్నటి ఎన్నికల్లో చావుదెబ్బ కొట్టడంతో రాజకీయ అరణ్యవాసంలో చిక్కుకొని దిక్కుతోచని స్థితిలో అబద్దాలు,ధర్నాలతో ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక



కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ అగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలి,ప్రభుత్వాన్ని రద్దుచేయాలంటూ ఢిల్లీలో ధర్నాలు చేస్తానని జగన్ ప్రకటించడం విడ్డూరంగా ఉందని,అసెంబ్లీ సమావేశాలు ఎగొట్టడానికే ఈ దిక్కుమాలిన ధర్నాలకు తెర తీశారని మండిపడ్డారు.కొత్త ప్రభుత్వం ఏర్పడి 60రోజులు కూడా గడవక ముందే రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని రాష్ట్రపతి పాలన విధించాలని ఢిల్లీలో జగన్ ధర్నాలు చేస్తానని ప్రకటించడం చూసూ్తంటే అసలు ఆయన మనిషేనా అనే అనుమానం కలగకమానదన్నారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక రాష్ట్రంలో 36 రాజకీయ హత్యలు జరిగాయంటూ నోటికొచ్చిన అంకెలతో అబద్దాలు చెబుతూప్రజలను తప్పుదారి పట్టిస్తున్న జగన్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రాజకీయ హత్యలు అంటూ ప్రభుత్వానికి ఆపాదిస్తున్న జగన్‌కి నిజంగా చిత్తశుద్ధి,ధైర్యం ఉంటే అసెంబ్లీలో శాంతిభద్రతపై ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న శ్వేతపత్రంపై చర్చలో పాల్గొనాలని సవాల్ విసిరారు.అబద్దాలు ప్రచారం చేసి రాజకీయంగా బతకడానికి అలవాటు పడిన జగన్‌రెడ్డికి జనం గోరికట్టినా బుద్ధిరావడం లేదని ధ్వజమెత్తారు.

## వైరల్ ఇన్‌ఫెక్షన్ల ద్వారానే సీజనల్,శ్వాసకోశ వ్యాధులు

గుంటూరు కల్చరల్,జూలై 22,ప్రభాతవార్త : ఈ సీజన్‌లోనే దగ్గు,జలుబు,శ్వాసకోశ వ్యాధులు రావడం సహజమని వీటికోసం అనవసరంగా యాంటీబయాటిక్స్ వాడి మనలో ఉన్న వ్యాధి నిరోధకశక్తిని తగ్గించుకోవద్దని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో డాక్టర్ వెంకట కళ్యాణ్ అన్నారు.ఇలాంటి వ్యాధుల పట్ల అతిభయం అవసరంలేదని రెండు రోజులు వేచిచూసి తగ్గకపోతే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.ప్రతిదానికి మందుల షాపుల మీద ఆధారపడవద్దని,ఏ ల్యాబ్‌కి పడితే ఆ ల్యాబ్‌కి వెళ్ళవద్దని సమస్యలున్నప్పటికీ నార్మల్ రిపోర్టులు ఇస్తున్న ల్యాబ్‌ల పట్ల తక్కువ ధరలకే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తామంటున్న ల్యాబ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎన్.ఎ.బి.ఎల్ సర్టిఫికేషన్ ఉన్న ల్యాబ్‌లను సంప్రదించాలన్నారు.సభకు హాజరైనవారు అడిగిన ప్రశ్నలను నివృత్తిచేశారు.అనంతరం డాక్టర్ కళ్యాణ్‌ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.సభలో సంస్థ సీనియర్ సభ్యులు పాములరెడ్డి,చలమారెడ్డి, భావన్నారాయణ, సదాశివం,సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

## ఏఎన్‌యు నూతన రెక్టార్‌గా ప్రొఫెసర్ రత్న షీలా మణి

### --రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ సింహాచలం --దూరవిద్య డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు
### --వర్సిటీలో పలు పాలనా పదవులు భర్తీచేసిన విసి ప్రొఫెసర్ గంగాధరరావు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 22,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పాలనపరమైన పదవులను ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు సోమవారం భర్తీచేశారు.ఈ పదవులకు ఇన్‌చార్జ్ హోదాలో తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆయా పదవుల్లో వీరు కొనసాగుతారని పేర్కొన్నారు.వీటిల్లో రెక్టార్‌గా ప్రొఫెసర్ కె.రత్నషీలామణి,రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ జి.సింహాచలం,దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు,ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ గా డాక్టర్ కృష్ణసత్య ,పీజీ పరీక్షల కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు, దూరవిద్య కేంద్రం పరీక్షలకు కోఆర్డినేటర్ గా ప్రొఫెసర్‌గా డి.రామ



చంద్రన్, రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ సుధాకర్,సిడిసి డీన్ గా ప్రొఫెసర్ వి.రవికుమార్,బాబు జగ్జీవన్‌రామ్ చైర్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ రత్నాకర్,యుజిసి కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు,దూరవిద్య కేంద్రం స్టడీ సెంటర్ల కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ లింగరాజు లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా పదవులు పొందిన అధికారులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి,వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు.విధి నిర్వహణలో వర్సిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామని వర్సిటీ పురోభివృద్ధిలో భాగస్వాములు గా నిలుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 22,ప్రభాతవార్త : వర్సిటీలోని హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం ఇన్‌చార్జ్ విసి ప్రొఫెసర్ కె.గంగాధర్‌రావును కలసి వినతిపత్రం అందజేశారు.హాస్టల్ మెస్ నుండి భోజనం అక్రమంగా బయటకు వెళ్తుందని,ప్రతినెల మెస్ బిల్ ఆడిట్,బిల్ జనరేషన్ చేయించాలని,రెసిడెన్షియల్ వార్డెన్స్ రెగ్యులర్‌గా హాస్టల్లోనే ఉండేలా చూడాలని హాస్టల్స్‌లో వర్షం నీరు లీకై గోడలకు కరెంటు ఎర్త్ వస్తుందని,హాస్టల్ అడ్మిషన్ డిపాజిట్ అమౌంట్ తగ్గించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## జీవితాంతం ప్రజాగొంతుకై కవిత్వం రాసిన "అడిగొపుల"

గుంటూరు కల్చరల్,జూలై 22,ప్రభాతవార్త : సామాజిక,రాజకీయ స్పృహతో శిఖరాగ్రమైన చైతన్యంతో కవితాగాఢతతో,లోచూపుతో ,అపురూపమైన భావజాలంతో,సమయస్ఫూర్తితో రసాత్మకంగా కవిత్వం వెలువరించిన అడిగొపుల వెంకటరత్నం సాహిత్యలోకంలో చిరంజీవిగా ఉంటారని ఆయన అక్షరం మనిషితనంతో ప్రపంచాన్ని పలకరిస్తూనే ఉంటుందని అవగాహన సంస్థ సంస్థ సభ్యులు నివాళులర్పించారు.ఆయన కలం నుండి 28కవితా సంపుటాలు వెలువడ్డాయని వాటిల్లో సూరోదయం నుండి నిలువెత్తు సంతకం వరకు ప్రతి కవితా సంపుటి జనపక్ష వైఖరీతో,ప్రజాగొంతుకను వినిపిస్తూ తెలుగుసాహిత్య చరిత్రలోరెపరెప లాడుతూనే ఉంటాయని అడిగొపుల అమరుడని ఆయన ఆవిష్కరించిన భావశిల్పాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.

july 23MN 6 PG-GNT.qxd:july 23MN 6 PG-GNT.qxd 01/01/01 7:17 AM Page 1



## గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ కమీషనర్‌గా చిలకలూరిపేటకు చెందిన ఐఏఎస్ మైలవరపు కృష్ణతేజ బాధ్యతల స్వీకారం

చిలకలూరిపేట,జూలై22,(ప్రభాతవార్త): చిలకలూరిపేట పట్టణానికి చెందిన ఐఏఎస్ అధికారి మైలవరపు వెంకట కృష్ణతేజ కేరళ రాష్ట్ర కేడర్‌లో ఐఏఎస్ అధికారిగా ఎంపిక కాబడి 8 సంవత్సరాలపాటు కేరళ రాష్ట్రంలో వివిధ హోదాలలో పనిచేసి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. కేరళ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ యండీగా పనిచేసిన సమయంలో టూరిజం అభివృద్ధికి ఎంతో కృషిచేసి దేశంలోనే పేరుగడించారు. త్రిసూర్ కలెక్టర్‌గా పనిచేస్తున్న కృష్ణతేజను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృష్ణతేజను ఆంధ్రాకు కేటాయించ వలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కూడా తనకు కేటాయించిన శాఖలలో



పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం కోసం కష్టపడి పనిచేసే యువ ఐఏఎస్ అధికారి కృష్ణతేజ కావాలని కోరడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని అడగటంతో కృష్ణతేజను ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించడం జరిగింది. కాగా సోమవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ కమీషనర్‌గా మైలవరపు కృష్ణతేజ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కృష్ణతేజ తల్లిదండ్రులు మైలవరపు వెంకట శివానందకుమార్ దంపతులు పాల్గొన్నారు. కృష్ణతేజ ఈ శాఖలకు కమీషనర్‌గా రావడం పట్ల చిలకలూరిపేట ప్రాంత ప్రజలు అభినందనలు తెలియచేస్తున్నారు. రాష్ట్రంలోనే గ్రామాలను, పంచాయితీలను అభివృద్ధి చేయడంలో తనదైన శైలిని ప్రదర్శించి ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సారధ్యంలో తీర్చిదిద్దుతారని ప్రజలు ఆశిస్తున్నారు.

## మంచినీటి చెరువుల చుట్టూతా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి : గిరిజన సంఘాల నాయకులు

చిలకలూరిపేట,జూలై22,(ప్రభాతవార్త): చిలకలూరిపేట పట్టణ ప్రజలకు మంచినీరు అందించే రెండు చెరువులకు చుట్టూ ప్రమాదాలు జరుగకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు మున్సిపల్ కమీషనర్ మల్లిన గోవిందరావును సోమవారం ఆయన ఛాంబర్‌లో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ నెల17వ తేదిన పాతమంచినీటి చెరువులో పట్టణంలోని చెందిన



సుగాలికాలనీకి హనుమానాయక్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించిన సంగతి విదితమే. చెరువుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఉన్నట్లయితే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని వారు కమీషనర్‌కు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కూడా కొన్ని సంఘటనలు జరిగాయని, అప్పటినుంచి ఆ రెండు చెరువులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయమని గతంలో కూడా కోరడం జరిగిందని అన్నారు. ఫెన్సింగ్ ఏర్పాటుచేసే కాలానికి ముందు వెంటనే కాపలాదారులను నియమించాలని వారు కోరారు. ఇదే విషయాన్ని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి కూడా తీసుకువెళ్తున్నట్లు ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీనునాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కుంభా నాగేశ్వరరావు, సంఘ నాయకులు బి చినినాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, డి రాంబాబు నాయక్, యం వెంకటేష్ నాయక్, యంఆర్‌పిఎస్ పట్టణ అధ్యక్షులు సలికినీడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'పండ్ల తోటల పెంపకంతో రైతులకు అధిక ఆదాయం'

యడ్లపాడు, జూలై 22, (ప్రభాతవార్త) : రైతులు దీర్ఘకాలిక ఆదాయ వనరులు పెంపొందించుకొనే భాగంగా పండ్లతోటలు పెంపకంపై ఆశక్తి చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీని వలన సీజనల్ పంటలతోపాటు



పండ్లతోటలు, ఉద్యానవన పంటలను సాగుచేసు కోవాలని మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండవీడు గ్రామంలో సెరికల్చర్ మరియు పండ్ల తోటల పెంపకంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సెరికల్చర్ అధికారులు రైతులకు సెరికల్చర్ మరియు పండ్ల తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మల్బరీ తోటలు మరియు ఉద్యాన తోటలు ఎలా పెంచుకోవాలి అనే వాటిపై రైతులకు అవగాహన కలుగజేశారు.

## 'ప్రకృతి వ్యవసాయం చేద్దాం.. నిరంతరం ఆదాయం పొందుదాం'

యడ్లపాడు, జూలై 22, (ప్రభాతవార్త) :మండల పరిధిలోని చెంఘీస్‌ఖాన్‌పేట గ్రామంలో డిపిఎం కె అమలకుమారి సోమవారం పర్యటించారు. గ్రామంలో సాగు అవుతున్న పంటలను పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్తిలో అంతర పంటల విధానం పాటించడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చుతగ్గి నిరంతర ఆదాయం పెరుగుతుందన్నారు. సొలుకి సొలుకి మధ్య బెండ, గోరు చిక్కుడు, అనుములు, పెసర, సజ్జ, కంది వంటి అంతర పంటలు వేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న రైతు జి జ్యోతి పొలంను పరిశీలించారు. ప్రత్తిలో వేసిన అంతర పంటలను చూశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారుల స్పందన: తొలగిస్తున్న మురుగు

యడ్లపాడు, జూలై 22, (ప్రభాతవార్త) : యడ్లపాడు గ్రామంలోని తహశీల్దార్ కార్యాలయం కూడలి వద్ద ఉన్న మురుగు కాల్వలు గతం నుండి లేకపోవటం అక్కడ చెత్తా చెదారం పేరుకు పోయి పారిశుధ్యం



నెలకొనటం ఈ ప్రాంతములో అన్ని ప్రభుత్వ రంగ కార్యాలయాలు ఒకేచోట ఉండటంతో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చే మండల వాసులు వస్తుంటారు. నిత్యం దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను స్థానికులు పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకుపోవటంతో అధికారులు స్పందించి జేసిబితో రోడ్డుకు ఇరువైపులా మురుగుకాలువల్లో పూడిక తీసేకార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కాల్వలో మురుగునీరు నిలబడకుండా చేశారు. పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకున్నారు. పనులను పంచాయితీ ఆధికారి అంకిరెడ్డి శశికళ పర్యవేక్షించారు.

## ఘనంగా జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం

రెంటచింతల, జూలై 22 (ప్రభాతవార్త)ః జాతీయ జెండా అంటే అదో గర్వం.. త్రివర్ణ పతాకం అంటే బాధ్యతని పలువురు వక్తలు చెప్పారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ నేషనల్ ఫ్లాగ్ అనగానే ప్రతి ఒక్క భారతీయుడిలో ఒక రకమైన భావన కలుగుతుంది. అది భక్తి, శ్రద్ధ, నిబద్ధత, బాధ్యతతో కూడిన ఫీలింగ్. దేశాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసేందుకు ప్రతి ఒక్కరిని ఒక్క



తాటిపైకి తెచ్చింది ఆ త్రివర్ణ పతాకం. ఈ మూడు రంగుల జెండాను స్వీకరించిన రోజు జూలై 22 అని గుర్తు చేశారు. 1947 జూలై 22న త్రివర్ణ పతాకాన్ని భారత జాతీయ జెండాగా ఆమోదించారు. 15 ఆగస్టు 1947, 26 జనవరి 1950 మధ్య భారతదేశ డొమినియన్ జాతీయ జెండాగా.. ఆ తర్వాత రిపబ్లిక్ ఆఫ్ ఇండియా జాతీయ జెండాగా పనిచేసింది. 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు ఇది స్వతంత్ర గణతంత్రానికి జాతీయ జెండాగా ప్రకటించబడింది. త్రివర్ణ పతాకాన్ని పింగళి వెంకయ్య రూపొందించారు. భారత జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని దేశభక్తి నిజమైన అర్థాన్ని సూచించడానికి అలాగే భారతీయ ప్రజలలో ముఖ్యంగా యువత, భవిష్యత్ తరాలలో నిజమైన సారాంశం. శక్తి వ్యాప్తి చేయడానికి స్వీకరించబడింది. జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం జరుపుకోవడంలో మరో ప్రాముఖ్యత ఉంది. భారత జాతీయ జెండా విలువ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం భారత జెండా చరిత్రను తెలుసుకోవడమేనన్నారు. ప్రతి భారతీయ ప్రజల హృదయంలో భారతదేశ జెండాకు గొప్ప ప్రాముఖ్యత ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పుల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నారాయణపురం శ్రీను, ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## అసెంబ్లీ వేదికగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త : అసెంబ్లీ వేదికగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం నుండి ప్రారంభమైన తొలి రోజు అసెంబ్లీ



సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాల అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. అదే విధంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ఖచ్చితంగా పరిష్కరిస్తానని తెలిపారు. దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆయా సమస్యలను అసెంబ్లీలో ప్రస్థావించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార మార్గాలను చూపుతామన్నారు. తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అందించే ప్రోత్సాహంతో ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలిపారు.

## ఫిర్యాదుదారులకు భోజన వసతి అభినందనీయం : ఎస్పీ కంచి శ్రీనివాసరావు

నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా నలుమూలల నుండి ప్రతి సోమవారం జరిగే ఫిర్యాదుల కార్యక్రమానికి హాజరయ్యే అర్జీదారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం సంతోషమని ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోనూ, ఎస్పీ కార్యాలయ



ఆవరణలోనూ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు (సుబ్బు) ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అర్జీదారులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఐదు సంవత్సరాల పాటు అన్నదానం నిర్వహించే బాధ్యతను ఆర్యవైశ్య సంఘం నిర్వహిస్తుందని తెలిపారు. భోజన సదుపాయాలకు మేడం రాము, కొత్తమాసు మెహర్, గట్టుపల్లి సత్యనారాయణ తదితరులు సహకారం అందించారని జిల్లా అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు తెలియజేశారు.

## వైకాపా తీరు దారుణం : శౌరయ్య

నకరికల్లు, జూలై 22 ప్రభాతవార్త : రాష్ట్రంలోనూ, అసెంబ్లీలోనూ వైకాపా తీరు దారుణంగా ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన



మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలి, అన్ని రంగాలలో ఎటువంటి అభివృద్ధి సాధించాలి అనే విధంగా ఆలోచనలు చేసి ముందుకు వెళ్తున్నారన్నారు. అయితే మరో వైపు వైకాపా మాత్రం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తుందన్నారు. వారి పాలన తీరు పట్ల ప్రజలు పూర్తిగా వ్యతిరేకత వ్యక్తం చేయడంతో పాటు తిరస్కరించడం జరిగిందన్నారు. అయినప్పటికీ కనీసం తమ పద్ధతులు మార్చుకోకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో జరిగిన వ్యక్తిగత ఘర్షణలు, గొడవలను బూతద్దంలో చూపి వైకాపా గగ్గోలు పెడుతుందన్నారు.

## బైక్ దొంగల అరెస్ట్

నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త : ద్విచక్ర వాహనాలు చోరీ చేసి తప్పించుకుతిరుగుతున్న ముగ్గురు నిందితులను వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సి.ఐ. సి.హెచ్.కృష్ణారెడ్డి, ఎస్.ఐ. సుమన్‌తో కలిసి విలేకర్ల సమావేశంలో తెలియజేశారు.



యలమంద గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శివనాగ రాజు, గుడిపూడి గ్రామానికి చెందిన మన్నెం రవి, ఒంగోలు పట్టణానికి చెందిన షేక్. కృపారావులు ఒక ముఠాగా ఏర్పడ్డారు. జైలులో వీరు స్నేహితులుగా మారి రూ.9 లక్షలకు పైగా విలువ చేసే 16 ద్విచక్ర వాహనాలను వివిధ ప్రాంతాలలో చోరీ చేశారు. గతంలోనే వీరిపై అనేక కేసులు నమోదై ఉన్నాయి. తమకు ఇచ్చిన సమాచారంతో ఆర్టీసీ బస్టాండ్ వద్ద వీరి ముగ్గురిని అరెస్ట్ చేశామని, కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని సి.ఐ. సి.హెచ్.కృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ సి.హెచ్.లక్ష్మిపతి ఆదేశాల మేరకు ఎస్.ఐ. సుమన్, ఏఎస్ఐ సుబ్బారావు, సైదా, వీరాంజి, తిరుమలరావు దొంగలను పట్టుకునేందుకు కృషి చేసినట్లు సి.ఐ. కృష్ణారెడ్డి తెలియజేశారు.

## తిరుమల కళాశాలలో ఫస్టియర్ తరగతులు ప్రారంభం

నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలకు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ అధ్యక్షత వహించారు. కళాశాల ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ



అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నలబోతు వెంకట్రావు, వైస్ ఛైర్మన్ బత్తిన నాగేశ్వరరావు, ట్రెజరర్ దండా బ్రహ్మానందం, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హాజరైన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి వారు మాట్లాడారు. కళాశాల స్థాపన లక్ష్యాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. పేద కుటుంబాలకు అండగా నిలిచి చిన్నారులు గొప్ప చదువులు, ఉద్యోగాలు సాధించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. బిటెక్ సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాన్ని అందించడమే తిరుమల కళాశాల లక్ష్యం అన్నారు. పెద్ద సంస్థలను కళాశాలకు ఆహ్వానించి తిరుమల విద్యార్థులకు మంచి వేతనాలతో ఉద్యోగాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాలకు అవసరమైన డిజిటల్ క్లాసులు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఇతర సౌకర్యాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఈ కార్యక్రమంలో తెలియజేశారు.

## ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు వైకాపాకు లేదు : 'కొమ్మాలపాటి'

నరసరావుపేట టౌన్, జూలై 22 ప్రభాతవార్త : ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు వైకాపాకు లేదని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని గత ఐదేళ్ళ పాలనలో వైకాపా ఖూని



చేసిందన్నారు. దేవాలయం వంటి అసెంబ్లీలో అసభ్య భాషను వాడారన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సభా సాంప్రదాయాలు కనీసం తెలియనివారు ముందు అవి నేర్చుకోవాలన్నారు. కొద్ది రోజుల క్రితం వరకు పోలీస్ వ్యవస్థను తమ చేతుల్లో పెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరించా రన్నారు. అసెంబ్లీని బాయికాట్ చేసేందుకు గల కారణాలను ప్రజలకు చెప్పాలన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్సీ రాయపాటి, 'జనసేన' జిలానీ

నరసరావుపేట, జూలై 22 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబును సోమవారం మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను ఈ సందర్భంగా శాలవాలు, పూలబొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అనేక



సమస్యలపై గత ఐదేళ్ళలో ఎన్నో పోరాటాలు చేశామన్నారు. ఆయా సమస్యలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిష్కరించేందుకు కృషి జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్‌గా వచ్చిన అరుణ్‌బాబు ఆయా సమస్యల పరిష్కారానికి ఖచ్చితంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జనసేన నాయకులు షేక్.అష్రూఫ్, రాపర్ల జగ్గారావు, ఎస్.కె.జిలానీమాలిక్, మిరియాల సోము తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

నూజెండ్ల,జులై22,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సీజనల్ వ్యాదులు, శానిటేషన్, ఓడిఎఫ్ ప్లస్ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాచర్లలో టీడీపి జెండా దిమ్మె ధ్వంసం

### - దిమ్మె ధ్వంసానికి పాల్పడడం దుర్మార్గం : యాగంటి

మాచర్ల, జూలై 22 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలోని 24వ వార్డు పోలేరమ్మ గుడి వద్ద ఉన్న టీడీపీ దిమ్మెను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు సోమవారం సంఘటనా ప్రాంతానికి వెళ్లి దిమ్మెను పరిశీలించారు. వైసీపీ మూకలు దిమ్మె ధ్వంసానికి పాల్పడడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన దాడులు, దౌర్జన్యాలు, విధ్వంసాలతో సాగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి



పట్టం కట్టాల్సిన జగన్ కక్షపూరిత రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. రాష్ట్ర ప్రజలు వైసీపీని 150 సీట్ల నుంచి కేవలం 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతలకు కనువిప్పు కలగలేదన్నారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేని సీఎంగా జగన్ చరిత్రకెక్కారన్నారు. సీఎం చంద్రబాబు నెల రోజుల పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని మాచర్లలో వైసీపీ నేతలు గతంలో ఎన్టీఆర్ విగ్రహాలు ధ్వంసానికి పాల్పడిన సంగతి ప్రజలందరికీ తెలుసన్నారు. మాచర్ల నియోజకవర్గంలో విధ్వంసాలు తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు. కక్షపూరిత రాజకీయాలు మా నైజం కాదంటూ సీఎం చంద్రబాబు ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సంయమనం పాటిస్తున్నారన్నారు. వైసీపీ మాదిరిగా టీడీపీ నాయకులు వ్యవహరిస్తే పరిస్థితి మరోలా ఉంటుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పాలనలో మాచర్లలో అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు. వైసీపీ మూకలు తమ వైఖరి మార్చుకోవాలన్నారు. ప్రశాంతంగా ఉన్న మాచర్లలో అలజడులు సృష్టించాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. జరిగిన సంఘటనపై సీసీ కెమెరా ద్వారా బాధ్యులను గుర్తించి పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అద్యక్షుడు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీను, వీరు, తిక్కా కొండలు, ప్రసాద్, బొట్టు కోటేశ్వరరావు, మస్తాన్, గాజుల అంజి తదితరులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్ల నిర్మాణానికి 90 శాతం రాయితీ: పశువైద్యాధికారి బషీర్

రెంటచింతల, జూలై 22 ప్రభాతవార్తః పాడి రైతులకు, జీవాల పెంపకందారులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఉపాధిహామీ పథకం ద్వారా రాయితీపై పశువులు, జీవాల షెడ్లను మంజూరు చేయాలని నిర్ణయించిందని పశువైద్యాధికారి షేక్ బషీర్ తెలిపారు. పాడి రైతులకు 90 శాతం, జీవాల రైతులకు 70 శాతం రాయితీతో ఈ షెడ్లను మంజూరు



చేయనుందన్నారు. నిర్మించే షెడ్డును బట్టి ఒక్కో రైతుకు రూ. 60 వేల నుంచి రూ. 2.07 లక్షల వరకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వం పశుసంరక్షణపై దృష్టి సారించనుంద న్నారు. తొలి నెలలోనే పాడి రైతులకు ఉపకరించే పథకాలకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. పశువులతో పాటు గొర్రెలు, మేకలు, పౌల్ట్రీ షెడ్ల నిర్మాణాలు చేపట్టాలని సంకల్పించిందన్నారు. పశువుల షెడ్లను మూడు బాగాలుగా విభజించారని గరిష్టంగా ఆరు గేదెల కోసం నిర్మించే షెడ్లకు రూ. 2.3 లక్షలు మంజూరు చేయనున్నారు. అందులో పది శాత మాత్రమే లబ్ధిదారుడు చెల్లిస్తే మిగిలిన 90 శాతం నిధులను ఉపాధిహామీ పథకం అనుసంధానంతో ప్రభుత్వం సమకూర్చనుంది. జీవాలకు 70 శాతం రాయితీ రైతు వాటా 30 శాతం భరించాల్సి ఉంటుంది. నాలుగు గేదెలకు అయితే రూ. 1.85 లక్షలు, రెండు గేదెలకు రూ. 1.15 లక్షలు యూనిట్ విలువగా నిర్ణయించారు. గొర్రెలు, మేకలకు సంబంధించి 20 గొర్రెలకు రూ. 1.30 లక్షలు, 50 గొర్రెలకు రూ. 2.30 లక్షలు, పౌల్ట్రీ షెడ్లకు రూ. 87 వేల నుంచి రూ. 1.32 లక్షలుగా ఒక్కో యూనిట్‌ను నిర్ణయించారన్నారు. గోకులాలకు లబ్ధిదారుల ఎంపిక పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యాన నిర్వహించనున్నారు. వీటి మంజూరు, నిర్మాణం ఇతరత్రా అంశాలను ఉపాధిహామీ సిబ్బందిని పర్యవేక్షించే డ్వామా పరిధిలో జరగనున్నాయి.

## నేటితో ముగియనున్న ఆర్టీసీలో స్టాల్స్ టెండర్లు

పిడుగురాళ్ల, జూలై 22 ప్రభాతవార్తః పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఏడు స్టాల్స్‌ను అద్దెకు ఇచ్చేందుకు టెండర్లు సమర్పణ గడువు మంగళవారంతో ముగియనుందని డిపో మేనేజర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బస్టాండ్‌లో ఫాస్ట్‌ఫుడ్స్, వాటర్, పాప్‌కార్న్, ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్స్, స్వీట్స్, బేకరి, ఫ్యాన్సీ, జనరల్, ఫ్రూట్స్, ఫ్రూట్ జ్యూస్ స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు టెండర్లు కోరినట్లు చెప్పారు. టెండర్లకు సంబంధించిన ఫారాలను స్థానిక డిపో మేనేజర్ కార్యాలయంలో తీసుకోవాలన్నారు. వ్యాపార వేత్తలు దరఖాస్తు ఫారాలను ఈనెల 23వ తేదీలోగా నరసరావుపేటలోని డీపీటీవో కార్యాలయంలో అందించాలన్నారు.




## 'సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ విధానాన్ని రద్దు చేయాలి'

గురజాల, జూలై 22 ప్రభాతవార్తః బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రవేశపెట్టిన సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ విధానాన్ని రద్దు చేయాలని గురజాల న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరెడ్డి, చల్లా రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కేవీ నాగార్జున, హనుమంతురావు, రాధాకృష్ణమూర్తి, కలివెల ప్రభుదాసు, శ్రీనివాసరావు, కనకం ఆదినారాయణ, కొంగర హరిసత్యనారాయణ, షేక్ జానీబాషా, చెన్నకేశవరావు, హుస్సేన్‌ఖాన్, లింగరాజు, జ్ఞానసుందరి, శ్యామలాదేవి, కావూరి రామకృష్ణ, ప్రసాదరావు, చీతిరాల కోటేశ్వరరావు, కత్తి చలమరాజు, కర్రా చిన కోటేశ్వరరావు, చాగంటి సురేష్, నరసింహారెడ్డి, బండ్ల కిరణ్, చల్లా తిరుమలేశ్వరరావు, మణిదీప్, నాగూర్ మస్తాన్, సైదా, రజాక్, ఘూన్సీ తదితరులు పాల్గొన్నారు.

## సంగం డైయిరీ బోనస్ పంపిణీ

దుర్గి, జులై 22, ప్రభాతవార్త :ఓబులేశునిపల్లె పాల ఉత్పత్తిదారులకు సంఘం డైయిరీ బోనస్ పంపిణీ చేసింది. 239 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.5,71,702లను బోనస్‌గా అందించింది.



సంఘం డైయిరీ డైరెక్టర్ కులుకూరి శ్రీనివాసరావు చేతులమీదుగా పాల ఉత్పత్తిదారులకు బోనస్‌ను అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘం డైయిరీ పాల ఉత్పత్తిదారులకు అనేక పథకాలను అందిసు ్తందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం డైయిరీ మేనేజర్ ఉప్పలపాటి రంగారావు, రూటు సూపర్‌వైజర్ హనుమంతరావు, ఓబులేశునిపల్లె సంఘం డైయిరీ అధ్యక్షులు కోటా వెంకటేశ్వర్లు, వేతన కార్యదర్శి వట్టికొండ వెంకటేశ్వర్లు, జి. సత్యనారాయణ, వసంత ఆంజనేయులు, పంగులూరి పూర్ణచంద్రరావు, చింతాల సైదయ్య, రెడ్డిసాయి, సూర్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

july 23MN 7 PG -GNT.qxd:july 23MN 7 PG -GNT.qxd 01/01/01 7:14 AM Page 1



## శిల్పకళా కేంద్రాన్ని సందర్శించిన పల్నాడు జిల్లా ఎస్పీ

దుర్గి, జులై 22, ప్రభాతవార్త :దుర్గి నాగార్జున శిల్పకళాకేంద్రాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు సందర్శించారు. మాచర్ల నియోజకవర్గంలోని పోలీస్‌స్టేషన్ల సందర్శకు వచ్చిన ఆయన తిరుగు ప్రయాణంలో శిల్పకళాకేంద్రాన్ని సందర్శించారు. కళాశాలలో కళాకారులు చెక్కిన శిల్పాలను తిలకించారు. శిల్పులలో ఇమిడి వున్న సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వర్ణించలేమన్నారు. శిల్పకళకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందన్నారు. శిల్పుల నైపుణ్యాన్ని అభినందించారు. శిల్ప కళాశాల నిర్వహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారిని కేంద్ర నిర్వహణను, శిల్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గురజాల డిఎస్పీ శ్రీనివాసరావు, కారంపూడి సి.ఐ అలహరి శ్రీనివాసరావులు ఉన్నారు.



## 'దోమల నియంత్రణ అందరి బాధ్యత'

దుర్గి, జులై 22, ప్రభాతవార్త :దోమల నియంత్రణ అందరి బాధ్యతని దుర్గి పిహెచ్‌సి వైద్యాధికారి సైదులు అన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్స వాలలో భాగంగా సోమవారం దుర్గిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సైదులు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. ఇంటిముందు మురుగు కాలువల్లో చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని, కుళాయి లీకేజీలు లేకుండా, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వవుండకుండా చూసుకొని దోమల ఉత్పత్తిని అరికట్టాలన్నారు. మురుగు కాలువల్లో వారానికొకసారి కిరోసిన్‌లేక వాడిన ఇంజన్ ఆయిల్‌ను చల్లాలన్నారు. దోమల బెడద నుండి రక్షణ పొందటానికి దోమ తెరలు వాడాలన్నారు. మాచర్ల మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య ఆధ్వర్యలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఈ శ్రీనివాసరావు, హెచ్‌వి లలితకుమారి, సద్గురుబాబు, ఆరోగ్య, ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భోజనం ప్లేట్ల పంపిణీ

కారంపూడి, జులై 22 ప్రభాతవార్త: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు సోమవారం అందజేశారు. దాతల సహకారంతో పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి.రవికుమార్, హెచ్‌ఎం విజయలలిత, శెట్టి హనుమంతరావు, భవిరిశెట్టి రామారావు, గుండా ఉమామహేశ్వరరావు, కజ్జం ఆంజనేయులు, గణితి అమరయ్య, ముచ్చర్ల రామకోటేశ్వరరావు, చిట్టిప్రోలు నరసింహారావు, పావులూరి కోటేశ్వరరావు, ఆముదాలపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



కారంపూడి, జులై 22 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన విద్యాకానుకలో భాగంగా యూనిఫాంను మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేతలు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నేతలు చావా వీరాంజనేయులు, చప్పిడి రాము, దొడ్డా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్, చెత్త వ్యర్థాలను సంపద సృష్టి కేంద్రాలకు తరలించాలి

కారంపూడి, జులై 22 ప్రభాతవార్త: గ్రామాల్లో ఉన్న ప్లాస్టిక్, చెత్త వ్యర్థాలను సంపద సృష్టి కేంద్రాలకు తరలించి వర్మీ కంపోస్టు తయారు చేసుకోవాలని మండల విస్తరణ అధికారి పీహెచ్ సత్యప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని చింతపల్లి, చినగార్లపాడు గ్రామాల్లో స్వచ్ఛభారత్, జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో నూరు శాతం మరుగుదొడ్లు ఉండేవిధంగా చూసుకోవాలని అన్నారు. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేరుచేసి సంపద సృష్టి కేంద్రాల్లో వర్మీకంపోస్టు తయారు చేసుకోవాలని అన్నారు. జలజీవన్ మిషన్ కింద చినగార్లపాడు గ్రామంలో ఇంటింటికి తాగునీరు అందించే పథకం ఎస్సీ, బీసీ కాలనీల్లో పనులు జరిగాయన్నారు. చింతపల్లి గ్రామంలో త్వరలో జలజీవన్ మిషన్ కింద పనులు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో రిక్షాల ద్వారా వ్యర్థాలను సేకరించి షెడ్డుకు తరలించాలన్నారు. వర్షాలు పడుతున్న కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామ సెక్రటరీ సర్పంచ్ ఉన్నం రామలింగమ్మ, మల్లికార్జునరావు, కార్యదర్శి రాములా, స్వచ్ఛభారత్ ఎంపీఓ కూరకుల సుబ్బారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రామాంజినాయక్ తదితరులు ఉన్నారు.



## నేటి నుంచి ఆధార్ అప్‌డేట్ సెంటర్లు ప్రారంభం

కారంపూడి, జులై 22 ప్రభాతవార్త: మండలంలో ఆధార్ అప్‌డేట్ సెంటర్లు ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి సోమవారం తెలిపారు. ఒప్పిచర్ల, గాదెవారిపల్లె గ్రామాల్లో సెంటర్లు ఏర్పాటు చేశామని, నరసజలు ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని కోరారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ సత్యనారాయణ

వెల్దుర్తి, జులై 22 ప్రభాతవార్త: గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు. మండలంలో అత్యంత సమస్యాత్మక ప్రాంతాలైన గొట్టిపాళ్ల, కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామాల్లో స్పెషల్ పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడళ్లలో సమావేశం నిర్వహించి ప్రజలతో మాట్లాడుతూ గొడవలు మంచివి కాదని, వీటివల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా పిల్లల భవిష్యత్తు కూడా అంధకారమవుతుందని హితవు పలికారు. సమస్యలు ఏమైనా ఉంటే శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలి గానీ కొట్లాటలకు దిగడం వల్ల అనేక ఇబ్బందులకు గురి కావాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎస్సై తనుజ రావు, పోలీసులు పాల్గొన్నారు.



## ఆధార్ అప్‌డేట్ క్యాంపులు ఏర్పాటు: ఎంపీడీఓ నరసింహులు

వెల్దుర్తి, జులై 22 ప్రభాతవార్త: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని, దానికోసం ప్రజలకు అందుబాటులో క్యాంపులను వారి వారి గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. గుండ్లపాడు, బోదిలవీడు గ్రామాల్లోని సచివాలయాల్లో నేటి నుంచి క్యాంపులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పంచాయితీ సెక్రటరీలు అన్ని గ్రామాల్లో ఈ సమాచారాన్ని ప్రజలకు తెలిసే విధంగా చాటింపులు వేయాలని ఆదేశించారు.

## హర్యానా గవర్నర్‌ను కలిసిన మంగళగిరి బిజెపి నాయకులు

మంగళగిరి, జులై 22, ప్రభాతవార్త : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను భారతీయ జనతా పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు సోమవారం విజయవాడలోని గేట్ వే హోటల్లో కలిశారు. ఓబిసి గుంటూరు జిల్లా అధ్యక్షులు తులిమిల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహాస్వామి ముఖద్వారాన్ని నిర్మించారు. ఈ ముఖద్వారాన్ని ఆగస్టు 19న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేయాలని దత్తాత్రేయను కోరగా, సానుకూలంగా స్పందించారని రామకృష్ణ తెలిపారు. చేనేత సెల్ రాష్ట్ర కన్వీనర్ జగ్గారపు శ్రీనివాస రావు, ఓబిసి మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, కిసాన్ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాసరావు, ఓబిసి మోర్చా గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కెరాల యశోధకృష్ణ, బిజెపి మంగళగిరి పట్టణ అధ్యక్షులు కాండ్రు భానుశేఖర్, బిజెపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు ఈశ్వరనాయుడు, బిజెపి మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి మొండి వీరబాబు, మంగళగిరి పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు జంజనం కార్తీక్ పాల్గొన్నారు.



## జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

బాపట్ల, జులై22, ప్రభాతవార్త: స్వాతంత్ర ధినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్వాతంత్ర దినోత్సవ నిర్వహణపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లాఎస్పీ తుషార్ దూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ వి.సుబ్బారావుతో కలిసి పోలీస్ కవాతు మైదానాన్ని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆగస్టు 15వ తేదిన వర్షాలు కురిసినప్పటికి వేడుకలకు అటంకం లేకుండా చూసుకోవాలని అధికారులను అదేశించారు. వేడుకల నిర్వహణ కొరకు పోలీస్ కవాతు మైదానాన్ని ముస్తాబు చేయాలన్నారు. వేడుకలు ప్రారంబించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ కవాతు నుంచి జాతీయ గీతాలాపన కార్యక్రమం వరకు చేపట్టే అన్ని అంశాలపై ఆయన క్షుణంగా చర్చించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకలలో ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఘనంగా అహ్వానించాలని ఆయన తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రేక్షకులు, చిన్నారులకు తాగునీరు సమస్య రానివ్వరాదన్నారు. వేదిక ఏర్పాటు, అంకరణమై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆహుతులను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మైదాన ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన అదేశించారు. స్వాతంత్ర వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అదికారులంతా సమన్వయంతో అడుగులు ముందుకు వేయాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. వేడుకలు వైభవంగా జరపడానికి అన్ని విభాగాల అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. జిల్లా రెవిన్యూ అదికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో జి.రవీందర్, అన్ని శాఖల జిల్లాఅధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



## భూ ఆక్రమణలు,ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలి

బాపట్ల, జులై22, ప్రభాతవార్త:భూ అక్రమణలు, ఇసుక అక్రమ రవాణా పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను అదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కా వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిఅక్రమణకు గురవుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు తహాశీల్దార్‌లపై జిల్లా కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను సంరక్షించాల్సిన బాధ్యత తహాశీల్దార్‌లు, ఆర్డీవో ల పై ఉందన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రతిపాధించిన ప్రాజెక్టులపై అధికారులు మూడురోజుల్లో నివేధిక అందించాలన్నారు. సాగర్ మాల కింద అక్వా పార్కు, హార్బర్లు, బాపట్ల నుంచి చీరాల వరకు టూరిజం హాబ్ ఏర్పాట్లపై నివేదిక ఇవ్వాలని ఆయన కోరారు. చిన్నగంజాం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు ప్రతిపాధనలు పంపాలన్నారు. అదే విధంగా చీరాలలో మెగా టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధి రైల్వేఓవర్ బ్రిడ్జీ, రైల్వే అండరన పాస్ల నిర్మాణం ఏ ప్రాంతాలలో అవసరమో వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు. సంబంధిత నివేదికలు స్థానిక పార్లమెంట్ సభ్యులు ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్తాయన్నారు. పత్రికలో ప్రచురితమయ్యే కథనాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గుర్తించాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు మాట్లాడుతూ సిసి ఆర్ సి కార్డుల జారీలోఅధికారులు నిర్లప్తం చేయరాదన్నారు. తహాశల్దార్‌లు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సమస్యలపై వచ్చే పిర్యాదులను పరిశీలించి వాటికి తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 83 మంది అర్జీదారులు వినతీపత్రాల ద్వారా తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీవో జి.రవీందర్, జిల్లా అధకారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సమర్ధవంతంగా నిర్వహించాలి: ఎస్పీ

బాపట్ల, జులై22, ప్రభాతవార్త: జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆగస్టు 15వ తేదిన నిర్వహించే స్వాతంత్ర ధినోత్సవ వేడుకలను సమర్ధవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తుషార్‌దూడి తెలిపారు. స్వాతంత్రదినోత్సవవేడుకలను నిర్వహించడానికి స్థానిక పోలీస్ గ్రౌండ్‌ను జిల్లా కలెక్టర్ వెంకటమురళీతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ గ్రౌండ్‌లో వర్షపు నీరు నిలువకుండా తీసుకోవల్సిన ముందస్తు చర్యల గురించి ,వేదికను ఏ విధంగా అలంకరించాలి, శకటాలు ఏ వైపు నుంచి గ్రౌండ్‌లో కి ప్రవేశించాలి, పోలీస్ కవాతు నిర్వహించే ట్రాక్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి తీసుకోవల్సిన చర్యల గురించి జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో సంయుక్తకలెక్టర్‌బి.సుబ్బారావు, బాపట్ల డిఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ, డిఆర్‌ఓ ఆర్డఇవో ఆర్‌లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఫిర్యాదిదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలి

బాపట్ల, జులై22, ప్రభాతవార్త:పిర్యాదిదారుల సమస్యలను సంతృప్తి కర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్‌దూడి పోలీస్ అధికారులను అదేశించారు. స్థానికజిల్లా పోలీస్‌ప్రధాన కార్యాలయంలోసోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చెపట్టిన తరువాత తొలిసారిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ పిర్యాది దారుల సమస్యలను చట్టపరిదిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించాలన్నారు. కుటుంబ కలహాలు, భూ వివాధాలు, ఇతర సమస్యలపై 38 మంది పిర్యాదీ దారులు వారి సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు. 20 సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లు చచ్చుపడి నడవలేని స్థితిలో ఉన్న అద్దంకి మండలం సింగరకొండపాలెం గ్రామానికి చెందిన దాచేపల్లి నాగమల్లేశ్వరిఅనే దివ్యాంగురాలు తమ సమస్యను విన్నవించుకోవడానికి వచ్చిన విషయాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్న ఎస్పీ స్వయంగా దివ్యాంగురాలివద్దకు వెళ్ళి అమె సమస్యలను అడిగి తెలుసుకుని అమె ఇచ్చిన పిర్యాదును పిరశీలించారు. వెంటనే సంబందిత పోలీస్ స్టేషన్ అధికారికి స్వయంగా ఫోన్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని త్వరిత గతిన సమస్యలను పరిష్కరించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి పి.విఠలేశ్వరరావు, ఇన్స్‌పెక్టర్ సిహెచ్ సింగయ్య, ఇతర పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 'విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించటంలో బోధనోపకరణాలు కీలకం'

బాపట్ల, జులై22, ప్రభాతవార్త: విద్యార్థుల సామర్థ్యస్థాయిని పెంపొందించటంలో బోధనోపకరణాలు కీలపాత్ర వహిస్తాయని సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎం.వెంకట సుధాకర్ తెలిపారు. బాపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శిక్షాసప్తాహ్ కార్యక్రమంలో భాగంగా తొలిరోజు సోమవారం బోధనోపకరణాల ప్రదర్శనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదినుంచి అన్ని పాఠశాలలో శిక్షాసప్తాహ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. కేంద్రప్రభుత్వ అదేశాలమేరకు విద్యావిదానం, 2020 ప్రవేశపెట్టిన 4వ వార్షికోత్సవం సందర్భంగా జులై 28వ తేది వరకు అన్ని పాఠశాలో జరుగుతుందన్నారు. బోధనో పకరణాలు ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థినిలు తయారు చేసిన టిఎల్‌ఎం ను పరిశీలించారు. నేటి నుంచి జిల్లాలోని ఏడు రోజులు ఈ శిక్షనా కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి మండల విద్యాధికారి, పాఠశాలల హెచ్‌లు అందరూ ఈకార్యక్రమాన్ని విజయవతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఎఎంఓ బిళ్ళా మోసెస్, పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## న్యాయం చేయాలంటూ సిరిపురం పోస్టల్ ఖాతాదారుల ధర్నా

బాపట్ల, జులై22, ప్రభాతవార్త: పోస్టాఫీసులో పోదుపు చేసుకున్న నగదును తమ ఖతాలలో జమచేయకుండా మోసం చేసిన పోస్టల్ ఉద్యోగులపై తక్షణమే చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని సిరిపుడి పొస్టాఫీస్ ఖాతాదారులు అధికారులకు విన్నవించుకున్నారు. ఈ మేరకుస్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిరిపుడి పోస్టాఫిస్ ఖాతాదారులు సోమవారం సిపిఎం అద్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద్బంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సిహెచ్ మణలాల్ మాట్లాడతూ నగరం మండలం సిరిపుడి పోస్టాఫీస్ పరిదిలోని సుమారు ఖాతా దారులు




రూ.6౦లక్షలకు పైగా చిన్న మొత్తంలో పొదుపు చేసుకున్న ఖాతాదారుల డబ్బులు పోస్టల్ ఖాతాలో జమ చేయకుండా మోసం చేసి పారిపోయిన పోస్టల్ ఉద్యోగి బడుగు గోపి, మనోజ్‌శర్మల పై చర్యలు తీసుకోవాలన్నారు. సిరిపుడి పోస్టాఫీస్‌లో ఖాతాదారుల మొత్తం డబ్బులను తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాలంలో అనేక ప్రవేటు పొదుపు సంస్థలు మోసం చేసునతన్ననేపద్యంలో సిరిపూడి చుట్టుపక్కల పేద ప్రజలు, వ్యవసాయ కూలీలు ,చేతివృత్తిదారులుగా జీవనం సాగిస్తూ ప్రభుత్వ సంస్థ పోస్టాఫీస్‌లో నమ్మకంతో డబ్బులు పొదుపు చేసుకుని మోసపోయారన్నారు. పోదుపు చేసుకున్న ఖాతాదారుల నుంచి పోస్టల్ ఉద్యోగులు బడుగు గోపి, మనోజ్‌వర్మలు ఖాతాదారుల పాసు పుస్తకాలలో డబ్బులు జమ అయినట్లు రాస్తూ హెడ్‌పోస్టాఫిస్‌లో జమ చేయకుండా అన్‌లైన్ చేయకుండా మోసం చేశారన్నారు. గత నెల లో ఖాతాదారుడు డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి వెల్లగా రోండు రోజుల తరువాత రా, అంటూ తిప్పుతూ ఉన్నాడన్నారు. ఖాతాదారుడు పిట్టలవానిపాలెంపో స్టాఫిస్‌కు వెళ్ళి చెక్ చేసుకుంటే ఎటువంటి డిపాజిట్ లేదని తెలియడంతో ఖాతా దారులందరూ తమ ఖాతాలలో డబ్బులు లేకపోవడాన్ని గమనించి తమకు న్యాయంచేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ వెంకటమురళీ,, జిల్లాఎస్పీ తుషార్ దూడిలకు వినతిపత్రాలను అందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు కొప్పుల గోపి, బాదితులు మల్లేశ్వరి, అంజలి, దివ్య, గోపి ,సాల్మన్‌రాజు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు
### పలువురు ప్రయాణీకులకు స్వల్పగాయాలు

పొన్నూరు, జూలై 22, ప్రభాతవార్త: ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌కు సంబంధించిన బస్సు పట్టణంలోని డివైడర్‌ను ఢీ కొట్టిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. చీరాల నుంచి హైదరాబాదుకు బయలు దేరిన ఆరంజ్ ట్రావెల్ బస్సు బాపట్ల తదితర చోట్ల నుంచి ప్రయాణీకులను ఎక్కించుకొని పొన్నూరుకు వచ్చింది. పొన్నూరులో కూడా ఐలాండ్ సెంటర్‌లో కొంతమంది ప్రయాణీకలను ఎక్కించుకొని బయలు దేరింది. పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయ సమీపంలోని జీబిసి రోడ్డుపై ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టింది. బస్సు అదుపుతప్పి డివైడర్ మీదుకు ఎక్కడంతో అతి పెద్ద శబ్దం వచ్చింది. దీంతో చుట్టుప్రక్కల ప్రజలు రోడ్డుపైకి వచ్చి చూశారు. బస్సు డివైడర్‌పైకి ఎక్కింది. దీంతో బస్సుకు ముందు చక్రం విరిగిపోయింది. ఆయిల్ ట్యాంకర్‌కు రంధ్రం పడడంతో ఆయిల్ మొత్తం నేలపాలైంది. ఒక్కసారిగా బస్సు డివైడర్‌పైకి ఎక్కడంతో బస్సులో ఉన్నటువంటి కొంతమంది ప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ప్రయాణీకులు కొంత మంది ప్రయాణాన్ని వాయిదా వేసుకొని ఇంటికి వెళ్ళారు. కొంతమంది వారి వారి సౌలభ్యాన్ని చూసుకొని ప్రయాణాన్ని కొనసాగించారు. పట్టణంలో రోడ్ల విస్తరణలో భాగంగా ఇరువైపులా భవనాలను తొలగించి తారు రోడ్డు నిర్మాణం చేశారు. మధ్యలో డివైడర్ ఏర్పాటు చేశారు. అయితే డివైడర్ ఉన్నట్లు ఆర్‌అండ్‌బి అధికారులు ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో డివైడర్ కనబడకపోవడంతో ప్రమాదం జరిగినట్లు కొంతమంది చెప్తున్నారు. అదీకాక రాత్రి వర్షం కూడా కురుస్తుండడంతో డివైడర్ కనిపించకపోవడం వల్లే ప్రమాదంజరిగినట్లు పలువురు ప్రయాణీకులు చెప్తున్నారు. ఏది ఏమైనా ఆర్‌అండ్‌బి అధికారులు డివైడర్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డుపై కూడా తెల్లని చారలను గీయాలని పలువురు పట్టణ పౌరులు కోరుతున్నారు. రోడ్లన్నీ విశాలంగా ఉండడంతో వాహనాల రాకపోలతో రోడ్డు దాటాలన్నా ఇబ్బందిగా మారిందని కొందరంటున్నారు.



## విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి: 'గ్రీవెన్స్'లో పాత్రికేయుల వినతి

పొన్నూరు, జూలై 22, ప్రభాతవార్త: మీడియా ప్రతినిధుల హక్కులకు భంగం కల్గించేవిధంగా వ్యవహరించిన వైకాపా నాయకుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణ సింగ్‌కు గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. విజయసాయిరెడ్డి విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో మీడియా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని చెప్పారు. తప్పనిసరిగా ప్రభుత్వం విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## జోన్ ఛైర్‌పర్సన్‌గా రంగవల్లి

పొన్నూరు, జూలై 22, ప్రభాతవార్త: జోన్ ఛైర్‌పర్సన్‌గా 2024-25సంవత్సరానికి పరాశరం రంగవల్లిని నియమించినట్లు ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ పరుచూరి గోపిచంద్, జిల్లా చీఫ్ అడ్వయిజర్ నూతలపాటి వీరప్రకాష్‌రావు తెలిపారు. గుంటూరులో జిల్లాస్థాయిలో జరిగిన లయన్స్‌క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శుల శిక్షణా కార్యక్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పరాశరం రంగవల్లి మొదటి నుంచి సేవా భావంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, క్లబ్‌లను సక్రమంగా నిర్వహించే విధంగా చైతన్యపరచడం వంటి సుగుణాలు ఉండడంతో ఆమె ఎన్నిక సులభమైనట్లు చెప్పారు. నూతనంగా ఎన్నిక జోన్ ఛైర్‌పర్సన్ రంగవల్లిని స్వర్ణపురి మహిళాక్లబ్ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి, కార్యదర్శి పరాశరం శేషుకుమారి, కోశాధికారి బి.శబలాదేవి, ఎంజెఎఫ్ జి.కృష్ణకుమారి, పలువురు సభ్యులు పి.ఉమాకుమారి, లక్ష్మీకుమారి, బి.నాగమంజరి, ఎన్‌వి పద్మావతి, ఎం.లక్ష్మీసుభాషిణి తదితరులు అభినందించారు.




## విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును పెట్టాలి: ఎంఇఒ

పొన్నూరు, జూలై 22, ప్రభాతవార్త: అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని సృజనాత్మకతకు పదును పెట్టే విధంగా చూడాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చింతలపూడి స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రయోగాలను ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధనోపకరణాలద్వారా విద్యాబోధన చేస్తే విద్యార్థులకు సులభంగా అర్థమవడంతోపాటు వాటిపట్ల ఆకర్షితులవుతారని చెప్పారు. విద్యార్థుల ప్రజ్ఞాపాటవాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, పాఠశాల సముదాయ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.హనుమంత్‌ప్రసాద్, ఉపాధ్యాయులు ఎన్.సుధీర్‌కుమార్, ఎం.నిర్మలాదేవి, అప్సరున్నీసా, అంగన్‌వాడీ టీచర్లు వనిత, ఊహ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన మాడా సుబ్రహ్మణ్యం

కర్లపాలెం, జులై22, ప్రభాతవార్త:కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామంలో బడుగు వెంకటేశ్వర్లు మృతి చెందగాగ్రామ సర్పంచ్ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాడా సుబ్రహ్మణ్యం సోమవారం భౌతిక కాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్బంగా సర్పంచ్, వైసిపి నాయకులు మాడా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన తండ్రి పేరుత ఏర్పాటు చేసిన మాడావెంకట సుబ్బారావు మెమోరియల్ చారిటబుల్‌ట్రస్ట్ ద్వారా చేస్తున్నసేవా కార్యక్రమాల్లో భాగంగా సాహాయం అందిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దగొల్లపాలెం సర్పంచ్ యాల్లావుల నాని, డివి ఆప్పారావు, చల్లా రామయ్య, తాజుద్దీన్, సూరగాని వెంకటేశ్వర్లు, కిరణ్ ,రాంబాబు, వీర్లంకయ్య, శివయ్య, బడుగు బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



july 23MN 8 PG-GNT.qxd:july 23MN 8 PG-GNT.qxd 01/01/01 7:21 AM Page 1



## మతోన్మాదాన్ని పెంచేందుకు బిజెపి ఎత్తుగడ: కాంగ్రెస్ నేత 'జక్కా'

పొన్నూరు, జూలై 22,ప్రభాతవార్త: దేశంలో మతోన్మాదాన్ని పెంచేందుకే బిజెపి ఎత్తుగడలు వేస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్ అన్నారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనవచ్చని బిజెపి తీసుకొచ్చిన నూతన ఆర్డర్ దేశంలో మతోన్మాదాన్ని పెంపొందిస్తుందనడానికి నిదర్శనమన్నారు. తక్షణమే ఈ ఆర్డర్‌ను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగులు ఆర్ఎస్ఎస్‌లో పాల్గొనకూడదని ఇచ్చిన నిషేధాన్ని రద్దు చేస్తూ నూతన విధానం తేవడం అత్యంత హేయమైన చర్య అని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో సైన్స్, టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధన, నాణ్యమైన వైద్యం వంటి అంశాలపై చర్చలు జరిగేవన్నారు. బిజెపి పాలనలో దేశ ప్రజల మధ్య విద్వేషాన్ని పెంపొందించి మతోన్మాదంపై చర్చ జరుగుతుండడం బాధాకరమన్నారు. నిషేధిత మతోన్మాద సంస్థ ఆర్ఎస్ఎస్‌ను 60ఏళ్ళుగా కాంగ్రెస్ నిలువరించిందన్నారు. కానీ నేడు బిజెపి ఆ సంస్థపై నిషేధాన్ని ఎత్తివేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎంతవరకైనా పోరాడుతుందని హెచ్చరించారు. మోది చర్యలను నిలువరించే సత్తా ఒక్క రాహుల్ గాంధీకే ఉందన్నారు.



## రహదారులపై గుంతలను పూడ్చండి సారూ...

పొన్నూరు, జూలై 22,ప్రభాతవార్త: గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోకుండా కాలయాపన చేయడం వల్లే రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకు నిదర్శనం పొన్నూరు నుంచి నడిగ్రోలు వెళ్ళే ప్లైఓవర్ దిగాక పెద్ద పెద్ద గొయ్యిలుగా రోడ్డు మారడంతో ప్రయాణీకులు, ద్విచక్రవాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పిబియన్ కళాశాలకు వెళ్ళే రోడ్డు వద్ద కూడా గుంతలతో రోడ్డు దర్శనమిస్తుంది. పట్టణంలోని ఆదిలక్ష్మి వైద్యశాల సమీపంలోని డివైడర్ గోడ ఒకవైపుకు ఒరిగిపోయి ప్రమాదభరితంగా ఉంది. ఈ రోడ్డుపైనే నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటీవల వర్షాలకు గోడ పగిలిపోయి ఒరిగిపోయింది. వాహన చోదకులు భయాందోళనతో ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు డివైడర్‌కు మరమ్మత్తులు చేయాలని కోరారు. మునిసిపల్ అధికారులకు పట్టణ ప్రజల బాగోగులు పట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మునిసిపల్ అధికారులు తమ సొంత ఆదాయ మార్గాల అన్వేషన్‌లో ఉండి వీటిపై శ్రద్ధపెట్టడం లేదని పలువురు చెప్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాతైనా ప్రజావసరాలను తీర్చే విధంగా మునిసిపల్ అధికారులు వ్యవహరించాలని కోరుతున్నారు.



## బోగస్ రుణాలపై విచారణ: -సిటి మిషన్ కార్యాలయంలో తనిఖీలు

పొన్నూరు, జూలై 22,ప్రభాతవార్త: మునిసిపల్ పరిధిలోని పలు పొదుపు సంఘాలలో అవినీతి,అక్రమాలు జరిగినట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయానికి అందిన సమాచారం మేరకు జిల్లా మెప్మా అధికారి వెంకటేశ్వరరావు విచారణకు ఆదేశించారు. మెప్మా కార్యాలయంలోని ఉద్యోగులైన రాజశేఖర్, కీర్తిలను విచారణాధికారులుగా నియమించారు. వీరు సోమవారం మునిసిపల్ కార్యాలయంలోని సిటి మిషన్ మేనేజర్ కార్యాలయంలో పలు పైళ్ళను పరిశీలించారు. కొన్ని పొదుపు సంఘాలు బోగస్ పేర్లను నమోదు చేసి బ్యాంకు అధికారులను కూడా మోసం చేసి రుణాలు పొందినట్లు ఆరోపణలున్నాయి. అదే విధంగా కొంత మంది సభ్యులు అనేక గ్రూపుల్లో సభ్యులుగా ఉండి పెద్ద మొత్తంలో రుణాలు పొందినట్లు, ఈ రుణాల వ్యవహారంలో వైకాపా నాయకుల ప్రోద్భలం భాగస్వామ్యం ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదులపై కూడా అధికారులు విచారణ చేపట్టారు. అందులో భాగంగానే మునిసిపల్ కార్యాలయంలోనూ, రుణాలు పొందిన బ్యాంకుల్లో కూడా అధికారులు పైళ్ళను పరిశీలించినట్లు తెలిసింది. ఏది ఏమైనా కోట్లలోనే అక్రమంగా, బోగస్‌గా రుణాలు పొందినట్లు పట్టణంలో ప్రచారం జరుగుతుంది. నిజానిజాలను విచారణాధికారులు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది. అక్రమంగా రుణాలు పొందడం కానీ, భోగస్ రుణాలు కానీ పొందినట్లయితే వీటన్నింటికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు.



## ఆడిటర్ ప్రసాద్‌కు మాతృ వియోగం


పొన్నూరు, జూలై 22,ప్రభాతవార్త: బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షులు, పట్టణంలోని ప్రముఖ ఆడిటర్ పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్(పివిఎస్ఎస్‌వి ప్రసాద్) మాతృమూర్తి పులిపాక వసంతలక్ష్మి(85) మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆడిటర్ ప్రసాద్ మాతృమూర్తి వసంతలక్ష్మి మృతి వార్త విన్న అడిటర్ అభిమానులు, బంధువులు, ఆప్తులు, మాత్రులు, హితులు నేతాజీనగర్‌లోని ప్రసాద్ ఇంటికి వచ్చి వసంతలక్ష్మికి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం వ్యక్తం చేసినవారిలో బ్రాహ్మణ మహాసభ నాయకులు ఎఆర్‌కెఎస్టీ సాయి, రామశాస్త్రి, విఠల్‌ప్రసాద్, దేశిరాజు శ్రీనివాసరావు, దేశిరాజు బాలగంగాధర తిలక్, షేక్ సైఫుల్లా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్, నాగసూరి ప్రతాప్, సాయిరాంబాబు మెస్ అధినేత వెలగం విజయగణేష్‌బాబు, బోయిన శివనాగరాజు తదితరులున్నారు.



## వ్యాపారస్తులకు బెదిరింపు కాల్స్: ఆయా వర్గాల్లో ఆందోళన

పొన్నూరు, జూలై 22,ప్రభాతవార్త: పట్టణంలో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్న బడా వ్యాపారస్తులకు ఇన్‌కం ట్యాక్సు ఆఫీసర్లమంటూ ఫోన్లు వస్తున్నట్లు తెలిసింది. ఫోన్ చేసిన వారు సంబంధిత వ్యాపారి పేరు, వారు నిర్వహించే వ్యాపారం ఖచ్చితంగా తెలిజేస్తూ మాట్లాడుతున్నారు. మా ఐటీ అధికారి మీ సంస్థపై తనిఖీలు చేసేందుకు వస్తున్నారని, ఆయన వస్తే మీరు లక్షల్లో చెల్లించాల్సి వస్తుందని ఫోన్‌లో చెప్పున్నట్లు సమాచారం. ఐటీ అధికారి మీ వద్దకు రాకుండా మేము చూసుకొంటాం. మేము చెప్పే నెంబర్లకు రూ.30వేలు పంపండి అని చెప్తూ సంబంధిత నెంబర్లు కూడా ఇస్తున్నారు. వ్యాపారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోతే మళ్ళీ ఫోన్ చేసి ఏంటి మీరు మిన్నకుండిపోతున్నారు. ఐటి అధికారులు వస్తున్నారు...తర్వాత మీ ఇష్టం అంటూ హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. కనీసం పదివేలైనా పంపించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో వ్యాపారస్తులు భయాందోళనలు చెందుతున్నారు. ఇప్పటికే పలు బడా వ్యాపారాలు చేసేవారికి ఫోన్లు వచ్చినట్లు తెలిసింది.

## డివిజన్ 'గ్రీవెన్స్' కు 10అర్జీలు



తెనాలి, జులై 22 ప్రభాతవార్త : డివిజన్‌లోని వివిధ గ్రామాల నుండి సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి 10అర్జీలు వచ్చినట్లు సబ్ కలెక్టర్ ప్రకర్‌జైన్ పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమం సబ్ కలెక్టర్ ప్రకర్‌జైన్ అధ్యక్షతన నిర్వహించగా వివిధ విభాగాల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. గ్రీవెన్స్‌కు 10 అర్జీలు వచ్చినట్లు సబ్ కలెక్టర్ మీడియాకు తెలిపారు. వచ్చిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించే విధంగా ఆయా విభాగాలకు అర్జీలను పంపడం జరిగిందన్నారు.

## మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా పున్నారావు

చెరుకుపల్లి, జులై 22, ప్రభాతవార్త : చెరుకుపల్లి మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాగుల పున్నారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగుల పున్నారావును మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన నాగుల పున్నారావును పలువురు డీలర్లు అభినందించారు.



## శ్రీసాయిబాబా మందిరంలో అన్న సంతర్పణ



గుంటూరు స్పోర్ట్స్, జూలై 22, ప్రభాతవార్త : గురుపూర్ణిమ సందర్భంగా శ్రీసాయిబాబా మందిరంలో హోమం, అభిషేకం,పూజ అన్నప్రసాద సంతర్పణం జరిగాయి.వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సాంబప్రసాద్, యండవల్లి విష్ణు,పవన్,భవాని,శివాని, శివకుమారి,సాయిరామ్ ,శివకృష్ణ,రాంసాయి, నవీన్,డాక్టర్ వైవిఎస్ ప్రభాకర్,ఎం.మధు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీయుల సమగ్రాభివృద్ధికి విద్య మాత్రమే దోహదం

### --పద్మశాలీయ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు గుర్రం చిన వీరయ్య

గుంటూరు కల్చరల్,జూలై 22,ప్రభాతవార్త : ఆదిమ మానవుడికి తన చేతి కళా నైపుణ్యంతో వస్త్రాలు అందించి నాగరిక మానవుడిగా తీర్చిదిద్దిన పద్మశాలీలు ఆధునిక యంత్రాలు రావడం వల్ల కులవృత్తి కొరగాని నేపథ్యంలో ఉన్నత విద్యావంతులుగా ఎదగడం ద్వారానే సామాజిక,రాజకీయ,ఆర్థిక



స్వాతంత్రాలను అందిపుచ్చుకుంటారని గుంటూరు నగర పద్మశాలీయ సంఘం అధ్యక్షులు గుర్రం చినవీరయ్య పేర్కొన్నారు.నగర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 500మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు,నోటు పుస్తకాలు,ఇతర విద్య ఉపకరణాలతో పాటు ఇంటర్మీడియట్,పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించే కార్యక్రమం స్థానిక గుజ్జనగుండ్ల ప్రగడ కోటయ్య చేనేత భవన్ సమావేశ మందిరంలో జరిగింది.సభకు అధ్యక్షత వహించిన నగర అధ్యక్షులు చిన వీరయ్య మాట్లాడుతూ గత 22సంవత్సరాలుగా దాతల సహకారంతో నగర పద్మశాలి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా గోలి ద్రాక్షాయమ్మ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వారిచే పది మందికి రూ.2వేలు చొప్పున,పదవ తరగతి,ఇంజనీరింగ్,పాలిటెక్నిక్‌లలో ఉత్తమ ప్రతిభ చూపిన 20మందికి రూ.2వేలు చొప్పున మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు.కార్యక్రమంలో రైల్వే సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ జి.సూర్యనారాయణ,డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు,డాక్టర్ అందే వెంకటేశ్వరరావు,విద్యావేత్త మురుగుడు శ్రీహరి,విశ్రాంత బ్యాంక్ ఉన్నతాధికారులు ఆకురాతి అమర్‌నాథ్,రామనాధం పరమేశ్వరరావు,కార్యంపూడి వాసుదేవరావు,సంఘం ప్రధాన కార్యదర్శి పడవల రఘురామ్,గోలి వెంకటేశ్వరరావు,గోలి వెంకట సుబ్బారావు,యంగల శ్రీధర్,వెనిగళ్ళ శ్రీనివాసరావు,మాచర్ల చిన రాఘవయ్య,చిలువేరు గణేష్,జొన్నాదుల సురేష్‌బాబు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ టీచర్స్ సీనియారిటీ కోల్పోని జిల్లా యూనిట్‌గా బదిలీలు కల్పించాలి ..

గుంటూరు విద్య,జూలై 22,ప్రభాతవార్త : మున్సిపల్ టీచర్స్ బదిలీల వల్ల సీనియారిటీ కోల్పోని జిల్లా యూనిట్‌గా బదిలీలను కల్పించాలని,మున్సిపల్ ఎడ్యుకేషనల్ సర్వీస్ రూల్స్ విడుదల తర్వాతే మున్సిపల్ ఉపాధ్యాయులను బదిలీ జరపాలని ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీల పరంగా ఎదురొంటున్న ఇబ్బందులను కష్టాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు.ప్రభుత్వం పురపాలక ఉపాధ్యాయులను మరిచినట్లు తెలిపారు. మున్సిపాల్ ఉపాధ్యాయులకు 2000 సంవత్సరం నుండి డిఎస్సీ రిక్రూట్‌మెంట్ ద్వారా జిల్లా యూనిట్‌గా నియమించబడుతూ నేటికి 24సంవత్సరాలు పూర్తయిందని పేర్కొన్నారు.నాటి నుంచి నేటి వరకు కోరుకున్న వారికి జిల్లా యూనిట్‌గా కొందరికి మాత్రమే బదిలీలు జరిగాయని,ఒక్కసారి 2018లో 6సంవత్సరాల క్రితం నిర్వహించడం జరిగిందనీ వెల్లడించారు.చేయక చెయ్యక ఒక్కసారి చేపట్టిన సదరు బదిలీలు కూడా మున్సిపల్ చట్టాల్లో ఎక్కడా లేని విధంగా మున్సిపల్ ఉపాధ్యాయులను గ్రేటర్,కార్పొరేషన్,మున్సిపల్ ఉపాధ్యాయులుగా విభజిస్తూ ఒకే జిల్లాలో మున్సిపల్ టీచర్స్‌ని నాన్ లోకల్‌గా పరిగణిస్తూ జీరో సర్వీస్ (సీనియారిటి మొత్తం కోల్పోయే) బదిలీలు ఇచ్చారని వెల్లడించారు.దీనితో జిల్లా యూనిట్‌గా బదిలీలు కోరుకున్నవారు జీవితకాలంలో పదోన్నతి పొందే అవకాశం కోల్పోయారని వాపోయారు.ఇది 1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ స్ఫూర్తికి విరుద్ధం అని తెలిపారు. ఉదాహరణకు కృష్ణజిల్లాలో ఉన్నవి మూడు యుఎల్‌బి లు వాటిలో ఒకటి విజయవాడ గ్రేటర్ కార్పొరేషన్ గాను,రెండోది మచిలీపట్నం కార్పొరేషన్‌గాను,మూడోది గుడివాడ మున్సిపాలిటీగాను విడదీసి,వీటిలో దేనికి బదిలీ కావాలన్నా సీనియార్టి మొత్తం కోల్పోయి వెళ్ళే యుఎల్‌బి లో ఆఖరిస్థానంలో ఉండాల్సిన సర్వీస్ రూల్స్ 2016లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ వారు,2023లో స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ వారు కల్పించారని తెలిపారు.అంటే బదిలీ అయితే వెళ్ళిన చోట కొత్తగా ఉద్యోగం వచ్చినట్లే,ఇప్పుడు 2018మాదిరి కోరుకున్న వారికి బదిలీలు నిర్వహించినా,ప్రస్తుత అసంబద్ధ సర్వీసు రూల్స్ ప్రకారం సాధారణ బదిలీలు నిర్వహించినా,తన 24సంవత్సరాల సీనియారిటీని కోల్పోయి తనకన్నా 24సంవత్సరాల జూనియర్ క్రింద పనిచేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.ఇది జీవో 84 స్ఫూర్తికి విరుద్ధం అని అన్నారు.ఈ అసంబద్ధాలను సరిచేస్తూ మున్సిపల్ టీచర్స్ బదిలీల వల్ల సీనియారిటీ కోల్పోని జిల్లా యూనిట్‌గా బదిలీలను కల్పించాలని కోరారు.కోర్టు కేసు ఉన్న నేపథ్యంలో అడహాక్ గా జిల్లా యూనిట్‌గా మున్సిపల్ ఎడ్యుకేషనల్ సర్వీసు రూల్స్ విడుదల చేసి బదిలీలు పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేయడమైంది.కనీసం జరగబోయే పని సర్దుబాటులోనైనా ఉమ్మడి జిల్లాలో,జిల్లా యూనిట్‌గా సర్‌ప్లస్ ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయులను వారి కుటుంబాలకు చేరువలో ఉన్న పురపాలక లేక నగరపాలక అనే తారతమ్యం లేకుండా వారిని డిప్యూటేట్ చేసి వారిని తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ పడుతున్న బాధలో కొంతైనా ఉపశమనం కల్గించాలని ప్రొగ్రెస్ యు మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు కోరారు.

## వీసి ప్రొఫెసర్ గంగాధర్‌కు సన్మానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 22,ప్రభాతవార్త : వర్సిటీ ఇన్‌చార్జ్ ఉపకులపతి గా నియమితులైన ఆచార్య కె.గంగాధరరావును సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం



అలూమ్ని అసోసియేషన్ సన్మానించింది.ప్రొఫెసర్ గంగాధరరావు ఈ విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పట్టాను పొందారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థిగా అదే విశ్వవిద్యాలయం ఉప కులపతిగా నియమించబడటం చాలా ముదావహం అని పూర్వ విద్యార్థుల సంఘం తరుపున అభినందనలు,హార్షాన్ని తెలియజేసి సన్మానించారు.కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల సంఘ డైరెక్టర్ జి.వి.ఎస్.ఆర్.ఆంజనేయులు,కోశాధికారి డాక్టర్ బి.నాగరాజు,స్టాటిస్టిక్స్ రీసెర్చ్ స్కాలర్ నందిని,కార్యాలయ సిబ్బంది సురేష్,నాగలక్ష్మి లు హాజరయ్యారు.

## ఆర్కిటెక్చర్ విద్యార్థి పరిశోధన పత్రానికి అవార్డు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 22,ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆర్కిటెక్చర్ కోర్సు చదువుతున్న బిపిఎస్ గణేష్‌కు ఉత్తమ పరిశోధన పత్ర పురస్కారం లభించింది.ఈనెల 20,21తేదీల్లో విజయవాడలో జరిగిన జాతీయ వాస్తు శిల్పుల సదస్సులోపాల్గొన్న గణేష్ తన ప్రతిభతో అవార్డు పొందాడు.తన పాఠ్యాంశంలో భాగంగా రూపొందించిన ఆటోమొబైల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కి ఈ అవార్డు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఈ.శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఆటోమొబైల్ సర్వీసింగ్ సెంటర్లలో లభించే వివిధ సేవలను ఒకేచోట లభించే విధంగా ఉండి డిజైన్ రూపొందించడం జరిగింది.ఆటోమొబైల్ సర్వీస్ సెంటర్‌ను నమూనాగా తీసుకొని దీన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా వచ్చిన నమూనాల్లో ఉత్తమ నమూనాకు గాను లభించే అవార్డు గణేష్‌కు దక్కడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ పరిశోధనకు పర్యవేక్షకులుగా అధ్యా పకులు పార్థసారధి వ్యవహ రించారు. గణేష్ ను విశ్వవిద్యా లయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధర్‌రావు అభినం దించారు.రిజిస్ట్రార్ ఆచార్య సంధ్యకోల్,కళాశాల కోఆర్డినేటర్ నిరుపమా,తదితర అధ్యాపకులు అభినందించారు.



## ఈసారైనా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి న్యాయం జరగాలి

గుంటూరు కల్చరల్,జూలై 22,ప్రభాతవార్త : ఈ సారైనా రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి న్యాయం చేయాలని,రాజధానికి,పోలవరానికి నిధులు కేటాయించాలని ప్రత్యేకహోదా పై సానుకూలంగా స్పందించాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మేధావులు,విద్యావంతులు విజ్ఞప్తిచేశారు.సమావేశంలో రాజ్యాంగ చర్చావేదిక కార్యదర్శి ఎ.హరి మాట్లాడుతూ ఇంతకాలంగా ఆంధ్రప్రదేశ్ పై కేంద్రం పూర్తి నిర్లక్ష్య దోరణితో వ్యవహరించిందని,ఇప్పుడు మారిన రాజకీయ పరిస్థితుల్లో పదేళ్ళ విభజిత ఆంధ్రప్రదేశ్‌కు వరాల జల్లు కురిపిస్తారనే ఆశతో రాష్ట్రప్రజలు ఉన్నారన్నారు.మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ పోలవరం ముంపు ప్రాంతాలకు పునరావాస ప్యాకేజి ఇవ్వలేదని రైల్వే ప్రాజెక్టుల పై నిర్లక్ష్యం చూపారని అన్ని బడ్జెట్‌లలో విసిరేసినట్లుగా రాష్ట్రానికి కేంద్రం నిధులు కేటాయించిందన్నారు.సమావేశంలో అర్థశాస్త్ర అధ్యాపకులు సుబ్బారెడ్డి,విద్యావేత్త ఎస్.రవిబాబు తదితరులు ప్రసంగించారు.

## నదిలోకి అధిక నీరు: రైతులు జాగత్త్రలు పాటించాలి: తహశీల్దార్ శ్రీనివాసులు

కొల్లిపర,జూలై 22 ప్రభాతవార్త: కృష్ణానదికి అధిక నీరు వస్తుందని...రైతులు తగిన జాగత్రలు పాటించాలని తహశీల్ధార్ శ్రీనివాసులు అన్నారు.సోమవారం మండలంలోని వల్లభాపురం



,మున్నంగి,పిడపర్రు,పిడపర్తిపాలెం,కొల్లిపర,అన్నవరం లంక రేవుల్లోకి నీరు చేరటంతో రాకపోకలు స్థంబించాయి.దీంతో నదిని పరిశీలించిన శ్రీనివాసులు మాట్లాడుతూ రేవుల్లో ఎవరూ వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు.పడవ నడిపే జాలర్లు తగిన జాగత్తలు పాటించాలని హెచ్చరించారు.

## నిల్వ నీటిని బయటకు పంపితే మొలక శాతం వస్తుంది: ఏవో వెంకట్రావు

కొల్లిపర,జూలై 22 ప్రభాతవార్త: వెదపద్దతి ద్వారా వేసిన వరినాట్లు మొలకరాని పొలాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించినట్లయితే మొలక రావటానికి అవకాశం ఉందని ఏవో వెంకట్రావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని చివలూరు ,కొల్లిపర, సిరిపురం తదితర గ్రామాల్లో వరినాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ వెదపద్ధతి ద్వారా వేసిన నాట్లు 10 నుంచి 30 రోజుల వయస్సులో ఉన్నాయన్నారు. పొలాల్లో పూర్తిగా నీటిని బయటకు పంపించి ఎకరానికి ఒక బస్తా డీఏపి,25 కిలోల యూరియా,20 కిలోల మ్యూరేట్ ఆఫ్ ఫొటాష్ ఎరువులను తీసుకోవాలన్నారు.



## 'అందుబాటులో కందిపప్పు...పేదలు సద్వినియోగం చేసుకోవాలి'

కొల్లిపర,జూలై 22 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం తక్కువ ధరకు కందిపప్పును అందిస్తుందని తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు కందిపప్పు కొనుగోలు కేంద్రాన్ని తహశీల్ధార్ శ్రీనివాసులు కూటమి నాయకులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కందిపప్పు మార్కెట్‌లో రూ.180 ఉందని దానిని ప్రభుత్వం రూ.160 లకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అందిస్తుంది కావున పేద ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో జీఎస్‌డీటీ జేవిఎస్ఎన్ మూర్తి నాయకులు భీమవరపుకిషోర్‌రెడ్డి,యర్రు వెంకయ్యానాయుడు,భీమవరపు వేణుగోపాలరెడ్డి,గుదిబండి గోవర్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డికి పలువురు నేతలు పరామర్శ

కొల్లిపర,జూలై 22 ప్రభాత వార్త: అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఎం సీనియర్ నాయకుడు గుదిబండి నాగిరెడ్డిని కొల్లిపరలోని ఆయన స్వగృహంలో ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు.ఆయన కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



## విద్యా బోధనలో మెలకువలు నేర్పడమే శిక్షణ లక్ష్యం

తెనాలి, జులై 22 ప్రభాతవార్త : విద్యాబోధనలో ఉపాధ్యాయులకు మెరుగైన సమాచారంతో పాటు మెళుకువలు నేర్పడమే శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని టీచ్ టూల్ ట్రైనింగ్ ఫోగ్రామ్ స్టేట్ అబ్జర్వర్ బి.అఖిల్ పేర్కొన్నారు. స్దానిక కొత్తపేటలోని సెయింట్ జాన్స్ స్కూల్ ప్రాంగణంలో ఉపాధ్యాయులకు గత పది రోజులుగా థర్డ్ స్పెఫ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు వచ్చిన స్టేట్ అబ్జర్వర్ బి.అఖిల్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. రాష్ట్రంలో సమగ్ర శిక్షా సహకారంతో ఎన్‌సిఆర్‌టి ఆధ్వర్యంలో బోధనా, సాధనాల ఆధారంగా తరగతి పరిశీలన అనే అంశంపై చేపట్టిన శిక్షణా కార్యక్రమం మొదటి రెండు స్పెఫ్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి డివిజన్‌లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్ఎంపిలు పాల్గొన్నారని చెబుతూ పలు దేశాలలో తరగతి గదిలో బోధనా కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశోధన చేసి బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించే ఉద్దేశ్యంతో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు శిక్షణా తరగతులు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు మేకల లక్ష్మీనారాయణ, జయంత్‌బాబు, అకడమిక్ మానిటర్ ఆఫీసర్ సాయిప్రసాద్, టీచర్‌మెంటార్స్ పి.పద్మ యు.ప్రసాద్, జి.వి.బాలసుందర్, ఎం.అభిగయల్, ఎన్.విజయలక్ష్మీ, శ్రీమన్నారాయణ, పద్మావతి, కో ఆర్డినేటర్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యా రంగానికి సాంబశివరావు సేవలు స్ఫూర్తిదాయకం: హెనీ క్రిస్టినా

తెనాలి, జులై 22 ప్రభాతవార్త : రావినూతల సాంబశివరావు విద్యా రంగానికి అందించిన సేవలు నిరుపమానమని ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని జడ్‌పి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అన్నారు. మండలంలోని అంగలకుదురు జడ్‌పి హైస్కూల్లో సోమవారం రావినూతల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంబశివరావు శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న హెనీ క్రిస్టినా మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా రావినూతల ట్రస్టు ద్వారా ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి వారి ఉన్నత విద్యలకు తగు ప్రోత్సాహాన్ని అందించే విధానం అభినందనీయమన్నారు. అదే విధంగా వివిధ రంగాల్లో సమాజ ప్రయోజనానికి పాటుపడుతున్న వారిని గుర్తించి సత్కరించే సంప్రదాయం స్ఫూర్తిదాయకమన్నారు. సభకు అధ్యక్షత వహించిన మాజీ జడ్‌పిటిసి శాఖమూరి నారాయణప్రసాద్ మాట్లాడుతూ రావినూతల ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అనంతరం విద్యలో ప్రతిభ కనబరచిన 25మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. అదే విధంగా విశిష్ట పురస్కార గ్రహీతలుగా లక్కరాజు సాయి, అయినాల మల్లేశ్వరరావు, వీరవల్లి మురళి, జి.శ్రీనివాసులను సంస్థ ద్వారా ఘనంగా సత్కరించారు. ఇదే సందర్భంలో రావినూతల ఫౌండేషన్ లోగోను హెనీ క్రిస్టినా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగలకుదురు గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, స్కూల్ ప్రధానోపాధ్యాయుని అనురాధ, గరికపాటి సుబ్బారావు, అబ్బరాజు తిమ్మరస్సు,రావినూతల కుటుంబ సభ్యులు



## జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో హరిహంసిక విద్యార్థుల ప్రతిభ

తెనాలి, జులై 22 ప్రభాతవార్త : జిల్లా స్థాయిలో సీనియర్, జూనియర విభాగాల్లో బాపట్ల జిల్లా పల్లెకోన గ్రామంలో ఆత్మకూరు తైక్వాండో సంస్థ ఈనెల 21న నిర్వహించిన పోటీల్లో తెనాలి పట్టణానికి చెందిన హరిహంసిక తైక్వాండో సంస్థ విద్యార్థులు విశేషంగా 10మంది బంగారు పతకాలు, ఆరుగురు వెండి పతకాలు, ఏడుగురు కాంస్య పతకాలు సాధించడం పట్ల సంస్థ నిర్వాహకులు హర్షం ప్రకటించారు. పోటీల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని రూ.10వేల నగదును కూడా గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులను సంస్థ నిర్వాహకులు ఎం.సత్యనారాయణ, కోచ్ కిరణ్‌రెడ్డిలు అభినందించారు.




# అధ్యక్ష ఎన్నిక బరిలోకి కమలా హ్యారిస్!

## బైడెన్ విరమణతో డెమోక్రాట్ల మద్దతు ఆమెకే!



**వాషింగ్టన్,జులై 22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసునుంచి డెమొక్రాట్ అభ్యర్థిగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ వైదొలగడంతోపాటు ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వానికి మద్దతు పలకడంతో ఇపుడు డెమోక్రాట్ల కళ్లీన్నీ కమలాపైనే పడ్డాయి. కొత్త అధ్యక్ష నామినీగా అమె పేరు అమెరికా రాజకీయాల్లో ఇపుడు జోరుగా వినిపిస్తోంది. ఎన్నికలకు ఇంకా 109 రోజులున్నప్పటికీ కమలా తన అభ్యర్థిత్వం కోసం చివరి నిమిషం వరకూ కృషి చేస్తానని డెమొక్రాట్ల జాతీయ సదస్సులో తనపేరు ఖరారుచేస్తారన్న ధీమాతో ఉన్నారు. బైడెన్ నిర్ణయం వెలువడిన వెంటనే డెమొక్రాట్‌పార్టీనేతలు అత్యవసరంగా భేటీ అయి ప్రస్తుత కఠిన ఎన్నికల్లో ఎవరైతే గెలుపుసాధిస్తారన్న అంశంపై విస్తృత చర్చలు జరిపారు. అయితే అందరినోటా కమలా హ్యారిస పేరే వచ్చింది. ప్రస్తుతం అమెరికన్లలో పునరుత్పాదక స్వేచ్ఛ, తుపాకీ హింస కట్టడి, వాతావరణ పరిరక్షణ, న్యాయవ్యవస్థ ప్రక్షాళన, ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం వంటివి కీలకం అని ప్రభుత్వ డెమొక్రటిక్ కమిటీస్ అధ్యక్షుడు కెన్ మార్టిన్ అన్నారు. ప్రస్తుతం వీటిని గాడిలో పెట్టే సామర్థ్యం ఒక్క కమలా హ్యారిస్‌కే ఉన్నందున ఆమెకే అభ్యర్థిత్వం దక్కే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే మాజీఅధ్యక్షుడు బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్‌లు ఆమెకు మద్దతుప్రకటించడంతో మరింతగా డెమొక్రాట్ ప్రతినిధులు ముందుకు వస్తున్నారు. అయితే రేసులో కమలా కాకుండా మరో ఇద్దరు గవర్నర్ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. కాగా నవంబరు ఎన్నికల కోసం ఇప్పటికే 107 రోజులున్నందున దేశం మొత్తం పర్యటించి ట్రంప్‌ను ఓడించేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని కమలా హ్యారిస్ ప్రకటించారు. అయితే కొందరు పార్టీలోని శక్తివంతమైన నాయకులు కూడా ఆమెను వ్యతిరేకిస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రతినిధుల సభలో స్పీకర్ నాన్సీ పెలోసీ ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా మౌనంగానే ఉన్నారు. కాగా వచ్చేనెల 19 నుంచి 22వ తేదీల మధ్య చికాగోలో జరిగే సమావేశంలోనే అభ్యర్థిని ఎన్నుకుంటారు. సుమారు 4700 మంది డెమొక్రాట్ ప్రతినిధులు అధ్యక్ష అభ్యర్థిని ఎంపిక చేస్తారు. ప్రతినిధులతోపాటు,నూర్ డెలిగేట్లు, మాజీ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యక్షులు మద్దతును హ్యారిస్ కూడగట్టాల్సి ఉంటుంది. జో బైడెన్ ఎన్నికల రేసునుంచి నిష్క్రమించడమే మంచిదని మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా హితవు పలికిన సంగతి తెలిసిందే. ఈకోణంనుంచి చూస్తే కమలా హ్యారిస్‌కు మాజీ అధ్యక్షుల నుంచి కూడా మద్దతు పెరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది. తన వాగ్ధాటి, పాలనానుభవం, విదేశాంగ, రక్షణ విధానాలపై పూర్తి అవగాహన ఉన్న కమలా హ్యారిస్ అయితేనే అమెరికా మరోసారి గొప్పదేశంగా భాసిల్లుతుందన్న భావన డెమొక్రాట్లలో వ్యక్తం అవుతోంది. ఇందుకోసం వచ్చేనెలలో జరిగే మొత్తం డెలిగేట్ల సభకోసం దేశ పౌరులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. రిపబ్లికన్ ఉపాధ్యక్ష అభ్యర్థి భార్య ఉష చిలకూరి భారతీయ మూలాలున్న మహిళలాగే కమలా హ్యారిస్‌కు సైతం భారతీయ మూలాలున్నాయి. ఆమె కనుక అధ్యక్ష ఎన్నికల్లో గెలిచినట్లయితే అమెరికా మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలు కావడంతోపాటు మొదటిసారిగా ఆఫ్రో అమెరికన్ మహిళ అగ్రరాజ్యం అధ్యక్ష పీఠం అధిష్టించినట్లవుతుంది. ఇప్పటికే కమలా హ్యారిస్ డొనాల్డ్‌ట్రంప్‌ప్రాజెక్టు 2025ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ట్రంప్ గెలిస్తే అమెరికాలో మళ్లీ హింసప్రజ్వరిల్లుతుందన్న భావనను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ట్రంప్ వైఫల్యాలను ఎత్తిచూపిస్తూ బైడెన్ హయాంలో సాధించిన విజయాలు, అధిగమించినలక్ష్యాలను ఆమె చెపుతూ వస్తున్నారు. వచ్చేనెల 22వ తేదీతో కమలా హ్యారిస్ భవిష్యత్తు తేలిపోతుందని అంచనా. ఇప్పటివరకూ నాన్సీ పెలోసీకానీ,మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకానీ కమలా హ్యారిస్ పేరును ప్రస్తావించలేదు,మద్దతివ్వలేదు. కమలా హ్యారిస్‌తోపాటు ప్రస్తుతం పోటీలో మిచిగాన్ గవర్నర్ గ్రెట్చెన్ విట్‌మర్, కెంటకీ గవర్నర్ ఆండీ బెషీర్‌లు కూడా ఉపాధ్యక్ష రేసులో నిలిచారు. డెమొక్రాట్ నేషనల్ చైర్ చీఫ్ జైమీ హ్యారిసన్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో పార్టీ సత్వరమే తన నిర్ణయం ప్రకటిస్తుందన్నారు. కాలిఫోర్నియా అటార్నీ జనరల్‌గా పనిచేస్తూ 2020లో డెమొక్రట్ అధ్యక్ష రేసులోకి కూడా వచ్చారు. బైడెన్ నామినేషన్ సాధించి హ్యారిస్‌ను ఉపాధ్యక్షురాలిగా ఆనాడు ప్రకటించారు. విదేశాంగ విధానాల్లో బైడెన్ విధానాలకే ఆమె మద్దతిచ్చారు. చైనా, ఇరాన్, ఉక్రెయిన్‌లపట్ల సానుకూలంగా ఉన్న హ్యారిస్ ఇజ్రాయిల్‌పట్ల మాత్రం గాజాయుద్ధంపై కఠినంగా వ్యవహరించారు. ఈనెల 15,16తేదీల్లో ఇప్సాస్ నిర్వహించిన పోల్ సర్వేలో హ్యారిస్, ట్రంప్ ఇద్దరుకూడా 44శాతం మద్దతును కూడగట్టుకున్నారు. అదే ట్రంప్ బైడన్ల మధ్య అయితే 43 శాతం, 41శాతంగా వచ్చాయి. రెండు పర్సంటేజి పాయింట్లు తేడా కనిపించింది. కమలా హ్యారిస్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంకోసం యాక్ట్‌బ్లూ అనే సంస్థ 46.7 మిలియన్ డాలర్లను సేకరించింది. ఇపుడుబైడెన్‌కు లభించిన 95మిలియన్ డాలర్లనుకూడా హ్యారిస్‌కేబదలాయిస్తారని ఒక అంచనా. కమలా పేరు ప్రకటించిన కొన్ని గంటల్లోనే చిన్నమొత్తాల్లో వచ్చినవిరాళాలే 27.5 మిలియన్ డాలర్లు ఉన్నట్లు యాక్ట్ బ్లూ ప్రకటించింది.



## అమెరికా నైట్ క్లబ్‌లో కాల్పులు ముగ్గురు మృతి

**వాషింగ్టన్, జులై 22:** అమెరికాలో మళ్లీ కాల్పుల మోత మోగింది. ఓ దుండగుడు నైట్ క్లబ్‌లోని 19 మందిపై విచక్షణ రహితంగా కాల్పులకు తెగబడ్డాడు.ఈ ఘటన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మిసిసిపీలో చోటు చేసుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ఇండియాలోని చర్చి స్ట్రీట్‌లో ఉన్న నైట్ క్లబ్‌లో ఓ దుండగుడు తుపాకీ కాల్పులు జరిపాడు. మొత్తం 19 మందిపై కాల్పులు జరపగా ముగ్గురు యువకులు అక్కడికక్కడే మరణించారు. 16 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. అనంతరం నిందితుడు అక్కడినుంచి పరారయ్యాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులను ఆస్పత్రికి తరలించారు. దుండగుడు కాల్పులు జరపడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇటీవల ఇం డియానాలో భారత సంతతి వ్యక్తిపై ఓ డ్రైవర్ కాల్పులు జరిపాడు.

కారును ఢీకొన్న విషయంపై ఇద్దరి మధ్య వాగ్వదం జరగడమే అదుకు కార ణం, దీంతో ఆగ్రహానికి గురైన డ్రైవర్ ఆవ్యక్తి మెడపై కాల్పులు జరిపాడు. చికిత్స పొందుతూ బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు.


## విశ్వాస పరీక్షలో నెగ్గిన ఓలీ

**ఖాట్మండు, జులై 22:** నేపాల్ ప్రధాని కెపిశర్మ ఓలి పార్లమెంటులో జరిగిన విశ్వాస పరీక్షలో నెగ్గారు. ఆయనకు మూడింట రెండొంతుల మెజారిటీ లభించింది. ఆయనకు అనుకూలంగా 188 ఓట్లురాగా వ్యతిరేకంగా 74ఓట్లే వచ్చాయి. 72 ఏళ్ల ఓలీకి విశ్వాస పరీక్షలో నెగ్గడానికి 138 ఓట్లు అవసరమయ్యాయి. అంతకంటే అధికంగా ఆయన మద్దతు సాధించారు. వారం కిందట ఆయన నేపాల్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు ఓలీ నియామకాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనానికి నేపాల్ సుప్రీంకోర్టు సిఫార్సు చేసింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి నేపాలీ కాంగ్రెస్‌తో కుదుర్చుకున్న రహస్య ఒప్పందాన్ని ఓలీ బయటపెట్టారు. రెండేళ్ల తర్వాత అధికారాన్ని ఆ పార్టీ నేత షేర్ బహదూర్ దేవ్‌బాకు అప్పగించాలనేది ఆ ఒప్పంద సారాంశం.



## భారత్‌లో పెరుగుతున్న మానసిక రుగ్మతలు

### ఆర్థిక సర్వేల్లో ప్రస్తావన



**న్యూఢిల్లీ,జులై 22:** దేశ ప్రజల్లోమానసిక ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. దీనివల్ల వ్యక్తుల శారీరక ఆరోగ్యంపైనా ఎక్కువప్రభావం పడుతున్నట్లు ఆర్థికసర్వేలో ప్రస్తావించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో ఆర్థికసర్వేను ప్రవేశపెట్టారు. 2015-16 జాతీయ మానసిక ఆరోగ్యసర్వే ప్రకారం దేశవ్యాప్తంగా 10.6శాతం వృద్ధుల్లో ఈ మానసిక ఒత్తిళ్లు అధికంగా ఉన్నట్లు తేలింది. వీరంతా కూడా 70 నుంచి 92 శాతం విభిన్న మానసిక రుగ్మతలతో బాధపడుతున్నట్లు ఆర్థిక సర్వేలోప్రస్తావించారు. ఇందుకోసం ఒక ప్రత్యే విధివిధానానిన రూపొందించాలని కూడా సిఫారసు చేసారు. మానసిక రుగ్మతల కారణంగా దేశంలో ఉత్పాదకత దెబ్బతింటుందని ఇందుకు పర్యావరణ సమతుల్యత కూడా ఒక కారణం అవుతుందని చెపుతున్నారు. ఈపరిస్థితులు గ్రామీణ ప్రాంతాలకంటే పట్టణప్రాంతాల్లోనే ఎక్కువ కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 6.9శాతం మందికి ఈసమస్య ఉంటే పట్టణ ప్రాంతాల్లో 13.5శాతంగా ఉంది. అలాగే పట్టణ నాన్‌మెట్రో నగరాల్లో 4.3శాతంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్న ప్రజానీకం ఉన్నారు. 25నుంచి 44 ఏళ్ల మధ్యవసువారిలో ఎక్కువగా ఈ మానసిక అనారోగ్యం ప్రాప్తిస్తోందని సర్వేలో వెల్లడించారు. కొవిడ్ మహమ్మారితో ఈపరిస్థితి మరింతపెరిగింది. 11శాతం మంది విద్యార్థుల్లో ఎక్కువ మానసిక అసహనం, ఒత్తిడితో బాధపడుతున్నారు. 14శాతం మంది ఒక్కసారిగా తీవ్రస్థాయి ఉద్వేగానికి లోనవుతున్నారు. 43శాతం మంది తీరుతెన్నులు తరచూ మారిపోతున్నాయని పరీక్షల ఫలితాలు కూడా ఇందుకు ఒక కారణం అవుతున్నట్లు సర్వేలో ఉటంకించారు. మానసిక దౌర్బల్యం పెరుగుతుంటే ఆ ప్రభావం ఉత్పాదకతపై పడుతుందని, గైర్హాజరు ఎక్కువ ఉంటుందని, దీనివల్ల ఉత్పత్తి తగ్గుతుందని ఆరోగ్య వ్యయాలు మరింతగా పెరుగుతుం టాయని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఈ మానసిక అనారోగ్యంపై అవగాహన లేకపోవడం కూడా కేసులు పెరగడానికి కారణం అవుతోంది. ప్రజల్లో చులకన భావం వస్తుందన్న భావన కూడా పెరుగుతుండటం కూడా కేసులు పెరుగుదలకు దోహదం చేస్తోంది. ఇందుకోసం క్షేత్రస్థాయినుంచి కార్యాచరణ అవసరం అవుతుందని, ముందు సామాజిక రుగ్మతలనుంచి బైటికి రావాలని, శారీరక రుగ్మతలను అందరూ సానుకూల స్వభావంతో అర్థంచేసుకునేవిధంగా అవగాహన పెంపిందించాలని, అదే సమయంలో సరైన చికిత్స కూడా అవసరం అవుతుందని ఆర్థికసర్వేలో ఉటంకించారు. చిన్నపిల్లలు, విద్యార్థులు, యుక్తవయసు వారిలో ఎకుసకవగా కనిపిస్తోంది. ఇంటర్నెట్ అతిగా వినియోగించడం, సోషల్ మీడియాలో ఎక్కువసేపు గడపడం, చిన్నపిల్లలు కూడా ఎక్కువ నెట్ వినియోగించడం వంటివి సమస్యలుగా ఉన్నాయి. ముందు సైబర్ బుల్లీయింగ్ నిలిపివేయాలని కూడా సర్వేలో సూచించారు. 2021 అధ్యనంలో మొబైల్‌ఫోన్లు, ఇతర ఉపకరణాల వినియోగంవల్ల చిన్నారుల్లో మానసిక ఒత్తిడిప ఎరుగుతున్నట్లు గుర్తించారు. 23.8శాతం మంది చిన్నారులు స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నారు. 37.2శాతం మంది చిన్నారులు ఈ ఫోన్ల వినియోగంవల్ల చదువుపై శ్రద్ధ చూపించలేకపోతున్నట్లు కూడా అధ్యయనంలో స్పష్టం అయింది.



## ఉత్పత్తి రంగానికి ప్రైవేటు పెట్టుబడులు మరింత అవసరం

### ఆర్థికసర్వే విశ్లేషణ

**న్యూఢిల్లీ, జులై 22:** ప్రైవేటురంగ పెట్టుబడులన ప్రోత్సహించడంద్వారా దేశంలోప్రతిభను ప్రోత్సహించి ఉత్పత్తిరంగాన్ని మరింత పెంచాలని పెట్టుబడులు పెంచుకోవడంతోపాటు మరింతగా నిపుణులైన ప్రతిభకలిగిన ఉద్యోగులు అవసరం అవుతారన్నారు. వ్యవసాయ రంగం, ఎంఎస్‌ఎంఇలు, విద్య, ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలు ఎక్కువ కీలకం అవుతాయన్నారు. ద్రవ్యోల్బణ కట్టడికిసైతం మరింత చర్యలు చేపట్టాలన్న సర్వేపై నిపుణులు కూడా ఏకీభవిస్తున్నారు. ఆహార ద్రవ్యోల్బణం అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉంది. మధ్యంతరకాలంలో అభివృద్ధికి, ద్రవ్యోల్బణం లింక్ అవుతుందని వీటిని సమన్వయంచేసుకుంటూనే వృద్ధిదిశగా భారత్‌ముందుకు పోతున్నట్లు సర్వేలో ప్రస్తావించారు. ప్రభుత్వరంగ పెట్టుబడులు, వ్యయంతోపాటు ప్రైవేటురంగ పెట్టుబడులు మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే నిపుణులైన ఉద్యోగులతో మరింతగా లక్ష్యసాధనకు దూసుకుపోవచ్చుని, భౌతికంగాను, డిజిటల్ కనెక్టివిటీ పరంగా కూడా ప్రభుత్వ సామర్థ్యం మరింతపెరుగుతుందని ఆర్థికసర్వేలో ప్రస్తావించారు. భారత్‌లో పెట్టుబడులు కరోనాకు ముందున్న కాలం కంటే ఎక్కువగానే వస్తున్నట్లు ప్రస్తా వించింది. ఇందుకు సంబంధించి పెట్టుబడిదారులకు, విదేశీ పారిశ్రామికవేత్తలకు, సంస్థలకు ఇస్తున్న రాయితీలే కారణమని వెల్లడి అయింది.

## 26న కార్గిల్‌కు ప్రధాని మోడీ..

### విజయ్‌దివస్ రజతోత్సవాలకు హాజరు



**న్యూఢిల్లీ, జులై 22:** పాకిస్తాన్‌తో 1999లో జరిగిన యుద్ధంలో భారత్ విజయం సాధించింది. అందుకు గుర్తుగా ఈ యేడాది కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. జులై 26న లద్దాక్‌లో జరిగే ఈ ఉత్సవాలలో ప్రధాని మోడీ పాల్గొంటున్నారు. తాజాగా లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్, రిటైర్డ్ బ్రిగేడియర్ బిడి మిశ్రా ప్రధాని పర్యటనకు సంబంధించి సాగుతున్న సన్నాహాలను పరిశీలించారు. కార్గిల్ జిల్లాలోని ద్రాస్‌లో జులై 24 నుంచి 26 వరకు ఘనంగా వేడుకలు నిర్వహించనున్నారు. ప్రధాని మోడీ జులై 26న కార్గిల్ వార్ మెమోరియల్‌ను సందర్శిస్తారని, కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే వేడుకల్లో పాల్గొంటారని లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు. ద్రాస్ హెలిప్యాడ్ వద్ద భద్రత, స్వాగతం, మోడీ కాన్వాయ్‌కు అవసరమైన ఏర్పాట్లు, స్మారక చిహ్నం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించే విధానం తదితర కార్యక్రమాల సన్నాహాలపై అధికారులతో లెఫ్టినెంట్ గవర్నర్ చర్చించినట్లు అధికారి ప్రతినిధి తెలిపారు. జులై 26 ఉదయం ద్రాస్ బ్రిగేడ్ హెలిప్యాడ్‌లో ప్రధాని దిగుతారని, ఆయనకు ఆర్మీ అధికారులు స్వాగతం పలుకుతారని మేజర్ జనరల్ మాలిక్ తెలిపారు. కార్గిల్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమానికి ప్రధాని హాజరవుతారని, ఆ తర్వాత షహీద్ మార్గ్‌ను సందర్శిస్తారని ఆయన తెలిపారు

## 'నీట్'పై విచారణ..ఐఐటి ఢిల్లీ డైరెక్టర్‌కు కీలక ఆదేశం: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జులై 22:** నీట్‌యుజి 2024 పరీక్ష పత్రం లీకేజీ, అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా నీట్‌యుజి పరీక్షలో ఇచ్చిన ఓ ప్రశ్న విషయంలో తీవ్ర చర్చ జరిగింది. ఒకే ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఇచ్చారని, మార్కులు మాత్రం ఒక్కదానికే వేశారంటూ పిటిషనర్లు వాదించారు. దానికి మార్కులు ఇచ్చిన, ఇవ్వకపోయినా మెరిట్ లిస్టు మారే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల విజప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం సదరు ప్రశ్నకు సరైన సమాధానం కోసం సంబంధిత సబ్జెక్టుకు చెందిన ముగ్గురు నిపుణులను ఏర్పాటు చేసి జూన్ 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు దానిపై సమాధానం సమర్పించాలని ఐఐటి, ఢిల్లీ డైరెక్టర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణ మంగళవారానికి వాయిదా వేసింది. అంతకు ముందు ఇదే అంశంపై వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం మే 4కు ముందే పేపర్ లీక్ అయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేసింది. బీహార్ పోలీసుల దర్యాప్తు నివేదికను ప్రస్తావిస్తూ స్ట్రాంగ్ రూం నుంచే ప్రశ్నపత్రం బయటకు వచ్చిందా? అని ప్రశ్నించింది.

## బీహార్‌కు ప్రత్యేక హోదా లేదన్న కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 22:** బీహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తాజాగా కేంద్రం వెల్లడించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో భాగమైన జనతాదళ్, యునైటెడ్ బీహార్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. ఆర్థికవృద్ధి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు బీహార్‌తో పాటు వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించే ప్రణాళిక ఏదైనా ఉందా? అని జెడియు ఎంపి రామ్‌ప్రీత్ మండల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. ఇందుకు ఆ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. బీహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని పార్లమెంట్ వేదికగా వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీయే కూటమిలో జెడియూ కీలకంగా మారింది. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతిపెద్ద పార్టీగా ఉంది. దాంతో ఇటీవల ప్రత్యేక హోదా ప్రతిపాదనను తెర పైకి తెచ్చింది. అదే తమ పార్టీ ప్రథమ ప్రాధాన్యం అని జెడియు ఎంపి సంజయ్‌కుమార్ ఇటీవల వెల్లడించారు. దానిని ఇవ్వడంలో కేంద్రానికి ఏదైనా సమస్య ఉంటే తాము ప్రత్యేక ప్యాకేజిని కోరతామని తెలిపారు. ఇక కేంద్రం నుంచి వచ్చిన స్పందనపై విపక్ష పార్టీ ఆర్జేడి విమర్శలు గుప్పించింది. కేంద్రంలో అధికారంలో భాగస్వామి అయిన జెడియు ఆ ఫలితాలను అనుభవించాలి. ప్రత్యేక హోదాపై వారి నాటకాలను కొనసాగించాలి అని ఎద్దేవా చేసింది.



## పార్లమెంట్‌లో 'నీట్' రగడ..

### విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు

**న్యూఢిల్లీ, జులై 22:** నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. కేంద్రంలో ఎన్డీయే సార్కరు మూడోసారి కొలువుదీరిన తర్వాత బడ్జెట్ సమర్పించేందుకు సోమవారం నుంచిబడ్జెట్‌సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా దుమారం సృష్టిస్తోన్న నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు వచ్చింది. కేంద్రవిద్యాశాఖమంత్రి ధరేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై మాట్లాడుతుంటే విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. ప్రతిపక్ష ఎంపీల నినాదాలతో సభలో గందగోళ వాతావరణం నెలకొంది. మరోవైపు ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. భారత పరీక్ష వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్రవ్యాఖ్యలు చేశారు. ఈ పేపర్ లీక్‌లపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తను తప్పకుండా అందరినీ నిందిస్తున్నారన్నారు. ధరేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, 'గత ఏడేళ్ల కాలంలో పేపర్‌లీక్ జరిగిన దాఖలాలు లేవు.ఎన్టీఏ ఇప్పటివరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది.ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంద్ది అని వెల్లడించారు.ఈ ప్రభుత్వం పేపర్ లీక్ విషయంలో రికార్డు సృష్టిస్తుందని ఎస్పీ అధినేత అకిలేష్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంత కాలం విద్యార్థు లకు న్యాయం దక్కదన్నారు. ఇదిలా ఉంటే. కావడి(కన్వర్)యాత్ర మార్గంలో హోటళ్ల యజమానుల పేర్లు రాయాలంటూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై చర్చ జరపాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి శతృఘ్న సిన్హా ఎంపీగా విజయం సాధించారు. ఆయన జూన్‌లో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇప్పుడు సభ ప్రారంభం కాగానే ఆయన ప్రమాణం చేశారు.

## ఆహారం కావాలంటే సైనికుల లైంగిక వాంఛలు తీర్చాల్సిందే

### ఇదీ సూడాన్‌లో కొందరు మహిళల దుస్థితి!



**ఖర్టౌమ్, జులై 22:** అక్కడ పట్టెడన్నం తినాలన్నా మహిళలు భయానక అనుభవం చవిచూడాల్సిన పరిస్థితి. సైనికుల లైంగిక వాంఛలు తీరిస్తేనే వారికి ఆహారం లభిస్తుంది. ఆఫ్రికా దేశమైన సూడాన్‌లోని ఒమ్దుర్‌మన్ పట్టణంలోని కొందరు మహిళల దుస్థితిఇది. ది గార్డియన్ పత్రిక దీనిపై కథనం ప్రచురించింది. ఈ పట్టణంలో జరుగుతున్న అంతర్యుద్ధం వల్ల చాలామంది పారి పోగా దాదాపు 24 మంది మహిళలు వారి కుటుంబాలతో సహా చిక్కుకుపోయారు. ఇక్కడ ఆహారం కేవలం సైన్యం వద్ద మాత్రమే లభిస్తోంది.

ఇక్కడ ఫ్యాక్టరీల్లోనే వారు అత్యధిక ఆహార నిల్వలు ఏర్పాటు చేశారు. ఇంట్లోని వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు ఆహారం తీసుకొనేందుకు వచ్చిన మహిళలతో సైనికులు లైంగిక వాంఛలు తీర్చుకొంటున్నారు. ఈ విషయాన్ని బాధిత మహిళలే స్వయంగా మీడియాకు వెల్లడించారు. గతేడాది ఏప్రిల్ నెలలో అంతర్యుద్ధం మొదలైన తొలినాళ్ల నుంచే ఈ పరిస్థితి నెలకొంది. అప్పట్లో సైన్యం, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య ఘర్షణ ఈ సివిల్ వార్‌కు దారితీసింది. రెండు వర్గాలు తమను లైంగికంగా వేధిస్తున్నట్లు మహిళలు గగ్గోలు పెడుతున్నారు. అంతే కాదు ఖాళీ ఇళ్లలో మిగిలిపోయిన వస్తువులను తీసుకోవాలన్నా మహిళలు సైనికుల కోర్కెలు తీర్చాల్సిందే. 'ఇటువంటి పరిస్థితి పగవాళ్లకు కూడా వద్దు. కేవలం నా బిడ్డల ఆకలి తీర్చడానికే నేను వారు చెప్పినట్లు చేయాల్సి వచ్చింది' అని ఓ మహిళ ది గార్డియన్ పత్రిక వద్ద వాపోయింది. కొందరు సైనికులు పాడుబడిన ఇళ్ల వద్దకు మహిళలను తీసుకొచ్చి వరుసగా నుంచోపెట్టి నచ్చిన వారిని ఎంచుకొంటున్న దృశ్యాలను చాలా చూశామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 21 యేళ్ల ఓ మహిళ సైనికులు చెప్పినట్లు చేయ డానికి అంగీకరించకపోవడంతో ఆమె కాళ్లకు నిప్పు పెట్టారని స్థానికులు వివరించారు.



## స్పెయిన్ ప్రధానికి సమన్లు

**మ్యాడ్రిడ్, జులై 22:** ఒక అవినీతికేసులో ఏకంగా దేశ ప్రధానికే సమన్లు జారీ అయ్యాయి. స్పెయిన్‌ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ సతీమణిపై ఆరోపణలు రావడంతో ఆయన సాక్ష్యం చెప్పాల్సిన పరిస్థితి ఎదురయింది. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ మీడియాలో విస్తృత కథనాలు వెలువడ్డాయి. ప్రధాని షాంచెజ్ సతీమణి బెగొనా గోమెజ్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తాను నడుపుతున్న యూనివర్సిటీ మాస్టర్ డిగ్రీ కోర్సుకు స్పాన్సర్లకోసం ప్రధాని సతీమణి హోదాను ఉపయోగించుకున్నారంటూ గోమెజ్‌పై ఆరోపణలు వచ్చాయి.ఈ వ్యవహారం కోర్టులో విచారణసాగుతోంది. ఈ క్రమంలో సాక్షిగా ప్రధానిని ప్రశ్నించేందుకు విచారణాధికారులు సమన్లు ఇచ్చారు. అధికారిక నివాసంలో జులై30న ఆయన్ను న్యాయమూర్తి ప్రశ్నించనున్నారు. ఆయన సాక్ష్యం ఈకేసుకు కీలకం కానుందని పేర్కొన్నారు. ఇటీవలే గోమెజ్ విచారణకు హాజరయినా జడ్జి ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. అలాగే తనపై వచ్చిన ఆరోపణలకు ఆమె ఇంతవరకూ బహిరంగంగా ఎలాంటిప్రకటనచేయలేదు. కానీ పెడ్రోమాత్రం విపక్షాల విమర్శల్ని తోసిపుచ్చుతున్నారు. ఇదిలా ఉంటే ఈ ఆరోపణల కారణంగా ఏప్రిల్‌లోనే ఆయన తన పదవికి రాజీనామాచేయాలని భావించి తన విధులనుంచి ఐదురోజుల పాటు బ్రేక్ తీసుకున్నారు. అయితే తర్వాత ఆ నిర్ణయం ఉపసంహరించుకున్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడంపై నిషేధం ఎత్తివేత



**న్యూఢిల్లీ,జులై 22:** రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడంపై ఉన్న నిషేధాన్ని కేంద్రం ఎత్తివేసింది. ఈనిర్ణయాన్ని ఆర్‌ఎస్‌ఎస్ శ్లాఘించింది. దీనివల్ల దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత పటిష్టం అవుతుందని స్పష్టంచేసింది. అంతకు ముందున్న ప్రభుత్వాలు తమ సొంత రాజకీయ ప్రయోజనాలకోసం ఆర్‌ఎస్‌ఎస్‌లో ప్రభుత్వ ఉద్యోగులు చేరడంపై నిషేధం ప్రకటించాయని ఆరోపించింది. ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరడంకానీ, సంస్థ కార్యకలాపాల్లో పాల్గొనడంపైకానీ గతంలో అనేక కారణాలతో నిషేధం, ఆంక్షలు విదించారు. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన వెంటనే అనేక మంది ప్రతిపక్ష నాయకుడు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి సునీల్ అంబేకార్ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని ప్రజాస్వామ్య వ్యవస్థను భారత్‌లో మరింత బలోపేతం చేస్తుందని ప్రకటిం చారు. గడచిన 99 ఏళ్లుగా ఆర్‌ఎస్‌ఎస్ జాతినిర్మాణంలోను, దేశానికి సేవలందించడంలో విశేషంగా పాల్గొన్నదని అన్నారు. దేశభద్రత, సమైక్యత, సమగ్రతలకోసం ఆర్‌ఎస్‌ఎస్ సమాజంలో భాగస్వామి అవుతున్నదని, ప్రకృతి వైపరీత్యాలు, దేశంలో ఉన్న విభిన్న నాయకత్వాలతో కలిసి పనిచేసిందని ఆనాడు కూడా సంఘ్ పాత్రను ప్రశంసించిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు. తన రాజకీయ ప్రయోజనాలకోసం ఆనాటి ప్రభుత్వం నిరాధారంగా ఆర్‌ఎస్‌ఎస్‌పై ఆంక్షలుప్రకటించిందని, ప్రభుత్వ ఉద్యోగులు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని నిషేధం ప్రకటించిందని సునీల్ అంబేకార్ అన్నారు. అయితే నిర్మాణాత్మక సంస్థగా ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పటికీ కొనసాగుతుందని ఆయన చెప్పారు.

23-7Pg6exHMNWJQE.qxd:23-7Pg6exHMNWJQE.qxd 01/01/01 8:05 AM Page 1



# టిబి డ్యాం నుండి హెచ్‌ఎల్‌సికి నీటి విడుదల

## - హెచ్‌ఎల్‌సి అధికారుల ఇండెంట్ మేరకు 500 క్యూసెక్కులు విడుదల
## - నీటి చౌర్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్‌ఎల్‌సీ అధికారుల హెచ్చరిక



తుంగభద్ర జలాశయం నుండి హెచ్‌ఎల్‌సీకు నీరు విడుదలవుతున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త** కర్నాటకలోని తుంగభద్ర జలాశయం నుండి హెచ్‌ఎల్‌సీ (హైలెవెల్ కెనాల్)కు నీరు విడుదలైంది. డ్యాంవద్ద పూజా కార్యక్రమాల నిర్వహణ అనంతరం తుంగభద్ర బోర్డు కార్యదర్శి ఓ.ఆర్.కె.రెడ్డి, హెచ్‌ఎల్‌సీ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర సమక్షంలో హెచ్‌ఎల్‌సీ అధికారుల ఇండెంట్ మేరకు 500 క్యూసెక్కుల మేర కాలువకు నీరు విడుదల చేశారు. 23న రాత్రికి నీరు అనంతపురం జిల్లా సరిహద్దు చేరే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. నీరు ప్రధాన కాలువ ద్వారా కణేకల్లులోని చిక్కణ్ణేశ్వర వడియార్ చెరువుకు చేరనుండగా అక్కడి నుండి నీటిని విడుదల చేసి జిల్లాలో తాగునీటి అవసరాల కోసం పీఏబీఆర్ జలాశయానికి, ఎంపీఆర్ జలాశయానికి, హెచ్‌ఎల్‌సీకు అనుబంధంగా ఉన్న గుంతకల్లు బ్రాంచి కెనాల్ (జీబీసీ)కు విడుదల చేయనున్నారు. హెచ్‌ఎల్‌సీకు నీటిని విడుదల చేయడంతో కాలువ పొడవునా ఉన్న గ్రామాల రైతులు నారు మళ్ళ కోసం వినియోగించడానికి సిద్ధం చేసుకుంటున్నారు. కాలువల్లో ఎవరైనా పైపులు, మోటార్లువేసి నీటి చౌర్యం చేస్తే వాటిని తొలగించడమే కాకుండా పోలీస్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్‌ఎల్‌సీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కాగా గత 6 నెలల కాలంగా జిల్లాలోని జలాశయాలు, స్కీముల్లోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు అడుగంటిపోయి ఏర్పడిన తాగునీటి సమస్యకు నీరు విడుదలతో ఉపశమనం కలుగనుంది. ప్రధానంగా జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, గుంతకల్లు తదితర నియోజకవర్గాలతోపాటు అనంతపురం నగరంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుండగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కాలువ నుండి పీఏబీఆర్, ఎంపీఆర్ జలాశయాలు, వివిధ స్కీముల్లోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు నీటిని పంపింగ్ చేసుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా జలాశయంలో సోమవారం మధ్యాన్నానికి 85.359 టీఎంసీలు (1627.61 అడుగులు) నీరు ఉండగా డ్యాంలోకి సగటున 1,04,993 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో వస్తుండగా 7,925 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతోంది.

# రైలు ప్రమాద ప్రదేశాలపై గట్టి నిఘా



ఎటిపి02 : రైల్వే జీఎం జైన్ నుంచి ఎంప్లాయిస్ ఆఫ్ ది మంత్ అవార్డులు అందుకుంటున్న రైల్వే సిబ్బంది

## - రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్ - రైల్వే జోన్‌లో ఎనిమిది మంది కార్మికులకు ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్ అవార్డు

**గుంతకల్లు రైల్వే, జులై 22 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వేలో జోన్ పరిధిలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రమాద ప్రదేశాలపై గట్టి నిఘా ఉంచాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆదేశించారు. వివిధ డివిజన్‌లలో అంకిత భావంతో పని చేస్తూ విశిష్ట సేవలందించిన ఎనిమిది మంది కార్మికులకు జీఎం జైన్ ఎంప్లాయి ఆఫ్ ది మంత్ అవార్డులను ప్రధానం చేశారు. జోనల్ ప్రధాన కేంద్రంలోని రైల్ నిలయంలో సోమవారం నిర్వహించిన భద్రతా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే సిబ్బంది విధి నిర్వహణలో సమయస్ఫూర్తితో, అంకితభావంతో పనిచేసిన 08 మంది ఉద్యోగులకు ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను రైల్ నిలయంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో ఆయన జైన్ అందజేశారు. సమావేశంలో దక్షిణ మధ్య రైల్వేకు ప్రిన్సిపల్ సిఎస్ఓ కె.వెంకటరమణారెడ్డి, గుంతకల్లు డిఆర్ఎంఎం విజయకుమార్ సహా వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్, డిఆర్ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్ నుంచి అత్యధికంగా ఐదుగురు సిబ్బంది తోపాటు సికింద్రాబాద్, విజయవాడ, నాందేడ్ డివిజన్‌ల నుంచి ఒక్కొక్కరు చొప్పున మొత్తం ఎనిమిది మంది సిబ్బందికి ఎంప్లాయ్ ఆఫ్ ద మంత్ భద్రతా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా జీఎం అవార్డు గ్రహీతలు విధుల నిర్వాహణలో కనబరిచిన చిత్తశుద్ధి, నిబద్ధతలను అభినందించారు. ఈ అవార్డులు భద్రతా విధానాలను అను సరించడంలో ఉద్యోగుల్లో స్ఫూర్తి కలిగిస్తాయని, అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కూడా ఎంతో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం జోన్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా తీసుకోవాల్సి భద్రతా చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన సమీక్షించారు. ట్రాక్‌లపై 24/7 గస్తీ నిర్వహించడం పటిష్టం చేయాలని, ట్రాక్‌కి సమీపంలో ఉన్న వంతెనలు, ఆర్ఓబి/ఆర్‌యూబిలు, నీటి కుంటల వద్ద శ్రద్ధ వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైల్వే వంతెనల వద్ద నీటి ప్రవాహ స్థాయిలను పర్యవేక్షించాలని, ముఖ్యంగా గుర్తించిన ప్రమాద ప్రదేశాలలో ల్యాండ్ స్లైడింగ్‌పై నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు. వర్షాకాల దృష్ట్యా జోన్‌లో నెల రోజులపాటు ప్రత్యేక సేఫ్టీ డ్రైవ్‌లు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. రైలు కార్యకలాపాల భద్రతను సమీక్షిస్తూ రైళ్లను సురక్షితంగా నడిపేందుకు భద్రతా విధానాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. సత్వర పద్ధతులను అవలంభించ కూడదని ముఖ్యంగా రన్నింగ్ సిబ్బంది వాటికి దూరంగా ఉండాలని ఆదేశించారు. సమయపాలనను మెరుగుపరచడానికి సాధ్యమైన మేరకు వేగపరిమితులను ఎత్తివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యాలపై చర్చించారు. వివిధ స్టేషన్లలో అందుబాటులో ఉన్న నీటి ట్యాంకుల స్థితిగతులను ఆయన సమీక్షించారు.

# వేలం పాట ద్వారా చీనీ కాయలను కొనుగోలు చేయాలి

## - సిపిఐ, సిపిఎం నేతల డిమాండ్



నిరసన తెలియజేస్తున్న సిపిఐ, సిపిఎం పార్టీ నేతలు, రైతులు

**అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం చీనీ కాయల మార్కెట్ యార్డులో రైతులు ఈనాం పద్ధతి ద్వారా కాకుండా వేలం ద్వారా కాయలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న గుత్తి రోడ్డులో పెద్ద ఎత్తున రైతులు రాస్తారోకో చేయడం జరిగింది. రైతులు చేస్తున్న రాస్తారోకో తెలుసుకున్న సిపిఎం, సిపిఐ నాయకులు అక్కడికి వెళ్లి రైతులు చేస్తున్నటువంటి న్యాయమైన పోరాటాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం చీనీ మార్కెట్ యార్డులో ఈనామ్ వ్యవస్థ రద్దు చేసి, పులివెందుల మార్కెట్‌యార్డు మాదిరిగా వేలం పాట ద్వారా అమ్మకాలు జరపాలని, మార్కెట్ నిబంధనల ప్రకారం నాలుగు శాతం కమిషన్ వసూలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 42,490 ఎకరాల్లో 10,62,260 టన్నులు చీనీ పంటను రైతులు పండిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఎరువులు, పురుగు మందులు, చీడ పురుగులు, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని అనేక ఇబ్బందులని భరిస్తూ చీనీ పంటను రైతులు పంపిస్తున్నారు అని తెలిపారు. పాలకులు రైతుల పంటకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్ల దళారుల చేతుల్లో నలిగిపోతున్నారని, పంటను గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్ల దళారుల చేతుల్లో నలిగిపోతున్నారని, పంటను మార్కెట్‌కు తెచ్చిన రైతుకు సరైన ధర రావడం లేదని తెలిపారు. ఈ స్థితిలో రైతులకు దిక్కుతోచడం లేదని మార్కెట్‌లో మొదటి రకం టన్నుకు 20 వేలు అమ్ముతుందని మార్కెట్ అధికారులు చెబుతున్న రైతుల దగ్గరకు పోయేసరికి 10 న ఉంచి 12000కూడా టన్ను అమ్ముడు పోవడం లేదని రైతులు విమర్శించారు. అది కూడా కొంత మంది రైతులకు మాత్రమే గాలి వాటంగా ఉందని తెలిపారు. రైతులకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈనామ్ విధానంలో రైతులకంటే వ్యాపారస్తులకు ఎక్కువ ప్రయోజనం కలుగుతున్నదని రైతులు వాపోయారు. వ్యాపారస్తులతో సిండికేట్ అయినా కొంత మంది అధికారులు కుమ్మక్కై రైతుకు ద్రోహం చేస్తున్నారు. మార్కెట్‌కు చీనీ పంట తెచ్చినప్పటి నుంచి దినదినగండంగా నూరేళ్ల ఆయుస్సు అన్నట్లు వ్యాపారస్తుల దయపై రైతు రాత ఉంటున్నది కావున రైతులు నష్టపోకుండా చీనీ కాయలు మార్కెట్‌లో ఈనాం రద్దు చేసి వేలం పాట ద్వారా అమ్మకాలు జరిపి తోటలలో సూట్ తీసుకునే విధానం రద్దు చేసి సూటు (టన్నుకు 200 కేజీలు అదనంగా) చీనీ కాయలు కొనేవారిపై కేసులు నమోదు చేసి ప్రస్తుతం తీసుకుంటున్న కమీషన్ 10 శాతం నుంచి 4 శాతంకు తగ్గించి, గతంలో ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులు వస్తున్న వారిని రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు రాస్తారోకోలు పెద్ద ఎత్తున నినదించారు. రాస్తారోకో విషయం తెలుసుకుని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రెడ్డప్ప, ట్రాఫిక్ సిఐ నారాయణరెడ్డి, త్రీ టౌన్ ఎస్సై గోపాలుడు తదితర పోలీస్ ఆఫీసర్లు రాస్తారోకో దగ్గరకు వచ్చి రైతులు నష్టపోకుండా అధికారులతో మాట్లాడుతామని చెప్పడంతో రైతులు రాస్తారోకో విరమించారు. రైతులు ఈ డిమాండ్స్ నెరవేర్చాలని కోరుతున్నారు. అనంతపురం చీనీ మార్కెట్ యార్డులో ఈనామ్ వ్యవస్థను రద్దు చేసి వేలం పాట ద్వారా అమ్మకాలు జరపాలి, మార్కెట్ నిబంధన ప్రకారం 10 శాతం కమీషన్ కాకుండా నాలుగు శాతం కమిషన్ వసూలు చేయాలి, చీనీ తోటలలో సూట్ తీసుకొనే వవిధానం అరికట్టి, సూట్ తీసుకునే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి పెరుగుతున్న పండ్లతోటలకు అనుగుణంగా షెడ్లు నిర్మాణం, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి, చీనీ రైతులు అధికంగా ఉన్న అనంతపురం జిల్లాలో చీనీ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో రైతులతోపాటు సిపిఎం పార్టీ నగర నాయకులు బాబా పండ్లతోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, రైతులు శ్రీనివాసులునాయుడు, చెన్నేకొత్తపల్లి రైతు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 28న తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు సంస్మరణ సభ



దేవులపల్లి వెంకటేశ్వరరావు

**అనంతపురం, జులై 22 ప్రభాతవార్త బ్యూరో** ప్రముఖ విప్లవ నేతలు కామ్రేడ్లు తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు సంస్మరణ సభను అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఈ నెల 28వ తేది సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు భారత కమ్యునిస్టు విప్లవకార్ల సమైక్య కేంద్రం, అనంతపురం జిల్లా నేత భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ఉపన్యాసకులుగా సాహితీ విమర్శకులు జెట్టి శ్రీరామ్, ఓపిడిఆర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాబు, గ్రామీణ పేదల సంఘం తరుపున జి.భాస్కర్, భారత్ చైనా మిత్ర మండలి రాష్ట్ర కార్యదర్శి వై.అజయ్ రెడ్డి, ఓపిడిఆర్ నేత కె.సుబ్బారెడ్డి, గ్రామీణ పేదల సంఘం జిల్లా కన్వీనర్‌నాగభూషణం పాల్గొంటారని, సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ..భూ స్వామ్య దోపిడి, సామ్రాజ్యవాద దోపిడి, స్వదేశీ పెట్టుబడి దారుల దోపిడి-ఈ మూడు బరువుల నుంచి భారత ప్రజలను విముక్తి చేయడానికి మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానాన్ని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి తెలంగాణా సాయుధ పోరాట (1946-51) అనుభవాలతో కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు భారత విప్లవ పంథాను రూపొందించారు. కా.తరిమెల నాగిరెడ్డి ఈ విప్లవ పంథాలో దృఢంగా నిలవటమేకాక, ఆ పంథాను అభివృద్ధి చేయటంలోనూ, కమ్యునిస్టు ఉద్యమంలో ప్రవేశించిన మితవాద, అతివాద, అవకాశ వాద ధోరణుల నుంచి ఈ పంథాను పరిరక్షించడంలోనూ కా. దేవులపల్లితో భుజం భుజం కలిపి కృషిసల్పారు. ఈ పంథాకు అనుగుణ్యమైన నిర్మాణాన్ని ఏర్పాటు చేయడంలోనూ, దీనిని ముందుకు తీసుకు పోవడంలోనూ కా.తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లిలు అహర్నిశలూ శ్రమించారు. ఈ క్రమంలోనే వారిద్దరూ 1975లో యుసిసిఆర్ఐ (యంఎల్)ను స్థాపించారు. దీనితో వారిద్దరూ భారత కమ్యునిస్టు విప్లవోద్యమానికి రథసారధులుగా నిలిచి చరిత్రలో విశిష్ట స్థానాన్ని పొందారు. అందుకే కీ.శే.జ్వాలాముఖి భారత విప్లవోద్యమానికి దేవులపల్లి, తరిమెల నాగిరెడ్డి కృష్ణార్జునుల వంటివారు అని చక్కగా అభివర్ణించారు. పాలకులు తమపై కుట్ర కేసును మోపి జైల్లో నిర్బంధించినపుడు (1970-72) కా.తరిమెల నాగిరెడ్డి తాకట్టులో భారతదేశం అనే సుప్రసిద్ధమైన గ్రంథాన్ని రచించగా, కా.దేవులపల్లి భారత జనతా ప్రజాతంత్ర విప్లవం కార్యక్రమం-ఒక వితరణ అనే గ్రంథాన్ని రాశారు. ఈ గ్రంథాలు విప్లవకారులకు కరదీపికలు. భారతదేశ పరిస్థితులపైన, భారత విప్లవం ఎదుర్కొంటున్న సమస్యలపై వీరిద్దరి అవగాహన, అభిప్రాయం ఒకటే అనే విషయం ఈ గ్రంథాల అధ్యయనం తేటతెల్లం చేస్తుంది. వీరిద్దరుఎవరికి వారు స్వతంత్రంగా ఒకే అవగాహనకు వచ్చిన ఫలితంగానే వారిద్దరి మధ్య అపూర్వమైన విప్లవమైత్రి ఏర్పడి చివరి వరకూ కొనసాగింది. భారత కమ్యునిస్టు విప్లవకారుల సమాఖ్యతా కేంద్రం (మార్క్సిస్టు-లెనినిస్టు) నాయకత్వం ఈ పంథా వెలుగులోకి నేటి పరిస్థితులకు అనుగుణమైన విధానాలను అనుసరిస్తూ విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోతున్నది. ఆ క్రమంలో అనేక కరాల అతివాద, మితవాద, అవకాశ వాద పెడధోరణులనెదుర్కొంటూ ముందుకు సాగుతున్నది. ఇటీవల జరిగిన పారమెంటు ఎన్నికల్లో స్వయంగా బిజెపి పార్టీ స్థానాల సంఖ్య తగ్గినా, తన ఎన్‌డిఎ కూటమిలోని మిత్ర పక్షాలతో కలిసి కేంద్రంలో తిరిగి అధికారాన్ని చేపట్టింది. కావున గతంలో తాను అనుసరించిన భూస్వామ్య, విదేశీ, స్వదేశీ బడా పెట్టుబడి దారుల దోపిడీ అనుకూల విధా నాలచే అది కూడా అనుసరిస్తుందనటంలో సందేహం లేదు.

# దాతలకు ఇకపై డోనార్‌కార్డులు - వినూత్న ఆవిష్కారం



శాకంబరి ఉత్సవాలకు కూరగాయలందించిన దాత మేరుగు గోపాల్‌కు మొదటి డోనార్ కార్డులందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూలై 22, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ వారికి భక్తులందించే విరాళాలకు సంబంధించి కెవిబి బ్యాంక్ సౌజన్యంతో రూపొందించిన డోనార్ కార్డులను సోమవారం ప్రారంభించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు, కెవిబి ఎండి అండ్ సిఇఒ బి రమేష్‌బాబు ఇతర బ్యాంక్ అధికారులతో కలిసి దుర్గమ్మవారి చిత్రపటం వద్ద పూజలునిర్వహించిన అనంతరం మొదటి కార్డును శాకంబరి ఉత్సవాలకు కూరగాయలందించిన దాత మేరుగు గోపాల్‌కు అందించారు. ఈ సందర్భంగా ఇఒ



దుర్గమ్మకు భక్తుల సారె

మాట్లాడుతూ ఎన్ఎఫ్‌సి చిప్ కలిగిన డొనార్ కార్డు అందించడం ద్వారా డొనర్‌యొక్క మొత్తం సమాచారం, ప్రివిలేజేషన్స్ నిక్షిప్తంచేశామన్నారు. అదేవిధంగా దుర్గమ్మ ఆలయ సమాచారం, దర్శనం, సేవలు మరియు ఇతర సర్వీసులను సులభతరంగా పొందడానికి సురక్షితంగా రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్డు తయారుచేసిన అమరావతి సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్స్ సంస్థ అధికారులు, బ్యాంక్ డివిజనల్‌మేనేజర్ కెవిఎస్ ప్రసాద్, ఎస్బీజీ క్లస్టర్ హెడ్ మురళి, సిబియు హెడ్ వెంకట సుబ్బయ్య, వన్‌టౌన్ బ్రాంచ్ మేనేజర్ వీరభద్రరావు లు పాల్గొన్నారు. అనంతరం దాత కు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటుచేశారు. దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

- పెద్దఎత్తున ఆషాడం సారె: ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం సోమవారం వేడుకలు నిర్వహిస్తూ సారెను దుర్గమ్మకు సమర్పించారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలకు ఇఒ కెఎస్ రామారావు మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్ర పఠనాలతో స్వాగతాలు పలికారు. భక్తబృందాలవారు దుర్గమ్మ దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మ వారివద్ద ఆషాడం సారెనుండి పూజలు నిర్వహించారు.

# మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాద ఘటనపై మాజీ మంత్రి పెద్దిరెడ్డిపై అనుమానం

## - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ.జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాద ఘటనపై పలు అనుమానాలున్నాయని ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో మాజీ ఎంఎల్ఏ, పుంగనూరు ఎంఎల్ఏ పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి ప్రత్యక్ష, పరోక్షపాత్రం కచ్చితంగా ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ పెద్దిరెడ్డి భార్య దరఖాస్తు చేసుకున్నారన్నారు. 986 ఎకరాల అసైన్డ్ భూములె మార్పిడి ప్రక్రియ చేపట్టారని విచారణలో తేలిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. పెద్దిరెడ్డి భార్య దరఖాస్తు పత్రాలను ఆయర తాజాగా విడుదల చేసారు. ఈ భూమార్పిడి పత్రాలను మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం సృష్టించినట్లు అనుమానం కలుగుతోందన్నారు. పెద్దిరెడ్డి, నాటి జేసీ పాత్రపై ఆధారాలున్నాయన ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పెద్దిరెడ్డి మంత్రిగా పనిచేసిన శాఖల్లో అక్రమాల ఆధారాలను మాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పీసీబీ ఫైళ్ళ దగ్ధం, ఎక్సైజ్ శాఖ ఫైళ్ళ మాయం ఘటనలను అనుమానిస్తోందని మంత్రి అనగాని అన్నారు. నిందితులు వారి వెనుక ఉన్నవారు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. రాష్ట్రంలో అన్ని రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తామంటున్నారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి :

## ట్రాన్స్‌కో జెయండి కీర్తి చేకూరి




ట్రాన్స్‌కో సియండి విజయానంద్‌కు మొక్కను బహూకరిస్తున్న కీర్తి చేకూరి

**విజయవాడ, జులై 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తామని ట్రాన్స్‌కో జాయింగ్ మేనేజింగ్ డైరెక్టర్ (జేయండి) కీర్తి చేకూరి హామీ ఇచ్చారు. జేయండిగా నియమితులయిన ఆమె విజయవాడ గుణదలలోని విద్యుత్‌సౌధ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం సియండి విజయానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అలంకరణ మొక్కను అందించారు.

# రైతులందరికీ పంట బీమా అమలు చేయాలి

## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

### మంత్రులు పయ్యావులకేశవ్,నాదెండ్ల మనోహర్‌లతో కలిసి వ్యవసాయ,ఉద్యాన అధికారులతో సమీక్ష



పంటల బీమాపై సమీక్షా సమావేశంలో మంత్రులు అచ్చెన్ననాయుడు,పయ్యావుల కేశవ్,నాదెండ్ల మనోహర్

**విజయవాడ.జూలై22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ బీమా అమలు చేయాలని విపత్తు సమయాల్లో రైతులకు న్యాయం జరగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లతో పంటలబీమా తదితర అంశాలపై సోమవారం వ్యవసాయ ఉద్యాన శాఖ ఉన్నతాధికారులతో సోమవారం మధ్యాహ్నాం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పంటల బీమాపై కేంద్ర ప్రభుత్వం సూచించిన విధానాల్లో ఉత్తమ విధానం బీమాకు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వంలో బీమా వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, ప్రీమియం చెల్లింపులు జరగలేదని అన్నారు. విపత్తు సమయాల్లో రైతులకు న్యాయం జరిగేలా బీమా అమలు కావాలని సూచనలు చేశారు దిగుబడి బట్టి, వాతావరణ పరిస్థితుల బట్టి బీమా అమలులో ఉన్న అవకాశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. బీమా అమలు, క్లైమ్‌లు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి పంపారు. వైసీపీ ప్రభుత్వంలో మామిడి రైతులకు బీమా అమలు చేయలేదని, తిరిగి ఈ ప్రభుత్వంలో మామాడి రైతులకు బీమా అమలు చేసే అవకాశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఏపీలో ఖరీఫ్ సీజన్‌కు పూర్తిస్థాయిలో సంసిద్ధమయ్యామని వ్యవసాయ అచ్చెన్నాయుడు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. 50 శాతానికి పైగా వర్షపాతం నమోదుకావడం శుభ సూచికమన్నారు. ఉపాధి హామీలో పంట కాలువల్లో పూడిక తీసేందుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంట పొలాల్లో నీటి నిల్వ తొలగింపు, తేమ ద్వారా ఆశించే తెగుళ్ల నివారణకు రైతులకు సూచనలు చేస్తున్నామన్నారు. చెరువులు, ప్రాజెక్టుల్లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఖరీఫ్ కోసం 17.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సిద్ధం చేయాలని ఆదేశించామన్నారు. ఇప్పటికే ప్రారంభ నిల్వలతో కలిపి 14 లక్షల టన్నుల రాష్ట్రానికి చేరుకున్నాయని తెలిపారు. మిగిలిన ఎరువులు సకాలంలో అందించేలా ఆదేశాలు ఇచ్చామని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

# జగన్‌కు దమ్ముంటే బాబాయి హత్యపై ఢిల్లీలో ధర్నా చేయాలి

## - కావాలనే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వైఎస్సార్ నేతలు
## - మీడియా సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**అమరావతి, జూలై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ సిఎం జగన్‌రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. దెబ్బలు, కొట్లాటలకు వైసిపి నేతలే ఆద్యులని మంత్రి అన్నారు. సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మంత్రి సంధ్యారాణి మీడియాతో మాట్లాడారు. నేడు ప్రజాస్వామ్యం గురించి వైసిపి నేతలు మాట్లాడుతుంటే నవ్వు వస్తోందని అన్నారు. అబద్ధాలు ఆడటం వైసిపి నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. దమ్ముంటే జగన్‌రెడ్డి ఆయన బాబాయి హత్యపై ఢిల్లీలో ధర్నా చేయాలన్నారు. చిన్నపిల్లలకు చాక్లెట్ ఇస్తే బయటకు వచ్చినట్టు జగన్‌రెడ్డికి శవం కన్పిస్తే బయటకు వస్తున్నారని ంత్రి సంధ్యారాణి ఎద్దేవా చేశారు. నిజంగా ప్రజాస్వామ్యం కోరే నాయకులు అయితే వివేకానందరెడ్డి హత్యపై సిబిఐ దర్యాప్తు కోరాలని పేర్కొన్నారు. డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి కూడా ప్లకార్డులు చేతబట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అనటం సిగ్గుచేటని అన్నారు. కక్షపూరితంగా వెళ్లాలంటే మా నాయకుడు కనుసైగ చేస్తేచాలని అన్నారు. వైసిపి నేతల చేతిలో ఇబ్బంది పడిన మా కార్యకర్తలే వారికి బుద్ధి చెబుతారని మంత్రి వ్యాఖ్యానించారు. కానీ మా నాయకుడు మాకు క్రమశిక్షణ నేర్పించారని, అందుకే చట్టప్రకారం వెళ్తున్నామని తెలిపారు. వైసిపి నేతలు కావాలనే కవ్వింపు చర్యలకు దిగుతున్నారని అన్నారు. టిడిపి నేతలు సహనంతో ఉండాలని, సమస్యలుంటే టిడిపి కార్యాలయం వద్దకు వచ్చి తెలియజేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటామని, వాటి పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి పేర్కొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ముందుచూపునకు ఆయన కార్యదక్షతకు ఎన్ని జన్మలెత్తినా ఆయన రుణం తీర్చుకోలేమని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. అనంతరం సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌కు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆమె అందుకున్నారు. వచ్చిన అర్జీలు అన్నీ కూడా వైసిపి పాలనలో జరిగిన అరాచకాలపైనే ఉన్నాయన్నారు. గత ఐదేళ్లు అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొంక్కి. రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపారని మంత్రి సంధ్యారాణి దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యం బాగాలేదని, ప్రజాస్వామ్యం ఇబ్బంది పడుతుందని మాట్లాడుతున్నారని అన్నారు.

23-7P g7exHMNWJQE.qxd:23-7P g7exHMNWJQE.qxd  01/01/01  8:06 AM  Page 1



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేని స్దితిలో చంద్రబాబు భయపడుతున్నారు - మాజీ సీఎం జగన్

## రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై 24న ఢిల్లీలో నిరసన చేపడుతున్నాం



**విజయవాడ,జూలై 22,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఒక అసమర్ధ ప్రభుత్వం అధికారంలో ఉందని వైకాంగ్రెస్‌పార్టీ అధినేత,మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేని స్దితిలో శ్వేతపత్రాల పేరుతో తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు.తద్వారా ప్రజల దృష్టి మరలించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.కేవలం 50 రోజుల్లోనే కూటమి ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని చెప్పారు. ఈ అరాచకపాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని అన్నారు. అందుకే ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ భయం కనబడుతోందని చెప్పారు. ఈ ప్రభుత్వం ఎంతగా భయపడుతోంది అంటే ఈ ఏడాది, అంటే 12 నెలల కాలానికి పూర్తిస్థాయి బడ్జెట్ కూడా ప్రవేశపెట్టలేక పోతోందని ఎద్దేవా చేశారు. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్రం ఒక ఏడాదిలో 7 నెలల ఓట్ ఆన్ ఎకౌంట్ మీద నడుస్తోంది అంటే ప్రభుత్వానికి ఎంత భయం ఉందన్న విషయం అర్థమవుతుందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలను మోసం చేస్తూ, మభ్య పెడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయలేని స్థితి స్పష్టంగా కనిపిస్తోందని జగన్ చెప్పారు. అందుకే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నారంటే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే, ఈ హామీలు అమలు చేయలేమన్న గుట్టు బయల పడుతుందన్న "భయం" ఎన్నికల్లో చేసిన మోసపూరిత హామీలు, అమలు చేయని పరిస్థితిలో ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారో అన్న "భయం" అని అన్నారు. అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాష్ట్రంలో అరాచకాలను ప్రోత్సహించడం ద్వారా భయానక పరిస్థితి తీసుకొస్తున్నారని దుయ్యబట్టారు. హత్యలు, దాడులు, దౌర్జన్యాలు,ఆస్తుల విధ్వంసం వీటన్నింటికి ద్వారా ఎవరైె ప్రశ్నించే సాహసం చేయకూడదు అన్న పరిస్థితి సృష్టిస్తున్నారని విమర్శించారు.

# సిఎం సీరియస్

>> య్యారు. అగ్నిప్రమాదంలో అసైన్డ్ భూముల దస్త్రాలు దగ్ధమైనట్లు ప్రాథమిక సమాచారం. ఈ నేపథ్యంలో సీసీ ఫుటేజ్ సహా సమస్త వివరాలు బయటకు తీయాలని చంద్రబాబు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. రాత్రి 11.24 గంటలకు ప్రమాదం జరిగినట్లు ఆయనకు జిల్లా అధికారులు వివరించారు. ఘటనపై జిల్లా అధికారుల సత్వర స్పందన లేకపోవడంపూ సిఎం ఆరా తీశారు.ఆదివారం అర్ధరాత్రి వరకు కార్యాలయంలో గౌతమ్ అనే ఉద్యోగి ఉన్నట్లు గుర్తించారు. ఆ సమయం వరకు ఉద్యోగి ఉండటానికి కారణాలు తెలుసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఘటన జరిగిన సమయంలో విధుల్లో గౌతమ్ ఉన్నాడని అధికారులు వివరించారు. ఘటనాస్థలికి పోలీసు జాగిలాలు వెళ్లాయా, ఏం విచారణ చేశారని సిఎం ప్రశ్నించారు. ఫోరెన్సిక్, ఇతర ఆధారాల సేకరణ విషయంలో జాప్యంపై నిలదీశారు. ఘటన సమయంలో విద్యుత్ సరఫరా పరిస్థితిపైనా విచారణ జరపాలన్నారు. సిసి కెమెరా దృశ్యాలు వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా అక్కడ సంచరించిన వ్యక్తుల వివరాలు సేకరించాలన్నారు. నేరాలు చేసి సాక్ష్యాల చెరిపేతలో ఆరితేరినోళ్లు మొన్నటి వరకుఅధికారంలో ఉన్నారని ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన ఈ తరహా ఘటనలను అధికారులు మరిచిపోకూడదన్నారు. సాక్ష్యాల చెరిపివేత కోణంపై లోతుగా దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఘటనపై సమగ్ర వివరాలు తన ముందుంచాలన్నారు.

# భారత్ జిడిపి

>> మకాలు 2024లో తగ్గాయని అన్నారు. అయితే ఇక రానున్న కాలంలో ఎంతమాత్రం తగ్గవని, క్రమేపీ పెరుగుతాయని ఆర్ధికసర్వేప్రస్తావించింది.

**12రెట్లు పెరిగిన రక్షణరంగ ఎగుమతులు**

భారత రక్షణరంగంలో ఎగుమతులు రికార్డుస్థాయికి పెరిగాయని ఆర్థికసర్వేలో ప్రస్తావించారు. 2023-24 సంవత్సరంలో 2.5 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అంతకుముందు ఏడాది రెండు బిలియన్ డాలర్లనుంచి మరో 50కోట్ల డాలర్లు పెరిగాయనిఆర్థిక మంత్రి వివరించారు. మిలిటరీ సామగ్రి, వ్యవస్థలు 12 రెట్లు ఎగుమతులు పెరిగాయని 2017లో కేవలం 20 కోట్లు డాలర్లకు మాత్రమే ఉన్న ఎగుమతులు 12 రెట్లు పెరిగాయన్నారు. 2015నుంచి 2019 వరకూ భారత్ ఎక్కువ ఆయుధ దిగుమతులపైనే ఆధారపడిందని, ఈపరిస్థితిలో మార్పు వచ్చింది. ఇపుడు ఆయుధ ఎగుమతులుచేసే 25 దేశాల జాబితాలో ఒకటిగా చేరింది.

భారత్‌లో రక్షణరంగ ఉత్పత్తి 74,054 కోట్లనుంచి 1,08,684 కోట్లకు పెరిగాయి. అంటే 1.09 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది.

# మనకు ప్రజలున్నారు..

>> పనులు చేయలేం అని చెప్పలేం. నిధులతో ఇబ్బందులున్నా పనులు చేయాలి. ముందుగా రోడ్లకు పడిన గుంతలు పూడ్చే కార్యక్రమం చేపడదాం." అని ఆయన పేర్కొన్నారు. ఇసుక ధరల విషయంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నాయని పలువురు ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబుకు తెలిపారు.ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేద్దామన్నారు.దీనిపై మరిన్ని సూచనలు ఉంటే చెప్పాలన్నారు.డబ్బుల్లేవని పనులు ఆపలేమన్నారు. ఇబ్బందులన్నా ముందెకెళ్ళాలన్నారు.ముందుగా రోడ్లకు పడిన గుంతలు పూడ్చే కార్యమ్రం చేపడదామని చెప్పారు. టిడిపి, జనసేన, బిజెపిలు సమన్వయంతో పరిచేయాలని సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు.ఈ విషయంలో సిఎం చంద్రబాబు తీసుకునే నిర్ణయానికి జనసేన మంత్రులు,ఎంఎల్‌ఏలు కట్టుబడి ఉంటారన్నారు.మేము కూటమి పక్ష నాయకుని చంద్రబాబు మాటకు కట్టుబడి ఉంటామన్నారు.డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఈ విషయాన్ని గట్టిగా సమర్ధించారు,.ఎన్నికల్లో జనం బుద్ది చెప్పినా జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు.కూటమి శాసనసభ పక్షసమావేశంలో ఆయన కీలకంగా మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం చేస్తున్న సమయంలో జగన్ తీరును తీవ్రంగా తప్పుపట్టారు.నెల రోజుల్లోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు.గ్రూపు తగాదాకు రాజకీయరంగు పులిమి అవాస్తవాలు చెప్తూ కుట్రలకు తెరలేపుతున్నారన్నారు.సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవ పడ్డారన్నారు.గవర్నర్ ప్రసంగానికి అడ్డుపడమని ఎమ్మెల్యేలను రెచ్చగొట్టడం అతని అహంకార ధోరణికి నిదర్శనమన్నారు.ఎప్పటికి తానే అధికారంలో కొనసాగుతామనే భ్రమ నుంచి ప్రజలు బయటపడేసినా ఇంకా తానే సీఎం అని జగన్ అనుకుంటున్నారేమోనని ఎద్దేవా చేసారు.,రాష్ట్రాభివృద్ది కోసం సీఎం చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకున్నా,తాను.,జనసేన పార్టీ నూరు శాతం సహకరిస్తోందన్నారు.కేంద్రం సహకారంతో రాష్ట్రానికి అవసరమైన నిధులు తెచ్చుకుందామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.సీఎం నిర్ణయాలకు లోబడే బిజెపి ఎంఎల్‌ఏలు ఉంటారన్నారు.ప్రతి అంశాన్ని మనం ఉమ్మడిగా చర్చించుకుందామన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కొత్త పాలక మండలి ఏర్పాటు చేయాలి

## సిఎం రేవంత్‌కు బ్రాహ్మణ, శ్రీవైష్ణవ సేవాసమితి విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త :** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన పాలక మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర బ్రాహ్మణ శ్రీవైష్ణవ సమితి విజ్ఞప్తి చేసింది.

దీంతో పాటు రూ.100 కోట్లు విడుదల చేసి నిరుపేద బ్రాహ్మణులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరిం చాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య, అఖిల భారత బ్రాహ్మణ, అర్చక సేవా సమాఖ్య అధ్యక్షుడు రాహుల్ దేశ్‌పాండే తెలంగాణ సచివాలయంలో సీఎం ఓఎస్డీకి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు స్వయం ఉపాధి పథకం కింద ఎంపికైన అర్హులు నిధులు రాక ఆందోళనలో ఉన్నారనీ, నిధులు విడుదల చేస్తే వ్యాపారంలో స్థిరపడి జీవితాలను కొనసాగిస్తారన్నారు. దేవాలయాలలో ఖాళీగా ఉన్న అర్చక, వేద పండితులు పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. అర్చకులపై మేనేజర్లు, సూపరింటెండెంట్ల వేధింపులు ఆపాలని కోరారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఉద్యోగుల కాలపరిమితిని వెంటనే పొడిగించాలనీ, అలాగే, వారికి రావాల్సిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# ఎప్ సెట్‌లో సీటు పొందిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు నేడు తుది గడువు

**ఇంజినీరింగ్‌లో 75,200 మందికి సీట్ల కేటాయింపు**

## 89 కాలేజీల్లో 100 శాతం సీట్ల భర్తీ

**మొత్తం కన్వీనర్ సీట్లలో 95.6 శాతం సీట్ల అలాట్‌మెంట్**

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** తెలంగాణ ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 19న చేపట్టారు. అందులో సీటు పొందిన వారు ఆయా కాలేజీల్లో చేరడం కోసం సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి నేడు(మంగళవారం జులై 23) తుది గడువు. ఇప్పటికే సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో సుమారు 80 శాతం సెల్ఫ్ రిపోర్టింగ్ చేసినట్టు తెలుస్తోంది. మిగిలిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఈ రోజు తుది గడువుగా ఎప్ సెట్ అడ్మిషన్ల అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. రాష్ట్రంలోని 7 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, 82 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 78,694 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 75,200 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. మరో 3494 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. రాష్ట్రంలో 96,238 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో 95,735 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 75,200 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5854 సీట్లున్నాయి. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 195 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1368 సీట్లు ఉన్నాయి.. రాష్ట్రంలో 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 71,277 సీట్లు ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 78,694 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 75,200 సీట్లను కేటాయించారు. సీటు పొందిన విద్యార్థులు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయ్యే లోపు ఆగస్టు 1, 2 తేదిల్లోపు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ఇప్పటికే అధికారులు స్పష్టం చేశారు.



# పెరుగుతున్న వరద.. దంచికొడుతున్న వాన..!

## - గోదావరి జిల్లాలో అస్తవ్యస్తం - ధవళేశ్వరం వద్ద మొదటి,రెండవ ప్రమాద హెచ్చరికలు జారీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 22, (ప్రభాతవార్త) :** ఎగువ నుంచి వెల్లువలా వచ్చి చేరుతున్న వరద నీటితో గోదారమ్మ పరవళ్లు తొక్కుతోంది. దీనికి తోడు ఏజెన్సీ ప్రాంతాల్లోనూ మూడు రోజులుగా ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భద్రాచలం వద్ద ఆదివారం మధ్యాహ్నం నాటికి 43.10 అడుగుల స్థాయి నీటి మట్టానికి వరద నీరు చేరింది. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. ఇక ధవళేశ్వరం వద్ద 11.75 అడుగుల స్థాయి నీటిమట్టం చేరడంతో ధవళేశ్వరం వద్ద కూడా మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. బ్యారేజీ నుంచి సముద్రం లోకి 9,86,894 క్యూసెక్కుల వరద నీరు వదిలారు. దీంతో గౌతమి, వశిష్ట, వైనతేయ, వృద్ధ గౌతమి నదీపాయలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇక ఎగువన శబరి నది నుంచి కూడా భారీగా వరద నీరు గోదావరిలోకి చేరుతోంది.. దీంతో ధవళేశ్వరం ఆనకట్టకు భారీగా వరద నీరు చేరుతుండటంతో రెండవ ప్రమాద హెచ్చరికను కూడా జారీ చేశారు. మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు సూచిస్తున్నారు. మరోపక్క ఏజెన్సీ ప్రాంతాలైన విలీన మండలాల్లో భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. విలీన మండలాల్లో గ్రామాలను కలిపే పలు రోడ్లు భారీ వర్షాలుతో వాగులు పొంగి రోడ్లుకు గండ్లు పడే పరిస్థితి తలెత్తింది. విఆర్‌పురం, చింతూరు, కూనవరం తదితర ప్రాంతాల్లో రోడ్లుకు గండ్లు పడ్డాయి. సోకిలేరు వాగు పొంగి ఆంధ్రా, ఒడిస్సా సరిహద్దులు గుండా వెళ్లే జాతీయ రహదారి గండి పడింది. దీంతో ఇటువైపుగా రాకపోకలు సాగించే వాహనాలు భారీగా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

ధవళేశ్వరం వద్ద పెరుగుతోన్న గోదావరి..

ఎగువ ప్రాంతాల నుంచే కాకుండా ఏజెన్సీ ప్రాంతాల నుంచి కూడా భారీగా వరద నీరు గోదావరిలోకి చేరుతుండటంతో ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ దొర బ్యారేజీ వద్ద భారీగా వరద నీరు చేరింది. ఇన్‌ఫ్లో సుమారు 10 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా దానిని యదాతథంగా సముద్రంలోకి వదులుతున్నారు అధికారులు. ఇక్కడ సోమవారం సాయంత్రం నాటికి 12 అడుగుల స్థాయి నీటిమట్టంకు చేరుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సోమవారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇదిలా ఉంటే ఇసుక డ్రెడ్జింగ్ కోసం వినియోగించే మత్స్యకారుల ఫైబర్ బోటు ఒకటి వరద నీటిలో కొట్టుకువచ్చి ధవళేశ్వరం బ్యారేజీలో చిక్కుకుంది. దీనిని తొలగించేందుకు అధికారులు భారీ క్రెయిన్ సాయంతో ప్రయత్నం చేశారు.

ముంపు ముప్పులో కోనసీమ ప్రాంతం..

ధవళేశ్వరం దిగువన గౌతమి, వశిష్టా, వైనతేయ వృద్ధ గౌతమి నదీపాయలు వరద నీటితో ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా వ్యాప్తంగా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వరద ప్రభావిత మండలాల్లో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 45 ఆవాస ప్రాంతాలు వరద ముంపుకు గురయ్యే అవకాశాలున్నందున ఆ గ్రామాల్లో ప్రత్యేకాధికారులను నియమించారు. ఆ ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు, ఆహార సదుపాయాలతో పాటు మైకనైజ్డ్ బోట్లు సిద్ధం చేశామని తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ముమ్మిడివరం, అయినవిల్లి, మామిడికుదురు మండలాల్లోని వరద ప్రభావిత లంక గ్రామాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు.

కాజ్‌వేలపై చేరిన వరదనీరు..

వశిష్ట నదీపాయకు వరద పోటెత్తడంతో పి.గన్నవరం మండలం చాకలిపాలెం వద్ద కనకాయిలంక కాజ్‌వే పైకి వరదనీరు పోటెత్తింది. దీంతో వరద నీటిలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. సోమవారం అయినవిల్లి మండల పరిధిలో ఎదురుబిడియం కాజ్‌వే కూడా నీట మునిగింది. మరోపక్క అప్పనపల్లి, శానపల్లిలంక, అప్పనరామునిలంక తదితర నదీ పరివాహక ప్రాంతాల్లో కొబ్బరి తోటల్లో ఇప్పటికే వరదనీరు ముంచెత్తింది. గ్రామాల్లో వరద నీరు చేరింది.

భారీ వర్షాలతో అతలాకుతలం..

వరదల పరిస్థితి ఓ పక్క ఆందోళన కల్గిస్తుంటే బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో ఏజెన్సీ ప్రాంతాల్లో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. గిరిజనుల జన జీవనానికి వారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మరోపక్క ఉమ్మడి తూర్పుగోదావరిలో భారీ వర్షాలకు 24 వేట హెక్టార్లలో వరి పంటకు సంబంధించి మడులు మంపుకు గురయ్యాయని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నిందితుల ఫామ్‌హౌస్ కూల్చివేత



ఫామ్‌హౌస్‌ను కూల్చివేస్తున్న అధికారులు

**శంషాబాద్, జులై 22, ప్రభాతవార్త:** నార్సింగి ప్రాంతానికి చెందిన ఎమ్మార్పీస్ నాయకుడు నరేందర్‌తోపాటు ప్రవీణ్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి శంషాబాద్‌లో ఫామ్ హౌస్‌లో బంధించిన సంఘటనకు సంబంధించి అటు పోలీసులు ఇటు మున్సిపల్ అధికారులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. నిందితులు ఇద్దరు వ్యక్తులను కిడ్నాప్ చేసి బంధించి చిత్ర హింసలకు గురు చేయ డానికి వినియోగించిన ఫామ్‌హౌస్‌ను సోమ వారం జెసిబితో కూల్చి వేశారు. అక్రమంగా ఫామ్‌హౌస్ నిర్మించి దానిని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు విని యోగిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపారు. నిందితులు గత వారం ఇద్దరు వ్యక్తులను నార్సింగిలో కిడ్నాప్ చేసి శంషాబాద్‌కు తీసుకు వచ్చి ఫామ్‌హౌస్‌లో బంధించి చిత్రహింసలకు గురి చేశారు. వీరి గుట్టురట్టు చేసిన పోలీసులు నింది తులు వినియోగించిన ఫామ్‌హౌస్‌కు అనుమతులు లేవని గుర్తించారు. ఈ అక్రమ నిర్మాణంపై మునిసిపల్ అధికారులకు సంచారం అందించారు. మునిసిపల్ అధికారులు ఫామ్‌హౌస్ యజమానికి నోటీసు జారీ చేశారు. ఫామ్‌హౌస్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పోలీసుల నుంచి ఫిర్యాదు అందడంతో రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్న వారిపై ఇలాంటి చర్యలు తీసు కోవడం ఎంతో అభినందనీయమని ప్రజలు పేర్కొంటున్నారు.

# పాత జిల్లాల వారీగా సమస్యల పరిష్కారం

**అధికారులు యుద్ధప్రాతిపదికన శాఖలపరంగా సమాచారం ఇవ్వాలి**

## జిఒ 317పై కేబినెట్ సబ్ కమిటీ భేటీలో నిర్ణయం

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త :** పాత జిల్లాల వారీగా ఉద్యోగుల సర్వీస్, ప్రమోషన్ అంశాలను పరిగణనలోకి తీసుకుని జీవో 317 సమస్యలను పరిష్కరించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు వారి శాఖల పరంగా పూర్తి సమాచారం ఇవ్వనందున యుద్ధ ప్రాతిపదికన పూర్తి సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ్మ అధికారులను ఆదేశించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో 317 జీవోపై మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ కమిటీ సమావేశంలో9 ప్రభుత్వ శాఖలపై చర్చించారు. కాగా ఈ క్యాబినెట్ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల నవీన్ మిట్టల్, మహేశ్ కుమార్‌దత్ ఎక్కా, హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల్లో పదోన్నతులు కల్పించండి

## ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి రోనాల్డ్‌రోస్‌కు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిూస్ జెఎసి వినతి



సిఎండికి వినతిపత్రం ఇస్తున్న చైర్మన్ ప్రకాశ్, కన్వీనర్ శివాజీ, కోచైర్మన్ అంజయ్య తదితరులు

**హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త:** గత ఏడు సంవత్సరాలుగా విద్యుత్ సంస్థల్లో ఎలాంటి పదోన్నతులు చేపట్టలేదని తక్షణమే పదోన్నతులు చేపట్టిన ఆ తర్వాతే బదలీల ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిూస్ జేఏసీ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి రోనాల్డ్‌రోస్‌ను కోరింది. ఈ మేరకు సోమవారం జేఏసీ చైర్మన్ ప్రకాశ్, కన్వీనర్ శివాజీ, కోచైర్మన్ అంజయ్య ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం విద్యుత్‌సౌధలో సిఎండీని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఏడున్నర సంవత్సరాలుగా పదోన్నతులు కల్పించకుండా కళ్లముందే ఉద్యోగవిరమణ చేస్తున్న వారి పరిస్థితి దయనీయంగా మారింద న్నారు. 30 యుళ్లుగా సంస్థకు సేవలిందించిన వారికి చివరి క్షణాల్లోనూ అవకాశాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఏమన్నా కోర్టు పెండిం గ్‌లో ఉన్నా ముందు పదోన్న తులు కల్పించి, కోర్టు తీర్పువచ్చిన తర్వాత అందుకు అనుగుణంగా అవసరమైతే మార్పులు చేసుకోవచ్చు అనే షరతులను పెట్టి పదోన్న తులు కల్పించాలన్నారు. గతంలో ఎన్నో పదోన్నతుల ను షరతులు పెట్టి ఇచ్చిన చరిత్ర ఈ సంస్థకు ఉందని, సిఎండి చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ స్పందిస్తూ ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగతిన విద్యుత్ ఉద్యోగుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం జిజిఎన్‌సిడిసిల్ సిఎండీ వరుణ్‌రెడ్డికి సైతం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు రామేశ్వర్‌శెట్టి, నాషర్ షరీఫ్, రామ కృష్ణారెడ్డి, పిఎం రాజు, కె.వెంక టేశ్వర్లు, పరమే శ్వర్, రాజేశ్, లక్ష్మయ్య, అనిల్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రీయింబర్స్‌మెంట్**

# బకాయిలు తక్షణమే చెల్లించాలి పిడిఎస్‌యు విద్యార్థుల ర్యాలీ

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 22, ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రీయింబర్స్‌మెంట్ రూ. 821.57 కోట్లు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యుకు చెందిన అనేక మంది విద్యార్థులు సోమవారం నారాయణగూడ చౌరస్తాలో ర్యాలీ నిర్వ హించి నిరసన వ్యక్తం చేశారు. పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడ పంగి నాగరాజు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మంద నవీన్ మాట్లాడుతూ ఆరేళ్లుగా ప్రభుత్వం.. విద్యార్థులు ఫీజులు చెల్లించడం లేదని, యేడాది 4 లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని వీరికి యేడాదికి మూడు వేల కోట్ల రూపాయలు అవసరముంటుందన్నారు. 2019 నుంచి పెండింగ్ బకాయిలు, ఫీజుల రీయింబర్స్‌మెంట్‌లో కలిపి మొత్తం 821.57 కోట్లు ప్రభుత్వం బకాయిలు ఉందన్నారు. 80 శాతం విద్యార్థులు ఫీజుల రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారన్నారు. తక్షణమే ఫీజుల బకాయిలను చెల్లించాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

# ఇంగ్లండ్‌దే టెస్ట్ సిరీస్



## 2-0 తేడాతో విండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో భారీ స్కోరు నమోదు చేసింది. ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 241 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 400కు పైగా స్కోరు చేసింది. 147 ఏళ్ల ఇంగ్లీష్ క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. ఇదే మ్యాచ్‌లో వెస్టిండీస్ సైతం తొలి ఇన్నింగ్స్‌లో 400కు పైగా స్కోర్ చేయడం విశేషం. ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఒకటి, రెండు, మూడు ఇన్నింగ్స్‌ల్లో 400కు పైగా స్కోర్లు నమోదు కావడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 425 పరుగులు చేయగా, వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 457 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 143 పరుగులు చేసింది. కాగా 385 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ యువ స్పిన్నర్ క్షయబ్ బషీర్ బాదేయడంతో (5/41) 143 పరుగులకే కుప్పకూలింది.

తొలి ఇన్నింగ్స్‌లో 400కు పైగా స్కోర్ చేయడంతో పాటు, 41 పరుగుల కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించిన విండీస్ సెకండ్ ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసింది. బషీర్‌తో పాటు, క్రిస్ వోక్స్ (2/28), అట్కిన్సన్ (2/49), మార్క్ వుడ్ (1/17) విండీస్ పతనాన్ని శాశించాయి. విండీస్ ఇన్నింగ్స్‌లో క్రెయిగ్ బ్రాత్‌వైట్ 47 పరుగులు, జేసన్ హోల్డర్ 37 పరుగులు, మికైల్ లూయిస్ 17 పరుగులు, జాషువ డసిల్వ 14 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు.

కాగా ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఇంగ్లండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసంచేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ 121 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ 51 పరుగులు చేసిన ఓలీ పోప్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో కవెమ్ హాడ్జ్ 120 పరుగులతో సెంచరీ చేసి ఆకట్టుకోగా, ఇంగ్లండ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ 109 పరుగులు, జో రూట్ 122 సెంచరీలతో సత్తా చాటారు.



## పంచ్‌కు పతకం పడేనా?

### ఒలింపిక్స్ ఆశల పల్లకిలో భారత్ బాక్సర్లు

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్ల పంచ్‌లకు పతకాలు పడతాయనే ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సారి పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ నుండి 6గురు బాక్సర్లు అర్హత పొందారు. మహిళల 50 కేజీల విభాగంలో నిఖత్ జరీన్, 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్, 57 కేజీల విభాగంలో జైస్మిన్ లంబోరియా, 75 కేజీల విభాగంలో లవ్లీనాలు భారత్ తరఫున ఒలింపిక్స్‌లో పోటీ పడుతున్నారు. ఇక పురుషుల 51 కేజీల విభాగంలో అమిత్ పంఘాల్, 71 కేజీల విభాగంలో నిశాంత్ దేవ్ గోదాలోకి దిగుతునారు. ఈ ఆరుగురిలో అమిత్, లవ్లీనాలకు ఇవి రెండో ఒలింపిక్స్ కాగా, నిశాంత్, నిఖత్, ప్రీతి, జైస్మిన్ తొలిసారి ఒలిపిక్స్‌లో ఆడనున్నారు. వరుసగా రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్‌పైనే అందరి దృష్టి ఉంది.

ఆసియా క్రీడల్లో, కామన్వెల్త్ గేమ్స్‌లో, ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పతకాలు నెగ్గిన నిఖత్ తొలి ప్రయత్నంలోనే ఒలింపిక్ పతకం సాధించే అవకాశాలు ఉష్కలంగా ఉన్నాయి. కాగా వందేళ్ల కంటే ఎక్కువ చరిత్ర ఉన్న ఒలింపిక్స్ బాక్సింగ్ క్రీడాంశంలో భారత్ నుండి తొలిసారి 1948 లండన్ ఒలిపింక్స్‌లో ఏకంగా ఏడుగురు బాక్సర్లు పోటీపడ్డారు. ఆతర్వాత 1952 హెల్సింకి ఒలింపిక్స్‌లో నలుగురు భారత బాక్సర్లు బరిలోకి దిగారు. అయితే ఈ రెండు ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు ఆకట్టుకోలేకపోయారు. హెల్సింకీ ఒలింపిక్స్ తర్వాత మరో నాలుగు ఒలిపింక్స్ క్రీడల్లో భారత్ నుండి ప్రాతినిధ్యం కరువైంది. మళ్లీ 1972 మ్యూనిక్ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు పోటీ పడ్డారు. అప్పటి నుండి ప్రతీ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో 75 కేజీల విభాగంలో విజేందర్ సింగ్ కాంస్య పతకాన్ని భారత్‌కు బాక్సింగ్‌లో తొలిసారి అందించాడు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో 51కేజీల విభాగంలో మేరీ కోమ్, 2020 టోక్యోఒలిపిక్స్‌లో 75కేజీల విభాగంలో లవ్లీనా బొర్గొహైన్ కాంస్యపతకాలు గెలిచారు.



## మహిళల టోర్నీలో రన్నరప్‌గా సహజ

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ 75వ మహిళల టోర్నీలో తెలంగాణకు చెందిన క్రీడాకారిణి యామలపల్లి సహజ డబుల్స్‌లో రన్నరప్‌గా నిలిచింది. అమెరికాలోని ఇండియనా రాష్ట్రంలోని ఇవాన్స్‌విల్లె పట్టణంలో ఈ టోర్నీ జరిగింది. డబుల్స్ ఫైనల్లో భారత్ నుండి సహజ-జపాన్‌కు చెందిన హిరోకో కువాటా జోడీ 2-6, 0-6తో స్పెయిన్‌కు చెందిన అలీసియా లినానా-అర్జెంటీనాకు చెందిన మెలానీ క్రివోజ్ ద్వయం చేతిలో ఓడిపోయింది. సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో సహజ 7-5, 2-6, 6-7 (6఑8)తో రష్యాకు చెందిన ఇరీనా షమనోవిచ్ చేతిలో పోరాడి ఓటమిపాలైంది.

## నైట్ రైడర్స్‌పై ముంబై ఇండియన్స్ విక్టరీ



### 4 వికెట్ల తేడాతో గెలుపు

### ప్లే ఆఫ్స్‌లోకి అర్హత

**న్యూఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024లో ముంబై ఇండియన్స్ న్యూయార్క్ వరుసగా రెండో ఏడాది ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. లాస్ ఏంజెలెస్ నైట్ రైడర్స్‌తో సోమవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ఆ జట్టు 4 వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ముంబై ఇండియన్స్ ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పట్టుదలతో ఆడిన ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ఎట్టకేలకు విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. తొలుత బ్యాటింగ్‌న చేపట్టిన నైట్ రైడర్స్ రషీద్ ఖాన్ (4-0-22-3), నోష్తుష్ కెంజిగే (4-0-22-2), ట్రెంట్ బౌల్ట్ (4-0-38-2), రొమారియో షెపర్డ్ (4-0-30-1), కీరన్ పోలార్డ్ (1-0-0-1) ధాటికి 19.1 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌట్ అయింది. నైట్ రైడర్స్ ఇన్నింగ్స్‌లో ఆండ్రీ రసెల్ 21 బంతుల్లో 35 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా, జేసన్ రాయ్ 23 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, నితీష్ కుమార్ 15 పరుగులు, స్పెన్సర్ జాన్సన్ 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు, సునీల్ నరైన్ 6 పరుగులు, ఉన్ముక్త్ చంద్ 9 పరుగులు, డేవిడ్ మిల్లర్ 6 పరుగులు, సైఫ్ బదార్ 9 పరుగులు, కోర్నే డ్రై 1 పరుగులు, ఆలీ ఖాన్ ఒక్క పరుగు చేయకుండా నిరాశపరిచారు.

ఇక 131 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 17 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయ తీరాలకు చేరింది. డెవాల్డ్ బ్రెవిస్ 19 బంతుల్లో 27 పరుగులు, 5 ఫోర్లు, నికోలస్ పూరన్ 28 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లతో ఓ మోస్తరు స్కోర్లతో రాణించగా, ఆఖర్లో పోలార్డ్ 12 బంతుల్లో 33 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో నాటౌట్‌గా వీర బాదుడు బాదాడు. నైట్ రైడర్స్ బౌలర్లలో నరైన్ 2 వికెట్లు, స్పెన్సర్ జాన్సన్, డ్రై, రసెల్, ఆలీ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ ఓటమితో లాస్ ఏంజెలెస్ నైట్ రైడర్స్ టోర్నీ నుండి నిష్క్రమించింది. వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి.

## పసికూన నేపాల్‌పై పాక్ ప్రతాపం

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్‌లో పాకిస్థాన్ పసికూన నేపాల్‌పై తన ప్రతాపాన్ని చూపించింది. నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో భారత్ చేతిలో చిత్తుగా ఓడిన పాక్ నేపాల్‌పై విరుచుకు పడింది. నేపాల్ నిర్దేశించిన 109 పరుగుల లక్ష్యాన్ని పాక్ 11.5 ఓవర్లలోనే ఛేదించింది. తద్వారా గ్రూప్-ఏలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ గ్రూప్‌లో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 108 పరుగులు మాత్రమే చేయగలిగింది. పాక్ బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, మైదానంలో పాదరసంలా కదిలారు. పాక్ ఆటగాళ్లు ముగ్గురు నేపాల్ బ్యాటర్లను రనౌట్ చేశారు. సైదా ఇక్బాల్ 2 వికెట్లు, ఫాతిమా సనా ఓ వికెట్ పడగొట్టారు. నేపాల్ ఇన్నింగ్స్‌లో కబిత జోషి 31 పరుగులతో నాటౌట్‌గా టాప్ స్కోరర్‌గా నిలువగా, సీతా రనా మగర్ 26 పరుగులు, పూజా మహతో 25 పరుగులు, కబిత కన్వర్ 12 పరుగులు చేశారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ ఆడుతూ పాడుతూ విజయతీరాలకు చేరింది. ఓపెనర్లు గుల్ ఫెరోజా 35 బంతుల్లో 57 పరుగులు, 10 ఫోర్లు, మునీబా అలీ 34 బంతుల్లో 46 పరుగులు, 8 ఫోర్లు చేసి నాటౌట్‌తో నేపాల్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్నారు. కాగా టీమిండియా తమ తదుపరి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన నేపాల్‌తో తలపడనుంది.

## ఆర్థిక సవాళ్లపై అంచనాలు

**న్యూఢిల్లీ, జులై 22:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ లోక్‌సభలో 2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మంగళ వారం బడ్జెట్ సమర్పించనున్న వేళ సోమవారం ఆర్థిక సర్వేను సభ ముందుంచారు. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరు ను, రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎనకమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టే వారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



మాట్లాడుతూ, ఆర్థిక సర్వేలో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ దేశ వాస్తవ జిడిపి 6.5-7శాతం వృద్ధి చెందుతుం దని అంచనా. బడ్జెట్ 2024-25లో ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై చాలా నిర్ణయాలు తీసుకున్నాం. దాదాపు 11 దశల్లో దీనిపై చర్చలు జరిగాయి. ముఖ్యంగా 63 నేరాలను డీక్రిమినైజేషన్ చేయడం వల్ల ప్రస్తుతం కంపె నీలు సమర్థంగా కొనసాగుతు న్నాయి అన్నారు.

## వడ్డీరేట్లను తగ్గించిన చైనా

**బీజింగ్, జులై 22:** చైనా కేంద్ర బ్యాంకు 'పీపుల్స్ బ్యాంకు ఆఫ్ చైనా' కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఐదేళ్ల లోన్ ప్రైమ్ రేటుతో పాటు యేడాది రుణరేట్లను కూడా తగ్గిస్తున్నట్లు తెలిపింది. తనఖా రుణాలకు ప్రామాణికంగా తీసుకొనే ఐదేళ్ల వడ్డీరేట్లను చైనా కేంద్ర బ్యాంకు పది బేసిస్ పాయింట్లు తగ్గించి 3.85 శాతానికి చేర్చింది. యేడాది కాలపరిమితితో కూడిన రుణరేట్లను 3.35 శాతంగా నిర్ణయించింది. రుణాలు తీసుకునేటప్పుడు బ్యాంకుల్లో ఉంచాల్సిన తనఖా నిబంధనలను కూడా సులభతరం చేసింది. బాండ్ మార్కెట్‌పై ఒత్తిడిని తగ్గించడమే తమ లక్ష్యమని



పేర్కొంది. కొవిడ్ సంక్షోభం నుంచి చైనా ఆర్థిక వ్యవస్థ ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ముఖ్యంగా స్థిరాస్తి రంగం కుదేలైంది. గత త్రైమాసికంలో దేశ వృద్ధిరేటు 4.7 శాతానికి కుంగింది. ప్రభుత్వం నిర్దేశించుకున్న ఐదు శాతం లక్ష్యానికి ఇది దూరంగా ఉంది. తాజా వడ్డీరేట్ల కోత నిర్ణయంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. స్థిరాస్తి రంగం తిరిగి కోలుకుంటుందని ఆశిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్లను భారీగా పెంచిన విషయం విదితమే. కొవిడ్ సమయంలో ఇచ్చిన ఉపశమన ప్యాకేజీల వల్ల వ్యవస్థలో ద్రవ్య లభ్యత పెరిగి ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయిలకు చేరింది. ధరల భారాన్ని తగ్గించడం కోసం వడ్డీరేట్లను భారీగా పెంచాయి. ఫలితంగా ద్రవ్యోల్బణం పూర్తిగా దిగి రాకపోయినప్పటికీ, కొంతమేర శాంతించింది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ సహా ప్రపంచ వ్యాప్తంగా వడ్డీరేట్లను తగ్గించే యోచనలో ఉన్నాయి. ఈ తరుణంలో చైనా నుంచి తాజా ప్రకటన రావడం విశేషం.

## స్విగ్గీలో వాటాలపై అమెజాన్ చర్చలు!




**ముంబై, జులై 22:** వేగంగా పెరుగుతున్న భారత క్విక్ కామర్స్ మార్కె ట్లోకి ఇప్పటికే పెద్ద ఆటగాళ్లు అడుగు పెట్టిన విషయం విదితమే. జెప్టో, టాటా బిగ్‌బాస్కెట్, స్విగ్గీ, జొమాటో సహా మరికొందరు తమ వ్యాపారాలను నిమిషాల్లో డెలివరీ పేరుతో కొనసాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో అమెరికాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియాలో తన క్విక్ కామర్స్ వ్యాపారానికి సంబంధించిన సంభావ్య ఒప్పందం కోసం స్విగ్గీని సంప్రదించిందని ఇన్‌స్టామార్ట్ వర్గాలు చెప్పినట్లు నివేదికల ప్రకారం తెలుస్తోంది. ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్‌గా కొనసాగుతున్న స్విగ్గీ ఇప్పటికే రూ.10,400కోట్ల ఐపిఒను ఫ్లోట్ చేసేందుకు సెబి వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసిన క్రమంలో తాజా పరిమాణాలుచోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం అమెజాన్ కొనసాగుతున్న ప్రీ-ఐపిఒ ప్లేస్‌మెంట్ సమయంలో వాటాను కొనుగోలు చేయడం లేక ఇన్‌స్టామార్ట్ కోసం కొనుగోలును ప్రతిపాదించడంపై ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. అయితే అధికారికంగా ఇలాంటి ప్రయత్నాలపై ఎటు వంటి ప్రకటన చేయలేదు. చర్చలుముందుకు సాగడా నికి సీటెల్‌లోని అమెజాన్ ప్రధాన కార్యాలయం నుంచి వేగవంతమైన చర్య అవసరమని మూలాలు సూచించాయి. ఒప్పందం సంక్లిష్టమైన నిర్మాణం కారణంగా ముందస్తు చర్చలు లావాదేవీకి దారి తీయకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో స్విగ్గీ తన క్విక్ కామర్స్ వ్యాపారాన్ని మాత్రమే అమెజాన్‌కు విక్రయించబోదని తెలుస్తోంది. ఇదే క్రమంలో వృద్ధి మందగిస్తున్న ఫుడ్ డెలివరీ మార్కెట్‌పై అమెజాన్ ఆసక్తి చూపడం లేదని తెలిసింది. అయితే ప్రస్తుతం స్టార్టప్ సంస్థ స్విగ్గీ విలువ మొత్తం 10-12 బిలియన్ డాలర్లు ఉన్నందున కంపెనీని పూర్తిగా కొనే అవకాశాలు కనిపించడం లేదని తెలుస్తోంది. ఇది ఖరీదైన డీల్‌గా ఉన్నందున, అమెజాన్ సాధారణంగా మైనారిటీ వాటాలను తీసుకోదు.

## యేటా 78.5 లక్షల కొలువులు అవసరం

**న్యూఢిల్లీ, జులై 22:** దేశంలో శ్రామిక జనాభా క్రమంగా పెరుగుతోందని ఆర్థిక సర్వే వెల్లడించింది. వారి అవసరాలకు అనుగుణంగా వ్యవ సాయేతర రంగంలో ఉపాధి కల్పన జరగాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. 2030 నాటికి యేటా దేశ ఆర్థిక వ్యవస్థలో 78.5 లక్షల ఉద్యోగాల సృష్టి అవసర మని స్పష్టం చేసింది. పనిచేసే సామర్థ్యం ఉన్నవారందరికీ ఉద్యోగాలు అవసరం లేదని, వీరిలో కొంతమంది ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉంటారని వ్యాఖ్యానించింది. మరికొందరు స్వయం ఉపాధి పొందే అవకాశం ఉందని తెలిపింది. 2023 నాటికి వ్యవసాయ రంగంలో శ్రామిక జనాభా 45.8 శాతంగా ఉన్నట్లు సర్వే వెల్లడించింది. 2047 నాటికి ఇది 25శాతానికి తగ్గుతుందని పేర్కొంది. ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహకాలు, ముద్ర, మిత్ర టెక్స్‌లైట్ వంటి పథకాలను మరింత పటిష్టం చేయడం ద్వారా వచ్చే ఐదేళ్లలో వ్యవసాయేతర రంగాల్లో పెద్దఎత్తున ఉద్యోగాలు సృష్టించే అవ కాశం ఉందని తెలిపింది. ఫలితంగా కార్మిక శక్తిని సంఘటిత రంగంలోకి తీసుకు రావా లన్న దీర్ఘకాల లక్ష్యం కూడా నెరవేరుతుందని పేర్కొంది. ఫలితంగా వారికి సామాజిక భద్రత పథకాలను విస్తరించే వెసులుబాటు ఉంటుందని వివరించింది. భూ చట్టాలు సహా ఇతర నిబంధనల ను సడలించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చని సర్వే సూచించింది. వివిధ నైపుణ్యాలకు చెందిన ఉద్యోగాలపై కృత్రిమ మేధ ప్రభావం ఎలా ఉంటుందనే విషయంలో తీవ్ర అనిశ్చితి నెలకొందని ఆర్థిక సర్వే పేర్కొంది. అయితే ఈ



అధునాతన సాంకేతికత వల్ల ఆవిష్కరణలు ఊపందుకుంటున్నా యని, రాబోయే రోజుల్లో పని విధానాల్లో సమూల మార్పులు ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని రంగాల్లో పెద్దఎత్తున ఆటోమేషన్ రాబోతోందని తెలిపింది. సృజనాత్మక రంగంలో ఏఐ సాధనాల వినియోగం పెరుగుతుందని పేర్కొంది.

## యూట్యూబ్‌లో అంతరాయం..




**న్యూఢిల్లీ, జులై 22:** గూగుల్‌కు చెందిన ప్రముఖ విడియో ప్లాట్‌ఫాం యూట్యూబ్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. యూట్యూబ్ యాప్, వెబ్‌సైట్‌లో ఈ అంతరాయం ఏర్పడింది. విడియోలు అప్‌లోడ్ కావడం లేదంటూ పలువురు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ఈ సమస్య ప్రారంభమైంది. ఈ అంతరాయానికి గత కారణమేంటన్నది తెలియరాలేదు. యూట్యూబ్ దీనిపై ఇంకా అధికారికంగా స్పందించలేదు. కేవలం విడియోల అప్ లోడింగ్ విషయంలోనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో చిన్నపాటి సాంకేతిక సమస్య అయి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.

## వాణిజ్యం

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. మంగళవారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో సూచీలు రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మార్కెట్ అంచనాలు అందుకోని కారణంగా రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. లాంగ్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ విషయంలో ఏమైనా మార్పులు చేస్తారా అనే దానిపై దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సెన్సెక్స్ ఉదయం 80,408.90 పాయింట్ల వద్ద



నష్టాల్లో ప్రారంభమైంది. చివరికి సెన్సెక్స్ 102 పాయింట్లు నష్టపోయి 80,502 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21.65 పాయింట్లు క్షీణించి 24,509.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.67గా ఉంది. సెన్సెక్స్‌లో ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 82.56 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2406 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14